ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక




“నూకలిస్తే - మేకలుకాస్తావా?”


5-1-49 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY వెల 4 అణాలు




ప్రధానమంత్రి, హైదరాబాదు నవాబు, మిలిటరీ గవర్నర్.




హకీం పేట విమానాశ్రయంవద్ద హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరీ ప్రధానామాత్యునకు స్వాగతం చెప్తుండగా తీసిన ఛాయాచిత్రం.



సంస్థానకాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ, సర్దార్ కేశవరావు, తదితర కార్యవర్గసభ్యులతో నెహ్రూ.



ఉస్మానియా విశ్వవిద్యాలయం 'డాక్టరేట్' బిరుదును ఒసంగుటకు జరిపిన ప్రత్యేకసభకు వెళ్లుచున్నారు; విశ్వవిద్యాలయ అధ్యక్షుడు మేజర్ జనరల్ చౌదరి ప్రక్కన నున్నారు.



హైదరాబాద్‌లో నెహ్రూ

ఈ నెల 24 వ తేదీన భారత ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ హైదరాబాదు వచ్చినపుడు, హకీం పేట విమానాశ్రయంవద్ద, స్వాగతసంఘుసభ్యులను మేజర్ జనరల్ చౌదరి ప్రధానికి ఎరుక పరిచిరి.

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు. 12-0-0

విడిప్రతిక అణాలు 0-4-0

ప్రతి బుధవారమున ప్రకటింపబడును


ఒరు లేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
న్నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్. (మహాభారతము)

సంపుటము 41

సంచిక 18

Founder : K. NAGESWARA RAO

సర్వధారి సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి బుధవారము



హైదరాబాద్ ఫతేమైదానంలో జరిగిన గొప్ప బహిరంగసభలో పండిట్ నెహ్రూ ప్రసంగించుచున్న దృశ్యం.

*

ఆంధ్రపత్రిక

1949-వ సం॥ జనవరి నెల 5-వ తేది బుధవారము

కాశ్మీర్ యుద్ధవిరమణ

కాశ్మీరులో సైనిక చర్యలను విరమించుటకు భారత పాకిస్థాన్ ప్రభుత్వములు సమ్మతించుటవలన, దేశము న[illegible] ప్రగతి [illegible] కార్యమునకు అడ్డు తగులుచున్న ఒక ప్రధాన సమస్యకు [illegible] పరిష్కారమున కాశ [illegible] మేర్పడినది. యుద్ధవిరమణ జరిగినంత మాత్రమున కాశ్మీర్ సమస్య పరిష్కారము కాదు. కాశ్మీరు సమస్య పరిష్కారమైనందు వలన భారత పాకిస్థాన్ విభేదములు అంతరించిపోవు. జనవాక్య నిర్ధారణ ద్వారా సంస్థాన భవిష్యత్తు నిర్ణయ [illegible] వరకు ఉభయ అధినివేశములు [illegible] అవసర కార్యక్రమము [illegible] న[illegible] నడుపుటకు ఈ యుద్ధవిరమణ ఉప [illegible] గపడవచ్చును. కాశ్మీరు భారత అధినివేశములో చేరవలెనని ప్రజలు నిర్ణయించినను, అట్టి నిర్ణయమును పాకిస్థాన్ అంగీకరించి, ఇంక భారత అధినివేశ [illegible] ములందు ప్రమే యము కల్గించుకొనక ఊరకుండునని [illegible] 1947 ఆగస్టు 15 నాటి [illegible] పాకిస్థాన్ ప్రభుత్వ [illegible] అనుసరించుచున్న [illegible] భావము అధారము [illegible]. పంజాబు రాష్ట్రము. [illegible] ఆ విభా [illegible] యము [illegible] సమ్మతిపై జరిగినను, పాకిస్థాన్ ప్రభుత్వము మాత్రము [illegible], [illegible] రాష్ట్రము [illegible] సమ్మ [illegible] పాకిస్థాను [illegible] కొనుటకు [illegible] మ [illegible] లు చేయుచుండెను. [illegible] దేశము [illegible] ఘటనముగ [illegible] కొనుటకు [illegible] చేయవలెనని పా [illegible] యత్నములు చేసెను. [illegible] కున [illegible], [illegible] సంస్థానము [illegible] కాశ్మీర్ [illegible] ఆజాద్ కాశ్మీరు సేనాని ఇ[illegible] పాకిస్థాన్ వి [illegible] ముచు [illegible] గను చే[illegible].

[illegible] కాశ్మీరు సమస్య [illegible] కిస్థాన్ ఆ[illegible] అభిలషించిన పద్ధతి [illegible] పరిష్కారము గాకున్న అంతరిధి [illegible] నిబంధనము [illegible] బద్ధమై యు[illegible]. కాశ్మీరు పాకిస్థాన్‌లో చేరినను, లేక సంస్థానము విభాగమై ననుకూడ పాకిస్థాన్ ప్రభుత్వము ఇప్పటి వైఖరిని మార్చుకొనదు. పాకిస్థాన్ విస్తీర్ణము తక్కువ అని, కాశ్మీరు సంఘ నము తమకున్నగాని పంజాబ్, వంగ రాష్ట్రముల విభజనవలన తగ్గి పోయిన భూభాగమునంత ప్రదేశము తమకు లభించి, తమ దేశము స్వయం సమృద్ధము కాజాలదని వాదించిన పాకిస్థాన్ అధికారులు ఒక్కసారి అంగకు భిన్నమైన పరిస్థితులతో సమాధానపడజాలరు. యుద్ధ విరమణ జరిగినను, ఈ సమస్య న్యాయముగ శాంతియుతముగ పరిష్కారమైనగాని భారత భూభాగమునందున్న ప్రాంత ములు సంపూర్ణమైన శాంతి ఏర్పడదు. అట్టి పరిణామమునకు ఈ యుద్ధవిర మణ ఎంతవరకు దోహదము చేయ గలదో ఇకమీదటగాని స్పష్టము గాదు.

యుద్ధవిరమణవలన, అన్ని సమ స్యలు గాకున్నను, ఏసమస్యాపరిష్కా రమూ గాదు. గత యుద్ధము ముగిసిన నాటినుండి నేటివరకు జరుగుచున్న సంఘటనలు తెల్పుచున్నవి. శత్రువు పరాజయమును అంగీకరించినపుడే పరి స్థితు లిట్లున్న, ఇప్పటికిని తమ విధా నమే న్యాయమైనదని పాకిస్థాన్ వాదించుచున్నపుడు యుద్ధ విరమణ అనం[illegible] సమస్యాపరిష్కారమునకు, శాంతిస్థాపనకు ఎంతవరకు సహాయ కారి కాగలదో చెప్పుట సాధ్యము గాదు.

ముందు కాశ్మీర్ యుద్ధములో తమకు ప్రమేయము లేదని, తరువాత కాశ్మీరులో యుద్ధము చేయు చున్నవారియెడల తమకు సానుభూతి మాత్రమే గలదనియు చెప్పి, చివరికి పాకిస్థాన్ సంరక్షణకుగాను పాకిస్థాని సేనలు కాశ్మీర్ రణమున పాల్గొను చుండెనని పాకిస్థాన్ అధికారులు ప్రక టించిరి. కాశ్మీరు ఏ అధినివేశములో చేరుట అను విషయమై పాకిస్థానుకు, భారత దేశమునకు అభిప్రాయ భేద మున్నదని విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ యుద్ధవిరమణ ఒప్పం దముపై చేసిన వ్యాఖ్య గత సంవత్సర మంతా ఐక్యరాజ్యసమితి సమావేశము లలో పాకిస్థాన్ నిర్దోషి యని చేసిన వాదములకు అనుగుణముగనే యున్నది. కాశ్మీరుభవిష్యత్తును నిర్ణయించుకొన వలసి వారు భారతప్రభుత్వముగాని పాకిస్థాన్ ప్రభుత్వముగాని కాదని, సంస్థాన ప్రజలే నని భారత ప్రభుత్వము అనేకపర్యాయములు స్పష్టము చేసినది. పాకిస్థాన్ ప్రభుత్వము మాత్రము ఆఖరువరకు అందుకు అంగీకరించక, బలప్రయోగముద్వారా, సైనికచర్యల ద్వారా ఈ సమస్యను పరిష్కరింప ప్రయత్నించెను. అది నిరుపయోగ మని, అట్టిచర్యలవలన తమ లక్ష్యము సిద్ధింపదని గ్రహించి ఇపుడు, కనీసము తమ సేనల వశమందున్న కాశ్మీర్ భూభాగమునైనను దక్కించుకొనగల మను భావముతో పాకిస్థాన్ ప్రభుత్వము యుద్ధవిరమణకు అంగీకరించి యుండ వచ్చును.

ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ గత ఆగస్టులో యుద్ధవిరమణకు చేసిన ప్రతిపాదనలను పాకిస్తాన్ నిరాకరించి యుండెను. ఇపుడు ఏ షరతుపై యుద్ధవిరమణకు అంగీకరించినదీ స్పష్టము కాలేదు. జనవాక్యనిర్ధారణకు పూర్వము సంస్థానమంతట శాంతి ఏర్పడవలెను. ఆజాద్ కాశ్మీరు పాకిస్థాన్ సేనలు సంస్థాన భూభాగము నుండి వైదొలగవలెనని భారతప్రభు త్వము సూచించియుండెను. ఇరుపక్ష ముల సేనలు ఒకేమారు వైదొలగవలె నని పాకిస్థాన్ ప్రభుత్వము చేసిన ప్రతి పాదనలను కాశ్మీర్ కమీషన్ అంగీ కరించి యుండలేదు. యుద్ధవిరమణ ఒప్పందమును వెల్లడించుచు భారత, పాకిస్థాన్ ప్రభుత్వములు చేసిన ప్రకటనలలో సైనిక ఉపసంహారము విషయ మేమియు చెప్పబడి యుండ నందున "ఎక్కడివారు అక్కడే ఉండ వలెను" అని వీరు తీర్మానించుకొనినట్లు ఊహింపవలసియున్నది. ఇట్టి ఏర్పాటు సంస్థాన విభజనకే దారితీయును. ఒకప్పుడు కాశ్మీర్‌ను పాకిస్థానుకు, జమ్ముప్రాంతమును భారతదేశమునకు చేర్చివేయ ఆలోచనకూడ వచ్చి యుండెను. అప్పుడది నివారింపబడి నను, ఆ ప్రకారముగ కాకున్నను, ఏదో ఒక విధముగ కాశ్మీర్ సంస్థాన విభజన తథ్యమనియే తోచుచున్నది. స్వాతంత్ర్యముకొరకు దేశవిభజనను అంగీకరించినవారు, శాంతికొరకు కాశ్మీరు విభజనను సమ్మతింపవచ్చును. భవిష్యత్పరిణామ మెట్లున్నను నూతన సంవత్సర మీ యుద్ధవిరమణతో ప్రారంభమగుట శుభసూచక మనియే చెప్పవచ్చును.

హైదరాబాద్ కాంగ్రెసు చీలికలు

భారతప్రధాని పండిత నెహ్రూ విజ్ఞప్తి అనంతరము కూడ హైదరా బాద్ కాంగ్రెసువారలందు విభేద ములు అంతరించి సమాధానమునకు రాకపోవుట విచారకరము. ఆయన కార్యదర్శి ద్వారకానాథకచ్రూ, భారత ప్రభుత్వ సంస్థానశాఖ సలహాదారుడు వి. పి. మీనన్‌గారు చేసిన రాజీసూచ నలు ఫలింపలేదు. సంస్థాన కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థ, పోటీ కాంగ్రెసు కార్యదర్శి బూర్గుల రామకృష్ణారావుగారు తమ వైఖరు లను తెలుపుచు శనివారమునాడు ప్రకటనలు చేసిరి. పోటీకాంగ్రెసును రద్దుచేయుట ప్రథమ షరతుగా స్వామి రామానందతీర్థగారు ఇదివరకే సూచించియుండిరి. వారా షరతును ప్రతిపాదించుట సహజము. అది సమం జసమైన షరతు అని చెప్పవలసి యున్నది. అభిప్రాయభేదము లున్న, ప్రతిపక్షముపైని ప్రచారము ద్వారా ఒత్తిడి తెచ్చుటకు ప్రయత్నములు చేయవలెనుగాని, కేవలము పోటీ సంస్థను ఏర్పరుచుట ఎవరివల్లను హర్షింపబడదు. ఆ సంస్థను సంస్థాన కాంగ్రెసు అనుట, స్వామీ రామా నందతీర్థగారు చెప్పినట్లు అక్రమము.

దానిని రద్దుచేయుటకు రామకృష్ణ రావుగారు కొన్ని ప్రతిషరతులను ప్రతిపాదించిరి. కార్యవర్గంలో పోటీ కాంగ్రెసువారికి ప్రాతినిధ్యము డవలె నని, అపుడుగాని కార్యవర్గముపైన అంద రికీ విశ్వాసముండదని ఆయన అభి ప్రాయము. [illegible] రామానందతీర్థ సుముఖులుగ లేరు. త్వరలో కాంగ్రెసు ఎన్నికలు జరుగనున్నవి కాబట్టి కార్య వర్గమును పునర్నిర్మాణము చేయుట అనవసర మనిరి. దీనిని గురించిన [illegible] యిదా కేవలము ప్రతిష్ఠకు సంబంధిం చిన తగాయిదా అని అభిప్రాయపడు టకు అవకాశ మేర్పడుచున్నది. లేని యెడల, త్వరలో ఎన్నికలు జరుగ నున్నపుడు ప్రత్యర్థులను కొంతమందిని కార్యవర్గములోనికి తీసికొనుటకు తీర్థ గారికి అభ్యంతరముండకూడదు. పోటీ కాంగ్రెసువారు పట్టుపట్ట [illegible] లేదు. కాంగ్రెసు [illegible] ముగ నుండవలెనను [illegible] పూర్వము, నాటి తదనంతరముకూడ అవసరము. కాబట్టి దాని కిపుడే ప్రాతి పదిక అవసరము లేనియెడల ఇపుడున్న చీలికలు [illegible] నాగగలవు. సంస్థానపరిపాలనా బాధ్యతను కాంగ్రెసు వారే వహించవలసియుండగనూ, వారిలో చీలికలు నిర్మాణకార్యవిధాన మునకు అడ్డంకిగ నున్నవని గుర్తించి నపుడు ఆ చీలికలను తొలగించుటకు ఉభయులు ప్రయత్నించవలసియున్నది. అట్టి భావము ప్రదర్శింపకపోవుట శోచనీయము. రామకృష్ణారావుగారు రాజీకిగాను ప్రతిపాదించిన ఇతర షర తులు కూడ రామానందతీర్థగారి అధ్యక్షత నున్న కాంగ్రెసుసంఘమును కేవలము గర్హించుటగా కనుపడు చున్నది. కమ్యూనిస్టులపైని అభి మానము కలవారున్నారనేగాక, పోరాటకాలంలోనూ, తర్వాత కొందరు దుష్కృత్యములకు కడగి

నేటిప్రపంచం :

1948 సంవత్సరము

జబ్బుపడ్డ రోజులకంటే జబ్బునుంచి తేరుకునే రోజుల్లోనే ఆరోగ్యానికి ప్రమాదాలెక్కువన్నట్లు, యుద్ధసంవత్సరాలకన్నా యుద్ధానంతర సంవత్సరాలే ప్రపంచానికి క్షణక్షణ ప్రమాదభూయిష్ఠాలా అన్నట్లనిపించాయి. ఎప్పటికప్పుడు ఐక్యరాజ్యసమితి అనో లేదా మరో రాజ్యసమితి అనో, సంధిషరతులనో, సమాధానాలనో, పేటెంటు మందులను వాడుకొంటూనే వస్తున్నాము. కాని మందులు ఆరోగ్యాన్ని తగినంత చేకూర్చలేకపోతున్నాయి. రోగం ఎప్పటికప్పుడే తిరగబెట్టిందా అన్నట్లే, టెంపరేచరూ, పైత్యప్రకోపమూ, రక్తస్రావమూ, సెప్టిక్ కండిషనూ అన్నీ ప్రకోపిస్తూనే ఉన్నాయి. వంట్లో కొత్త రక్తం పట్టాల్సి వచ్చేటప్పటికి, పాతరక్తపు ప్రకోపాలన్నీ, ఒళ్లంతా కంపరమెత్తిస్తూ, ఎప్పటికప్పుడు ఏదో ప్రమాదం తెచ్చిపెట్టూనే ఉన్నాయి. పథ్యపుతిండి ప్రజ సహించలేకుండా ఉంది. కాని రోగం ఏమాత్రమూ కుదరలేదు కాబట్టి, కఠిన పథ్యం తప్పదనే భిషగ్వరుల తీర్మానంగా ఉంది. ఒకవేళ కాస్త పథ్యం సడలించినా, ఏదో తిరగబెట్టినట్టయి మళ్ళీ కఠినపథ్యమే, ఆజ్ఞాపిస్తూండటం జరుగుతూంది.

ఈ సంవత్సరములో, ఐరోపా గడ్డమీద కల్లోలాలన్నిటిలోనూ, క్రియాకాండకన్న సంక్షోభకాండ ఎక్కువగా ఉంది. అంటే ప్రత్యక్షంగా, యుద్ధంగాని, కొట్లాటలుగాని జరగటం కన్నా, ద్వేషాలే కుంభించుకుపోయి, అంతకంతకూ వైషమ్యమే మరింత పెరిగిపోయే స్థితిలో ఉన్నాయి. గ్రీసు, బాల్టికీలలో ప్రత్యక్షచర్యలు పరస్పరం కొట్లాటలూ బహిర్గతమై లేవు. బెర్లిన్ తగాదాఅంతా, పిచ్చికమీద పిల్లిమీదపెట్టి ఒకళ్లకొకళ్లు ఎన్ని ఇబ్బందులు కల్పించగలమో చూడటంగానే ఉంది. దీనికంతకూ (*Cold war*) అని కొత్త పేరు పెట్టుకొని ఉభయపక్షాలూ ప్రచారానికుపయోగించుకొంటున్నాయి. అసలు పూర్తిగా పక్షాలేవో కూడా తెలియటంలేదు. పైకి మాత్రం అమెరికా, రష్యా అంటూ పక్ష నాయకత్వాలు మాత్రం ప్రస్ఫుటంగా కనిపించాయి. అమెరికాలో ట్రూమన్ మళ్లీ అధ్యక్షుడవటం, అమెరికా రష్యాలు, ఇన్నాళ్లూ పైకి ఏం చెప్పకొంటున్నాయో, లోపల ఎల్లా వ్యవహరిస్తున్నాయో, అదేక్రమమే ఇంకొంచెం, మాటలకూ చేతలకూ మధ్య విభేదం ఎక్కువచేసుకొంటూ సాగించుకోటానికే వీలుకల్గింది. కాని 1948 ఆఖరుకు శ్వేతవర్ణులమధ్య ఇంకో యుద్ధం వస్తుందనుకోనేకన్నా, ప్రజానుమత ప్రాబల్యాలవల్ల, ఏ చిడిముడిపాట్లదైనా సామరస్యమే కొంతవరకు సాగుతుందనిపిస్తూంది. ఐక్యరాజ్యసమితి అనేకవిషయాలు చర్చించింది. శ్వేతవర్ణులమధ్య ఏఒక్కదాన్లోనూ సామరస్యం కుదర్చలేకపోయింది. మానవుల హక్కులని ఒక తీర్మానం అందరూ ఆమోదించటమైందిగాని, ఆ ఆమోదంలోనే, ధర్మపన్నాలు చెప్పటంలో ఎవళ్లనూ వెనుకొడకూడదనీ, ఎవళ్ళనూ వాటిని ఆచరణలోకి తేనక్కర్లేదులే అనీ, అనుకొన్న ధీమా, ఈ విషయం ఇంత ఏకగ్రీవామోదం పొందిందా అనిపించేటట్టుఉంది. అంటే సమితి తక్కిన కార్యకలాపంతో సమన్వయించుకు చూసుకోవాల్సి వచ్చేటప్పటికి! కాకపోతే ఈ ఒక్క సుగుణమే సమితికి స్థాయినీ బలాన్నీ చేకూర్చేది కూడా కావచ్చును.

కాని ఆసియాఖండం తీవ్రాలనుంచి ఆనూలదాకా, 1948 లో రక్తపాతాలకే సరి అయింది. భారతదేశం ఆగక్తపాతాన్నంతనూ ఒక్కమహాఘాతంలోనే, దేశపితహత్యలోనే, ఇముడ్చుకొని అనుభవించాల్సి రావటంతో, ఆ మహాత్మ బలి ఫలితంగానే, దేశపరిస్థితిమై ఉంటూ, జాతివిద్వేషంతో, జరిగేరక్తపాతం సమసిపోయింది. పాలస్తీనా అరబ్బులకు యూదులకు ప్రత్యక్షసమరరంగమయింది. సామ్రాజ్య పేరిటసన్నిధానంలోవచ్చినకౌంటుబెర్నడోట్ హతుడయ్యాడు. ఈజిప్టుప్రధాని నొక్రోషీపాషా హతుడయ్యాడు. నెగవ్ కలహాంతరమయింది.

కాని 1949 ప్రారంభానికి మళ్ళీ తాత్కాలికమూ, శాశ్వతమూ, కొంత సమాధానపు తీరు కనబడుతూన్నట్లే అవుతుంది.

ఇండోనీషియా మరింతా ఘోరవిధానాల కాలవాలమయింది. తమశ్వేతజాతుల పెద్దలతో బుజాలు రాసుకోవలసివచ్చినప్పుడు ప్రజాస్వామ్యపు పలుకులు పలుకుతూ అటు లాభాలు పొందాలని కాంక్షిస్తూ, ఇటు ఆసియా జాతుల విషయంలో సామ్రాజ్య విధానాలను పట్టుకువేళ్లాడుతూ నీచనిరంకుశ విధానంలో, డచ్చివారు ప్రవర్తిస్తున్నారు. కాని సామ్రాజ్య విధానం ఇంత బహిరంగంగా అవలంబించటానికి సామ్రాజ్యతత్వం జీర్ణించిపోయిన అగ్రనాయకులకే వెగటుపుట్టింది. తెగించి ఐక్యరాజ్యసమితి వారు డచ్చివారికి ఆదేశాలు ఇచ్చారు. డచ్చివారు అనుసరించినా అనుసరించకపోయినా బాహాటంగా ఉల్లంఘించకపోవటము, ఐక్యరాజ్యసమితి 1949 సంవత్సర జీవితానికి శుభసూచకం. ఇదేకాకుండా కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్ణయాన్ని వెంటనే అమలులో పెట్టి, 1949 జనవరి 1 వ తారీఖుకే, ఇండియా పాకిస్తానులు యుద్ధవిరమణ ఉత్తర్వులతో, సామరస్యం చూపించటంతో, ప్రపంచంలో ఐక్యరాజ్యసమితిని గౌరవిస్తూ, దానికి చాలా ఉజ్జ్వల భవిష్యత్తు గలదని నమ్ముతూన్న ప్రపంచ రాజ్యాలలోకల్లా, ఇండియా పాకిస్థానులదే అగ్రస్థానమని తోస్తుంది.

చైనాలో కమ్యూనిస్టులదిపై చెయ్యి అవటంతో, జోక్యం కల్గించుకోటానికి అంతగా సాహసం చూపకుండా, చాంగ్ విషయంలో [illegible] చిన అమెరికా, బ్రిటనులు [illegible] అంటూ పైకి హంగామా చేసినంతగా, నిజంగా కర్తవ్యనిజానికి భయపడటంలేదనే, కొంచెం, తతం మార్చుకొని, కర్తవ్యనిజంతోనైనా సామరస్యానికే ప్రయత్నాలుచేద్దామనే దృష్టిలోనే పడ్డాయేమోననీ, 1949 లో, రష్యా అమెరికాలు ఈపరస్పరదూషణకాండ కొంత తగ్గించుకొంటారేమోనని ఆశకల్గుతోంది.

* * *

1948 సంవత్సర ప్రారంభంలోనే భారతదేశము ఘోరమైన నష్టము అనుభవించింది. మహాత్మాగాంధీ హత్య సర్వప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. కాని మహాత్ముని హత్య, ఒక దివ్య యజ్ఞంగా పరిణతమయింది. ఒక్కసారిగా దేశము మతకలహాలు సమసిపోయాయి. దేశంలో దెబ్బతిని, తెలివినిబడినట్లయింది. రాష్ట్రీయస్వయంసంఘ నిషేధములో, రాజకీయాలకు, మతానికీ ముడిపెట్టే ధోరణిని ప్రభుత్వం అదుపులోకి తెచ్చింది.

రాజ్యాంగ పరిషత్సభ, భారతదేశ రాజ్యాంగము మతాతీతమై సర్వసమదృక్పథంతో వ్యవహరించే రాజ్యాంగమని నిర్వచించి, స్పష్టమొనర్చింది. రాజ్యాంగ పరిషత్కలాపము ఇంకా పూర్తి కాలేదు. కాని రాజ్యాంగసభ రాజ్యాంగ స్వరూపంలోని చాలా ముఖ్య సూత్రాలను, నిర్ణయించి, ముఖ్యమైన కృషి చాలమటుకు పూర్తి చేసుకొంది. అధ్యక్షుడు, శాసనసభల అధికారాలు. మానవుల ప్రాథమిక హక్కులు, అస్పృశ్యతానిషేధము, నిమ్నజాతులకు ప్రత్యేక సదుపాయాలు, మొదలైన విషయాలు నిర్ణయించింది. భారత ప్రభుత్వం కూడా, అనేకముఖాలుగా, భారావహమైన కార్యకలాపము చాలా సాగించింది. కార్మిక సమస్యల విషయం, కాందిశీక సమస్యల విషయం, ఉత్పత్తి విధానాలకై జలాశయాదాల అభివృద్ధి నూతన పారిశ్రామిక విధానాలకు ప్రోత్సాహము, మొదలైన చాలా విషయాల్లో, కార్యాచరణలకు ఉపక్రమ శాసనాలు చేసుకొంది

స్వతంత్రం ప్రాప్తించిన సమయాన మహా సమస్యగా భయముక్తాల్సిన, సంస్థానాల సమస్య హైదరాబాద్, కాశ్మీర్‌లు మినహాగా, సంవత్సరారంభంలోనే భారతప్రభుత్వ సంస్థానశాఖ, సాహసంతో పరిష్కరించింది. చిల్లరచిల్లరగా ఉన్న సంస్థానాలను, కూటములుగా నెలకొల్పి ప్రజాప్రభుత్వములు మొలకలెత్తేందుకు అనువైన క్షేత్రాలుగా తయారు చేసింది. హైదరాబాద్ విషయంలో భారతప్రభుత్వం అవలంబించిన పోలీసుచర్య, బహుస్వల్పరక్తపాతంతో, జయప్రదంగా సాగి, నైజాంనబాబును సంస్థానప్రజనూకూడా ఉద్ధరించిన కృత్యమై, దుష్టవ్రణాన్ని ప్రజ్ఞాశాలి అయిన వైద్యుడు శస్త్రచికిత్స చేసి ఆరోగ్యం సమకూర్చిన వతుగా అయింది. సంవత్సరాంతానికి కాశ్మీర్ సమస్యకూడా, భారతప్రభుత్వానికి కాశ్మీర్ సమస్యకూడా, భారతప్రభుత్వానికి అధిక సైనికవ్యయబాధ తొలగించేరీతిగా పరిష్కారమై అక్కడ యుద్ధవిరమణ జరిగింది. పాకిస్తాన్ కొంత దోవకి వచ్చింది. ఇండియా పాకిస్తాన్ సమస్యలవిషయమై ఉభయపక్షాల మొన్న యీమధ్య సమావేశమై సభాలో జరిపినపుడు, ముందుగతి సరళంగానూ ఉభయ శ్రేయోదాయకంగానూ ఉండేటట్లే కనిపించింది. తూర్పుబెంగాల్, నుంచికాందిశీకసమస్యలుకూడా ఇద్దరూ సామరస్యంతో కుదుర్చుకొంటే, 1949 లో ఇండియా పాకిస్తానీలు మైత్రిని అభివృద్ధిచేసుకోగలరనే అనిపించుతోంది. ఇండోనీషియా విషయంలో డచ్చివారికి వ్యతిరేకంగా, విమానసౌకర్యాలను అటకాయించటంలో ఉభయులూ ఒకపంథానే నడిచారు. కాశ్మీర్ విషయంలో స్వలాభాలు ఆపేక్షించక, కాశ్మీర్ శ్రేయస్సే కోరుతున్నామని ఇరుపక్షాలూ ప్రకటించి ఉండటం వల్ల యుద్ధవిరమణతో, ఆవిషయంలోకూడా ఇప్పుడు సామరస్యానికి బాగా అనువు చిక్కింది

1948 వ సంవత్సరం, చాలా సమస్యలతో అతి క్లిష్టంగా గడిచిపోయింది. కాని అదృష్టవశాత్తు, ఆ సమస్యల బాధను కాకుండా, పరిష్కార విధానాలనే 1949 వ సంవత్సరానికి, అప్పచెప్పి వెళ్లింది. కాంగ్రెస్ మహాసభ, ప్రభుత్వ ప్రాతికూల్యం లేకుండా, ప్రజాహితము సాధించవలెనని కృషికి పూనుకోటంవల్ల, భారతప్రభుత్వము ప్రజాప్రభుత్వము అన్న పేరు 1949 లో ఇంకా ఎక్కువగా సార్థకంచేసుకోగలదనే ఆశ కలుగుతూంది.



ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాదు) వారొసంగిన గౌరవ డాక్టరేట్ బిరుదును స్వీకరిస్తూ ప్రత్యేకస్నాతకోత్సవసభయందుపన్యసిస్తున్న నెహ్రూ.

రనీ, వారిని తొలగించవలెననీ కూడ వారనిరి. ఈ అభియోగములు ఎంతవరకు నిజమో తెలియదు. అవి వాస్తవమైన తీవ్రముగ ఆలోచింపవలసిన విషయములు. రామకృష్ణారావు గారు చెప్పినదానినిబట్టి కాంగ్రెసు వాదులు కూడ కమ్యూనిస్టులు సాగించుచున్న దౌర్జన్యలూటీ విధానములు అవలంబించుచున్నట్లు స్ఫురించుచున్నది. సంస్థానకాంగ్రెసు ప్రతిష్ఠకు ఇది కళంకము రాగలనింద. కాబట్టి ఈ విషయమై శ్రీ రామానందతీర్థ కూడ ఒక ప్రకటన చేసి దురభిప్రాయములను తొలగించుట అవసరము.

కాపురుషగుణమ్ములేవి?

బ్రహ్మశ్రీ శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు

"ఇయ్యవి కాపురుషగుణమ్ము లండ్రు కౌరవనాథా" అని చిన్నప్పుడు నీతిమంజరిలో చదువుకున్న జ్ఞాపకం. సంబోధన (కౌరవనాథా) ను బట్టి చూస్తే యీ పద్యం భారతంలో దనిన్నీ వినేవాడు ధృతరాష్ట్రుడనిన్నీ, చెప్పేవాడు విదురుడో, సంజయుడో, కావలసి వుంటుం దనీ వూహించుకుందాం.

ఇక 'ఇయ్యవి' అంటే యెయ్యవి? అని వృత్తితాకాంక్షకు జవాబు బాకీ వుంది - ఆ సామగ్రి యావత్తూ పద్యంలో యిమిడిచాడు కవి— "కోపము నుబ్బును గర్వము నాపోవని యునికియును దురభిమానము నిర్వ్యాపారత్వము (వెరశి ఆఱు) ననునివి 'కాపురుషగుణమ్ములు'.

ఇకనన్నా 'కాపురుష' శబ్దానికి వ్యాఖ్యానం తరవాయి. ఈషత్ - పురుషః, కాపురుషః— అనగా పనికిమాలిన (యెందుకూ కొఱగాని) మానిసికి వుండే సహజగుణాలన్నీ. వీట్లలో మొదటిది కోపము.

అయితే యెవడేనా కోపము లేనివాడంటూ వుంటాడా? సత్త్వరజస్తమోగుణాత్మకమైన దేహంతో సంబంధం వున్నంతవరకు ఆ మూగుణాలకు సంబంధించిన వికృతులు లేకుండా వుండడం అసంభవంకనక తమోగుణవికారమైన కోపము అంతో యింతో ప్రతీవానికీ వుండి తీరాలికనక దాన్ని నిషేధించడం యుక్తియుక్తం కాదంటే—వినండి!

లోకంతోపాటుగా వుండే కోపమే అయితే దానికి తోవా తెన్నూ వుంటుంది. యీ పద్యములో వున్న కోపం ఆలాటిదిగా వుండదు. "మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె" అనే సామెతకు ప్రథమోదాహరణంగా వుంటుంది. లోకమంటూ వొకటి వుందని కాని, అది తన్ను యేమేనా అనుకుంటుం దని కాని ఆయీ కాపురుషులకు సంశయం వుండదు. యెవరేనా ఆప్తులు—"అబ్బాయీ! నిన్ను చూచి లోకం నవ్వుతుందేమో, నీలో నీవు పరిశీలించుకుంటూవున్నావా?" అని ప్రశ్నిస్తే యిచ్చే జవాబు యిది. "మగుడన్న వ్వెదవారిని, నాకేనా చేతకానిది?" అని.

అల మతివిస్తరేణ. యీ కోపం వేఱు, యీ మానిసి వేఱు. యీ కంఠస్వరమే వేఱు. దీన్ని అనుకరించడం చాలా ప్రయత్నసాధ్యాలలో వొకటి. యీ మానిసికతో యేమాత్రం సంబంధం తటస్థించినా దానికి తగినంత పాతకం చేసి వున్నట్టు అనుమానించుకోవాలి. (అనుమితికరణ మనుమానం. పర్వతో వహ్నిమాన్, కుతః? ధూమాత్. ధూమం దృష్ట్వా వహ్ని రనుమీయతే) యెంతటి వానికి ఆయీ కోపం సమగ్ర నీయంగా వుండదు. దానికి అదే వుపమానంగా వుండడంచేత యిది అనన్వయం. "రామరావణయో ర్యుద్ధం రామరావణయో రివ" అని వొక వాక్యం వ్రాసి వూరుకుంటే దానితో సర్వమూ గతార్థం అవుతుంది.

ఇక రెండోది - ఉబ్బు - అనేది. కోపానికి వ్యాఖ్యానించినదే యీ సంతోషానికిన్నీ సమన్వయిస్తే యించుమించు సరిపోతుంది. తగినంత హేతువు లేని పట్టరాని సంతోషం అంటే సరిపోతుంది.

గర్వము:—దీనికి వివరణ మక్కఱలేదు. యెందఱినో ఆశ్రయించి బాగుచేయడం సర్వవిదితమే. లోగడ వ్యాకరించిన కోపానికి యిది సన్నిహితజ్ఞాతి వర్గంలోనిదే!

ఇక, ఆపోవని యునికి: అనగా? - సంతుష్టిపడడానికి తగిన విషయంలో కూడా సంతుష్టి లేకుండా వుండడం-యీ గుణం.

"ప్రాప్తంబగు లేశమైన పదివేల లనుచున్
దృప్తిం జెందని మనుజుడు
సప్తద్వీపములనేని చక్కంబడునే"

అన్న పద్యంలో పోతరాజుగారు వ్యాకరించి టిప్పణిప్రాయంగా కొంచెం సూచించారు.

"సంతుష్టుడీ మూడు జగములఁ బూజ్యుండగు
సంతోషి కెప్పుడు జరుగు సుఖము
సంతోషి గాకున్న సంసారహేతువు
సంతసమ్మున ముక్తిసతి చేరుకొనును"

సర్వాత్మనా సంతుష్టి సుఖానికి హేతువనిన్నీ, దురాశ దుఃఖానికిన్నీ హేతువులు. కనుకనే ఒక లోకోక్తి ఎప్పుడో "దురాశ దుఃఖానికి చేటు" అంటూపుట్టి -బాలగోపాలంగా కంఠోపాఠంగా నిలిచిపోయింది.

ఇక తరువాయి దురభిమానమును వ్యాఖ్యానించాలి, లోగడ వ్యాకరించిన నాలుగూ వొక యెత్తూ, యిది వొకటే వొక యెత్తూ. ఇది వున్న చోటి నిర్వాణం నీళ్లూ కూడా పుట్టవు. ముఖ్యంగా దుర్యోధనుణ్ణి బాగుచేసింది యీ గుణమే. తొడలు విఱిగి ప్రాణమాత్రావశిష్టుడై పాలికలమూలో పడివున్నప్పుడు సహా యీ రారాజును యిది వదలనేలేదు. అందుకు యెన్నో నిదర్శనాలు చూపవచ్చును. సుప్రసిద్ధవిషయంగనక వివరించలేదు.

ఇక 'నిర్వ్యాపారత్వం' అనేదాన్ని పరిశీలిద్దాం. దీని మొగం తగులబెట్ట - యింతటి గుణం - వెధవగుణం - పాపిష్టిగుణం దుర్గుణాలలో కూడా మఱొకటి లేదు. లేనే లేదు. దీన్నే 'సోమరిపోతుతనం' అంటారు. ముఖ్యంగా యిది వున్న చోట దరిద్రదేవత తాండవ మాడుతూ వుంటుంది దీని ప్రవేశానికి పూర్వం యెంత ఐశ్వర్యం తులతూగుతూవున్నా యిది ప్రవేశించినవెంటనే చరచర - యినపగజ్జెల తల్లి ప్రవేశించి తాండవానికి వుపక్రమిస్తుంది. యెన్నో రోగాలు అలుముకుంటాయి. దీనికి సంబంధించిన గాథలు వొకటే రెండూ కావు, లెక్కకు యినుమిక్కిలిగా వున్నాయన్న విషయం జగద్విదితమే. యిది వ్యభిచారాన్ని చేయిస్తుంది. జూదం ఆడిస్తుంది. పగటినిద్ర దీని ప్రధానవికృతులలో వొకటి. అజీర్తివ్యాధికి ప్రాణమే. దానివల్ల పుట్టని వ్యాధులంటూ జగత్తులో వుండవు గనక ఆయీ సోమరి సర్వరోగములకూ - ఆలంబనవిభావంగా - వుంటాడు. యేం కర్మమోగాని నాబుద్ధికి వీడు పంచమహాపాతకులలో వొకడుగానూ కనపడడు. వీడికోసం యింకోటి కొత్త పోస్టు కల్పించాలేమో అనిపిస్తుంది. సోమరులందఱూ దొంగలని (యత్ర సోమరితనం తత్ర దొంగతనం) వ్యాప్తి కలిపించనుగాని కాలాంతరం దొంగవాణ్ణిగా సోమరిని చేయడానికి అభ్యంతరం వుండదు.

"దారస్త్రీరతియే కుత స్తవ ధనం?
ద్యూతేన చౌర్యేణవా
చౌర్యద్యూతపరిశ్రమోఽస్తి భవతః
భ్రష్టస్య కావా గతిః?"

పద్యంలో వున్న కోపంవగ్గెరా దోషషట్కంలో దీనిపేరు చాలా భయంకరమైనది. ఈ భయంకర సోమరులకూ దక్షిణాదిని (పూర్వ మనుకుంటాను బహుశః, యిప్పుడు లోపించా యనుకుంటాను) సంస్థానాధీశులు పెట్టించిన ధర్మసత్త్రాలకూ సంబంధించిన యితిహాసాలు జనులు చెప్పుకొంటూవుంటారు. ప్రత్యక్షంగా ఆయా సత్రాలు చూడడం గాని వాట్లలో తినడంగాని నాకు సంఘటించలేదు గాని, ఆ సత్రములకు నకళ్లమాదిరి వేంకటగిరి రాజావారి సత్రంలో భోజనం చేసే (పశుకుటుంబంగా) సత్ర భుక్కులను చూడడమే కాదు, రెండు మూడు రోజులు వారితో సహపంక్తి కూడా చేసే మహాభాగ్యం కూడా మాకు (తి॥ వెం॥ కవులకు) కలిగింది. ఆ సందర్భం కోరసాని ఆహ్వానంమీద వెళ్ళి, పురిలో జరిగే సభకు వెళ్ళి అక్కడనుండి మరల స్వదేశానికి వచ్చే సందర్భంలో వేంకటగిరిసంస్థానాన్ని చూడాలనే తలంపుతో ఆ సేవనలో దిగి రాజసందర్శనార్థం కొంత ప్రయత్నించాం. ఆలా ప్రయత్నించిన రోజుల స్వయంపాకం చేసుకునే నాథుడు సత్రంలోనేగాని, నిత్యం తినడం సంకేతస్థానానికి భంగం. అందుచే స్వయంపాకం చెందలేదు. "ఉట్టికెక్కలేనమ్మ స్వర్గాని కెక్కునా" కడదపున కడ్డమాయె" మాదిరిని తయారయింది రాజావారి ధర్మసత్రంలోనే కుక్షింభరిత్వానికి నదపడినా అదీ అంతగానే కనపడింది. అక్కడి శాకపాకాల యేర్పాటేలాటి దంటే, వొకరోజు కందపులుసైతే, ఆనాడు చేమదుంపలకూర, మఱునాడు చేమదుంపలు పులుసులో కనపడి, కంద కూరగా మాఱేది. గ్రామస్థులు బ్రాహ్మలలో యెవరో కాస్త సంపన్నులయితే చెప్పలేనుగాని చిన్న చిన్న వుద్యోగుల గెస్తీలు ఆ సత్రంలోనే భోంచేయడం. ఒక రోజు సంతు తూర్పువీధి బ్రాహ్మలదైతే, రెండో రోజు పడమటి వీథివారిది. మేము ఆగ్రామవాస్తవ్యులం కాము గనక తూర్పువీధివారితోనూ సిద్ధపడేవాళ్లం. పడమటి వీథివారితోటే సిద్ధపడేవాళ్లం. యీ సుచ్చుట యెన్ని రోజులు? మూడత్తూ వారంలోపు. ఆయీ సత్రం బహుశః రామేశ్వరయాత్ర చేసివచ్చిన తరవాత అక్కడి సత్రాలకు రాజుగారు అనుకరణంగా యేర్పరచివుంటారని తోస్తుంది. దక్షిణాదిసత్రాలకీ యితరసత్రాలకీ యెక్కడికెక్కడ? ఆ సత్రాలలో యేళ్ల తరబడిని సకుటుంబంగా మకాం చేసి సునుగుడపు పెళ్లికొడుకులలాగ విందులు ఆరగిస్తూ వుంటే, ప్రశ్నించడమంటూ లేదని వినడం. రైలువగైరా ప్రయాణసౌకర్యాలు లేని కాలంలో సంస్థానాధీశులు పెట్టించిన సత్రాలు యిటీవల ఆయీ సౌకర్యాలు వచ్చినమీద లోపించి "నానాటికి తీసికట్టు నాగంభట్టూ" అయినట్టు విని విచారపడడమూ జరిగింది.

నేను విద్యాభ్యాసం నిమిత్తం కాశీకి వెళ్లి యిప్పటికి షష్టిపూర్తి (60 యేళ్లు) కావచ్చింది. అప్పటికి ఆ యీ పుణ్యక్షేత్రాలలో పుణ్యపురుషులు వేయించిన సత్రాలు క్షేమంగానే వున్నాయి. భవిష్యత్తులో యివి నామమాత్రావశిష్టాలు కాబోతాయనే వొటి మాట కూడా యెవరినోట మచ్చుకూ రాగా వినలేదు యిటీవల ఆ కాస్తమాటూ ఆ పుణ్యాత్ముల వంశస్థులే దక్కించుకున్నారు. యే ప్రతిష్ఠ పెట్టకోక "పప్పుకూడూ అంటే పడామట" అన్న లోకోక్తినిపట్టి సరించే బ్రాహ్మణబ్రువులకోసం పుట్టిన అన్నసత్రాలు కూడా "శబ్దమాత్రావశిష్టాలు" కాక మానవనే అనుకుందాం. అసలు ఆయీ తంజావూరుసత్రాల పుట్టుకనుగూర్చి వొక యితిహాసం వుంది. దాన్ని టూకీగా యిక్కడ వుదాహరిస్తాను.

ఒకనాడు ఆ రాజ్యాధిపతికి ఆలసత్వం (సోమరిపోతుతనం) ఆవరించి దానివల్ల యెన్నో పనులు చెడిపోవడం తటస్థించి, యే లోపమూ, లేని మండలాధిపతికే "యిది యిట్టి అపకృతిని కలిగించింది; యిక సామాన్య గృహస్థులను యెంతగా బాధించదు" అనుకొని మంత్రిని సంప్రతించి ఆయీ సోమరులకు సత్రాలను నెలకొల్పవలసిందని ఆజ్ఞాపించాననిన్నీ, పిమ్మట "రాజానుమతి" ప్రకారం యివి యేర్పాటయి దినదినాభివృద్ధిగా రెండుమూడేళ్లు జరిగేటంతలో మళ్లా వొకనాడు రాజుగారికే ఆయీ సత్రాలను పరిశీలించాలని బుద్ధిపుట్టి మంత్రిసమేతులై వచ్చి పరిశీలించేటప్పటికి కిక్కిరిసి వున్నాడే మిటి?- సంతానం ముద్దుకూ బాలగోపాలంగా అక్కడే ప్రత్యక్షం అయేటప్పటికి పరమాశ్చర్యంగా తోచి మంత్రితో—"సేనా గాన్య పంతులూ, మన సంస్థానంలో యింతమంది సోమరిపోతులు వున్నారా?" అని ప్రశ్నించేటప్పటికి మంత్రి నవ్వి - "వీరంతా కారు గదా! యిందులో యెన్నో వంతు కూడా మనసంస్థానంలో నిజమయినసోమరులు వుండరు" అనేటప్పటికి రాజుగారు— "నిజమైన సోమరులను మనం గుర్తించడానికి వుపాయం యేమిటి? అది చేసి సత్యం తెలుసుకోవడం ముఖ్యం, ఆ ప్రయత్నం కనుక ప్రయత్నం చేసి చూదాం" అనేటప్పటికి "చిత్తం కొద్దిరోజులలోనే ప్రభువులవారి చిత్తానికి తగినట్లు ఆచరిస్తుంది" అని చెప్పి ఆనాటికి యేదో రాజకార్యాలకై చక్కాపోయినాననిన్నీ, మరి నాలుగు రోజులలో మట్టమధ్యాహ్నంవేళ ఆసత్రాలకు నిప్పుపెట్టవలసిందని నౌకరులకు ఆజ్ఞాపించి మంత్రి రాజసమేతంగా చంద్రశాలపైకి యెక్కి చూస్తే యెక్కడివాళ్లక్కడే "చెట్టుకొక పిట్టగంతుగ" పారిపోవడాని కారంభించారు. పూరిపాకలే కనక త్వరలోనే భస్మసాత్కృతమైపోయినాయి. ఎక్కడో గజమో రెండు గజాలో కాలని చోటుంటే దాన్ని వదలలేక యే కొందఱో యింకా అక్కడనే వుంటే, వాళ్లని రాజపురుషులు వీళ్లు ధృఢంగా వస్తారని బలవంతాన్ని యీవలికి లాగివేశారు.

పిమ్మట మంత్రి వాళ్లసహితంగా రాజసన్నిధికి వెళ్లి "ఆర్యా, 'నిక్కమైన సోమరిపోతులను' దేవరవారు చిత్తగించుటకు కుతూహలపడ్డారు. వీరే వారు. ప్రభువువారు సత్కరించవలసి వుంటే సత్కరించండి. రెండు మూడేళ్లనుండి దివాణపు ద్రవ్యం తింటే తిన్నారుగాక, పరీక్షకు ఆగిన నిర్వ్యాపారులు, సోమరులు వీరే" అని గాఢంగా సిఫారసు చేసేటప్పటికి రాజాగారు సంతసించి వాళ్లకు శాశ్వతంగా అన్నసత్రాలు యేర్పరచారని కర్ణాకర్ణికగా వినడం.

భారతంలో వున్న యీపద్యం యెంతో మంచిగా నీతిని బోధించేదిగా వుందా? లేదా? - అని ప్రశ్నిస్తే లేదనడానికి యెవ్వరికీ నోరు రాదనే స్థూలదృష్టులు అంగీకరిస్తారు. కాని ఆయీ కాపురుషులు—యీ పద్యంలో వున్న కాపురుషులుమాత్రం వితండావాదానికి దిగి యీ క్రిందివిధంగా సమన్వయించడానికి వుపక్రమిస్తారు. ఆసమన్వయవైఖరిని కొంచెం చూపి దీన్ని ముగిస్తాను:

"ఇయ్యవి కాపురుషగుణమ్ములండ్రు" అన్న చోట 'ఇయ్యవి కా పురుష గుణమ్ములు—' అని విఱిచి నిజమైన పురుషునికి వుండతగినగుణములు యివేసుమా వో ధృతరాష్ట్రా! అని సమన్వయించి తమ నడవడిని సమర్థించుకుంటారు.

లోకంలో నీతిబోధకగ్రంథాలు లేకా, బోధించే వారు లేకా కాదు అవినీతి పూర్తిగా తొలగకపోవడం పంచమధం అనేటప్పటికి వెంటనే కొందఱు పంచాశుభం వాదంలోకి, దిగుతారు. బాగా పరిశీలించండి:

"హితము వచింప దావొసగు
నెవ్వడు వాడె డుగ వినండ భా
రతమున నేమి? తక్కిన పు
రాణములందున నేమి యెవ్వడే
హితము గ్రహించు? నట్లని మ
ఱెవ్వడు చెప్పుట మానె చెప్పెడు
చతురునకో అగు గణన
సల్ప కృతార్థుడు వేఱొకం డగున్"

(గీరతం)

పరమానందాయ్

మూ: 'గుడ్‌సోల్జర్ ష్వీక్'

'లెఫ్టినెంటు లూకాషువద్ద నౌకరీ'

రచన: జరోస్లావ్ హాసక్

అనుకరణ: 'అప్లవాన్'

౧౨

ఆనాటి ఆస్ట్రియన్ సామ్రాజ్య సైనికవిధానంలో, సైన్యాధికారులకు మచ్చుతునక కావాలి అంటే, లెఫ్టినెంటు జింద్రిచ్ లూకాషును చూడుకొంటే చాలు. నలుగురు ఆఫీసర్లలోనూ ఉన్నప్పుడు లూకాష్ జర్మన్ భాష మాట్లాడేవాడు. జెక్ సైనికులకు, సైనికశిక్షణ ఇయ్యవలసినప్పుడు, వాళ్లతో మాత్రం రహస్యంగా "అబ్బాయిలూ నేనూ మీలాగే జెక్ పోగుణ్ణే. అయితే ఆవిషయం నల్గురికి చెప్పాల్సిన అవసరం లేదు, తెలిసిందా?" అని మాత్రం చెప్పి వాళ్లతో ఆంతర్యమూ, తన విశిష్టతా రెంటినీ కూడా ఏక కాలంలోనే కాపాడుకొనేవాడు. పెద్ద ఆఫీసర్లంటే వణకు ఏమంత లేదు. తనక్రింద సైనికుల విషయంలో బాధ్యతలన్నీ తనమీదే పెట్టుకొని వాళ్ల అవకతవకలనూ కూడా గమనిస్తూ కాస్త మంచివాడనే పేరు తెచ్చుకొన్నాడు.

లూకాష్‌కు జంతువులంటే అమితమైన ప్రేమ. ఒక పంచవన్నెల రామచిలుకను పెంచుతున్నాడు. ఒక మంచిరకం పిల్లి ఉండేది. ఇంకో కాపలా కుక్క ఉంది.

లూకాష్ దగ్గిర బ్యాట్‌మెన్ అయిన నౌకర్లంతా ఈ జంతువుల మూలాన్నే ఉద్యోగాలు ఊడి బైటికి నడిచారు. వాళ్లకసలు జంతువులంటే ప్రేమే ఉండేదికాదు. లూకాష్ తమను ఎన్ని తన్నులు తన్నాడో, లెక్కకట్టుకొని వడ్డీతోసహా ఆ జంతువుల కందచేసి, తమ పగ తీర్చుకొనేవాళ్లు.

పరమాయిని లూకాష్ తన గదిలోకి పిల్చుకొని వెళ్లి, ప్రారంభోపన్యాసం మొదలు పెట్టాడు.

"ఒరేయి, కొట్జుగారు నిన్ను తీసుకోవలసిందని నాకు రికమెండు చేశారు. మరి ఆయన మాట నిలబెట్టేందుకన్నా నువ్వు సరిగ్గా నడచుకోవాలి. ఇప్పటికి నాదగ్గిర పన్నెండు మంది నౌకర్లయ్యారు. ఒక్క వెధవా సరిగ్గా నిలకడగా నిలిచి పనిచేసినవాడు లేడు. నేను ముందే చెప్తున్నాను. నేను చండశాసనుడిని. నాతో ఆషామాషీలు ఏం పనికిరావు. బద్ధకిస్తే, నే నేమాత్రం సహించేదీ లేదు-ఎదురుజవాబు అంటూ నోట రాకూడదు. ఏమిటిది, అటెక్కడో చూస్తున్నావేమిటి?"

పరమాయి రామచిలుకఉన్న పంజరం వంక తదేకదీక్షతో చూస్తున్నాడు. లూకాష్ ఆ మాట అనేటప్పటికి, తన సహజ - అమాయకపు పరమానందాయ్ - నగు - మొగముతో లూకాష్ కళ్లల్లోకి తిన్నగా చూస్తూ, ఏమాత్రం చలించకుండాజవాబు చెప్పాడు.

"చిత్తమండయ్యా! అది భద్రాచలం రామచిలుక కాదండీ!"

లూకాష్ ఆవధోరణి అంతా తక్కున తెగినట్టయింది. ఒక్కక్షణం కోపం ముంచెత్తుకొంది, కొలుకొచ్చేమాట ఏదో అందామనుకొన్నాడు. కాని పరమాయి అమాయకపు మొగం చూచేటప్పటికి ఆ మాట అల్లాగే పెదవుల్లోనే ఆగిపోయింది. తమాయించుకొని నెమ్మదిగా—

"నాతో కొట్జు నువ్వు శుద్ధమొద్దు స్వరూపానివన్నాడు. మాస్తే, అతని మాటలలో అతిశయోక్తి ఏమీ లేనట్లుందే!" అన్నాడు.

"చిత్తమండయ్యా! నిజానికి కొట్జుగారు చెప్పినదాంట్లో రవంతైనా పొరపాటు లేదండి. నేను మొదట సైన్యములో నౌకరీలో ఉన్నప్పుడే, నేను మందమతి నని, అమందమతితనం పురాణవ్యాధేనని నిశ్చయించి డిస్మిస్ చేశారండి-అప్పుడేనండీ, నన్నొకడ్నీ ఇంకో ఆఫీసరు ఒకాయన్నూ - కాప్టెన్ ఫాన్ కౌనిట్జ్ అనే ఆయన్నీ - ఇద్దరినే మందమతితనానికి సైన్యంలోనుంచి డిస్మిస్ చేశారండి. పాపంఆయన కూడా చాలా మంచి ముండావాడేనండి."

లెఫ్టినెంటు లూకాష్‌కు ప్రసంగించటానికి సరియైన భాష ఏదీ దొరకక, ఒక్కసారి భుజాలు కుంచించుకొన్నాడు. అక్కడినుంచి లేచి గదిలో ఈమూలనుంచి ఆమూలకూ, ఆమూలనుంచి ఈమూలకూ, ష్వీక్ చుట్టూ పచార్లు చేశాడు. పరమాయి నిశ్చలంగానే నుల్చుని, అడ్జుటెంట్ మెంటు బొమ్మ తిప్పినట్లుగా, లూకాష్ తిరుగుడుతోపాటుగా లూకాష్ పైపుకు కనుపాపలు తిప్పుతూ నుల్చున్నాడు.

లూకాష్ చూపు పరమాయివంక నిలపలేకపోయాడు. చివరి నేలమీద తివాచీవంక చూస్తూ, పరమాయికి ఎల్లానడుచుకోవాలసిందీ చెప్పసాగాడు.

"సరి: ఎప్పుడూ యిల్లంతా శుభ్రంగా ఉంచాలి. ఏమూలా నాకు చెత్త చెదారం కనిపించకూడదు. నీవో అబద్ధాలు ఆడటం ఏమాత్రం పనికిరాదు. నిజాయితీగా ఉండడమే నాక్కు కావాలి. నాకు అబద్ధంఅంటే అసహ్యం, ఏమాత్రం సహించను. అబద్ధం ఆడినవాళ్లను నేను ఏమాత్రం కరుణ చూసేదిలేదు - ఏం! తెలిసిందా?"

"చిత్తమండయ్యా! శుభ్రంగా తెలిసిందండి. అసలు మనిషికి అబద్ధం ఆడటంకన్నా తెలివి తక్కువనేది ఉండనే ఉండదండి! ఎందుకండీ, అబద్ధం ఆడటం మొదలుపెట్టేటప్పటికి, అన్ని అవకతవకలూ అడ్డదిడ్డాలూ మొదలు అవతాయండి - ఔనన్నది కాదనీ, కాదన్నది ఔననీ, ఇల్లా అడ్డుగోలవ్యవహారంగా తయారయి కంపుకంపు అవుతుంది. అసలు అంతకన్న ఉన్నదున్నట్టు ఒప్పేసుకోటమే మంచిదని నా అభిప్రాయమండి - ఆహా! నిజాయితీగా ఉండటంలో ఎంత సుఖముందంటారు-చివరికి మనిషికి లాభం కూర్చిపెట్టేది నిజాయితీ కాదండి! నిజాయితీమనిషిని లోకమంతా గౌరవిస్తుందండి - నిజాయితీమనిషి, పసిపాపలాగ తేటమనస్సుతో గుండెలమీద చెయ్యేసుకొని నిద్రపోగలడు కాదండీ - 'ఆహా! నే నివాళ న్యాయంగానే జీవించానుకదా' అని తేలిక మనస్సుతో సుఖంగా నిద్రపోగలడుకదా! ఆ సౌఖ్యం మరెవ్వడి కుంటుంది?"

పరమాయి ఉపన్యాసం దంచుతూన్నంత సేపూ, లూకాష్ కుర్చీలో కూలబడి, తల రెండు చేతులా పట్టుకొని పరమాయి బూట్సులవంక దృష్టిలేని చూపు చూస్తూ, "అరి దేవుడా: కాస్త భాష మారితేఉంటుందేమో తప్ప - నేను ఇల్లాంటి ఊకదంపుడు ఉపన్యాసాలే ఇస్తూంటానుగాబోలు" అనుకొన్నాడు. చివరికి తేరుకొని పరమాయి రోజూ చెయ్యవలసిన పనులన్నీ పరమాయికి తెలియచెప్పాడు. నమ్మకంగా ఉండాల్సిన అవసరాన్ని మరీమరీ నొక్కి చెప్పాడు. ఆ యింట్లో జరిగే విషయా లేవీ, పైకి ఎక్కడికీ పొక్కకూడదని పరమాయికి ఘట్టిగా హెచ్చరిక ఇచ్చాడు. పరమాయి వికారివెధవలాగా కనుపడకుండా, డ్రెస్సు, టమలా, బొత్తాములూ అన్నీ నీటుగా తళతళలాడుతూ ఉంచుకోవాల్సిన అవసరాన్ని బోధచేశాడు.

"తరువాత ఇంకోమాట! నాకోసం అప్పుడప్పుడు ఆడవాళ్లు వస్తూంటారు. ఒక్కొక్కప్పుడు అవసరంపడితే రాత్రిళ్లు కూడా ఇక్కడే ఉండిపోతారు. అల్లాంటి అప్పుడు నువ్వు నేను పిలిస్తేనేతప్ప నాగదిలోకిరాకూడదు, తెలుసా?_"

"చిత్తమండయ్యా! మీరు చెప్పింది అర్థమయిందండి - అల్లా అరాత్తుగా చెప్పకుండా తలుపుతోసుకు లోపలికి వస్తే, పాపం పక్కనన్న ఆవిడకు చాలా అభాంద్రాగా ఉంటుందండి. ఎందుకూ!-ఒకసారి నేనూ ఓ అమ్మాయీ కలిసి మాయింటికి వెళ్లామండి - కాస్త రంగం రంజుకట్టే సమయంలో దాసీమనిషి అరాత్తుగా కాఫీ తీసుకొని తలుపు తీసుకొంటూ లోపలికొచ్చిందండి - ఆ అడావుడిలో, కాఫీఅంతా నా వీపుమీదే ఒలికిందండి - అల్లాంటప్పుడు ఏ ఆడదానికైనా ఎల్లాఉంటుందో అదంతా నాకు తెలుసునండి."

ప్రసంగం ప్రసంగగతిలో. నడిచేటప్పటికి లూకాష్‌కి కాస్త హుషా రెక్కువయింది. లూకాష్‌కు సైనికఉద్యోగపు పనులూ, కాస్త సాయంత్రంపూట పానశాల షికారూ, మినహాయిస్తే, తక్కిన సమయమంతా, రతీ ఉపాసనలోనే గడుస్తూంటుంది. అతనిది బ్రహ్మచార్యాశ్రమం అయినా, గదినిండా, స్త్రీసౌందర్య వాసనలు, చిహ్న శేషాలను మిగుల్చుకొని, గదిని అలంకరిస్తూనే ఉంటాయి.

"సరే నేను ఆఫీసుకు పోతున్నాను. నేను వచ్చేటప్పటికి ఇల్లంతా శుభ్రంగా టిప్‌టాప్‌గా ఉంచి, పనులన్నీ ముగించుకుఉండాలి, తెల్సిందా?" అని చెప్పి లూకాష్ ఉద్యోగపు పనిమీద వెళ్లిపోయాడు.

సాయంత్రం లూకాష్ ఇంటికి వచ్చేటప్పటికి అన్ని పనులూ సరిగ్గా ముగించుకొన్నాననిఅంతా సరిగ్గానేఉందని, ఒకచిన్న అవాంతరముమాత్రమే జరిగిందనీపరమాయి నివేదించుకొన్నాడు.

"చిత్తమండయ్యా! అంతా సరిచేశేశానండీ- అన్నిపనులూ చక్కగానే పూర్తిఅయాయండి- ఒక్కచిన్న అవాంతరంమాత్రమే జరిగిందండి - పిల్లిమరీ నేర్రేగిపోయి రామచిలుకను మింగేసిందండి."

"ఎల్లా మింగిందిరా! వెధవా?" అంటూ లూకాష్ ఉగ్రుడై ఒక్కరంకె వేశాడు.

"చిత్తమండయ్యా! అసలు యేమైందంటే నండీ-ఈ పిల్లులకి, చిలకలన్నా పక్షులన్నా వైరం కాదండీ-ఆ సంగతి నాకూ తెలుసుగా! అందుచేత దగ్గిరుండి, కాస్త ఈ రెంటికి కొద్దికొద్దిగాస్నేహం చేస్తే మంచి దనుకొన్నానండి-పిల్లి ఏమైనా అవకతవక వేషాలేస్తే, ఇహ ఎప్పుడూ అల్లాచెయ్యకుండా, బాగా జ్ఞాపకముండేట్టు, చావతందాం కదా - అని ఒక చేత్తో పిల్లిని, పట్టుకున్నానండి - పంజరంలోనుంచి బైటికి తీసి, చిలకను రెండో చేత్తో పట్టుకొన్నానండి-కాస్త రెంటికి స్నేహము అవుతుందికదా అని, వాసనచూసే దూరంలో రెంటిని పట్టుకొన్నానండి - కాని - దీనిదుంపతెగా - బాల్ ఆశ్చర్యమయిందండి - నేను కన్నైనా మూయ్యలేదు. ఎల్లా ఉందో చిలకతలకాయమాత్రం పిల్లినోట్లో ఉరిదండి - దీని దుంపతెగా, సాఫ్‌గా చిలకను మింగేసిందండి - ఒక్క యీకైనా మిగల్చలేదండి. ఇంకా పైగా మురుస్తూ వళ్లంతా నాకుతూ భలే చిరాకెట్టాసిలెండి - కాని కుంటూ కూర్చుందండి. తల్లితోడు, ఇంతవరకు పిల్లివంటి మీద ఒక్క దెబ్బైనా వెయ్యలేదండి. ఇదిగో మీర్లు వచ్చాక, మీరు ఆ పిల్లిముండకు ఏం శిక్ష చెప్తారోమాసి, అది చేద్దామని ఆగానండి!"

ఇది చెప్తూన్నంత సేపూ పరమాయి ఏమీ నదురూ బెదురూ లేకుండా లూకాష్‌వంక చూస్తూ, ధారాళంగా చెప్పుకుపోతున్నాడు. లూకాష్, గుప్పెళ్లు బిగించిపళ్లు కొరుకొంటూ పరమాయివంక ఒక అడుగు వేశాడు. కాని పరమాయిమొగం చూస్తుంటే నరాలు కుంగిపోయి కుర్చీలో కూలబడి తీక్ష్ణంగా పరమాయిని పిలిచి, "ఓరి! ష్వీక్! ఇల్లాచూడు నువ్వు నిజంగా ఇంత వెఱ్ఱిమొఱ్ఱిఘంటవే నటరా!" అని గుక్కిళ్లు మ్రింగుకుంటూఅడిగాడు.

"చిత్తమండయ్యా! నిజంగా నేను వెఱ్ఱిమొఱ్ఱిఘంటనేనండీ! - నా చిన్నప్పటినుంచి చూస్తున్నాను కదండీ! ఎప్పుడూ ఏపని కాస్త సమంగా మంచిగా చేద్దామనుకొని పూనుకొన్నా, అదెంకర్మో, ఎప్పుడూ అవకతవకగానే తయారయి, నా నెత్తిమీదికే ముంచుకొచ్చేదండి - నిజంగా ఆ పిల్లికీ, చిలకకీ కాస్త స్నేహం కుదిరిస్తే మంచిది కదా - ఒకప్పుడు నేను దగ్గిరలేకపోయినా రెండూ కాస్త స్నేహంగా ఉంటాయికదా అనుకొన్నానండి-తీరా వెధవపిల్లి, నాకు తెలియకుండానే ఇట్టే చిలకను కొరికి మింగేస్తే, దానికి నే నేం చెయ్యను, చెప్పండి? అయినా ఈ పిల్లులు - వీటి జాతీ అంతేలెండి - ఈ పిల్లిని - మీరు ఊ అంటే చాలు ..." అంటూ పరమాయి ఆపిల్లిని ఎల్లా ఎల్లా శిక్షించవచ్చో, పిల్లిని చంపదలచుకుంటే చంపేందుకు ఎన్ని చక్కని మార్గాలున్నాయో, పిల్లుల వ్యవహారమంతా ఏమిటో - అన్నీ అమాయకపు వదనంతో ఉత్సాహం ఉట్టిపడుతూ చెప్పుకుపోతున్నాడు.

లూకాష్‌కు, పరమాయికి జంతువులతో ఎల్లా వ్యవహరించాలో, ఎల్లా మచ్చిక చేసుకోవాలో ఆ విషయం అంతా తెలుసునని పించింది. కోపం ఎప్పుడు ఎగిరిపోయిందో ఎగిరిపోయింది.

"ఒరేయ్, ష్వీక్ నీకు జంతువుల నెల్లా మచ్చిక చేసుకోవాలో, ఎల్లాపెంచాలో నిజంగా తెలుసునట్రా! నిజంగా నీకు జంతువులంటే ఇష్టముందా?" అని అడిగాడు.

"ఉందండి - అయి, తేనాకు కుక్కలంటేనే ఎక్కువ ఇష్టమండి - ఎందుకంటే కుక్కలు పెంచి, కాస్త అమ్మకం తెలివిగా వర్తకం చేసుకొంటే అందులో మంచి లాభ ముందండి. కాని, నేను నిజాయితీమనిషి నవటంవల్ల, అల్లా మోసం చెయ్యటం నాకు గిట్టదండి - ప్రాణ మొప్పదు కూడానండి - ఎందుకండీ - కొందరు చవకరకంవాళ్లు, అలగా జాతి కుక్కపిల్లలు తెచ్చి, కాస్త గోళ్లు కత్తిరించీ, చెవులూ తోకలూ కత్తిరించీ, మంచి జాతికుక్కలు అంటకట్టేస్తారు కాదండీ! సామాన్యంగా కుక్కల్లో భేదాలు అందరికీ తెలియవుగా! అందుకనే ఇట్టే లాభాలు కూడా తీస్తారండి - అసలు నికార్సైన జాతికుక్కపిల్ల దొరకటం మహాకష్టమండి - కుక్కలు కాదండి - అన్నిజాతులూ ఇట్టేసంకరమైపోతూవస్తుంటాయండి-ఒకేజాతిరకం అంటూ నికార్సుగా ఉండటం కష్టం అండీ-"

పరమాయి కనకశాస్త్ర ప్రావీణ్యం వెలగబెట్ట సాగేటప్పటికి లూకాష్, అంతవరకూ జరిగినదంతా మరిచిపోయి ఉత్సాహంతో వింటున్నాడు. కుక్కలవిషయం, మంచిచెడ్డా, చెయ్యదగినమోసాలూ, చెయ్యరాని మోసాలూ, అమ్మకంలో మోసకబాధకాలూ, కొనటంలో చూడవలసిన జాతి లక్షణాలూ వగైరా అన్నీ పరమాయి ఏకరువుపెడుతున్నాడు.

"ఒరేయ్! నాకు కుక్కలంటే బలేఇష్టంరా; ఇక్కడ ముందున్న వెధవలంతా, కుక్కలు తన్నీ కొట్టీ ఏడిపించేవారు. నీకు కూడా కాస్త కుక్కలంటే ఇష్టమున్నట్టుంది. ఎల్లాగైనా నాతో కుక్కపిల్లని..."

"చిత్తమండయ్యా, జాగిలం కావాలాండి—జాగిలం, భలే మంచికుక్కలెండి-నే నెరిగినచోట ఓ చోట .."

లూకాష్ చేతిగడియారంవంక చూసుకొనేటప్పటికి చాలా పైమయిపోయినట్టు తెలిసింది.

"అరే! బాబ్రే - చాలా పైమయిపోయిందే నేను పోయి పడుకోవాలి. నేను రేపు పగలు ఆఫీసుకు పోవాలి - నీకు రేపు పగలంతా తీరుబడే కాబట్టి - ఓ మంచికుక్కను కొనుక్కురా-" అని చెప్పి లూకాష్ నిద్రపోటానికి వెళ్లాడు.

అతనికి కాస్త కునుకు పట్టాక పరమాయికి పిల్లి విషయం శిక్ష ఏదీ తేలలేదనిగుర్తుకు వచ్చినదై "పిల్లి నేం చెయ్యమంటారండీ" అని తలుపు దగ్గిరనుంచీ పరమాయి అడిగాడు.

లూకాష్ కప్పుడే నిద్రపట్టిపోయింది.

"మూడురోజులు చీకటికొట్టు శిక్ష" అంటూ గొణిగాడు.

పరమాయి పిల్లిని సోఫా క్రిందనుంచి బైటికి లాగి, పద, మూడురోజులు నీకు చీకటికొట్టు శిక్ష వేశారు పో!" అంటూ కొడుదు కట్టిన తాడు విప్పేశాడు. పిల్లి ఆవులించి మళ్ళీ సోఫా క్రిందకు చేరి పడుకొంది.

ముత్తుస్వామిదీక్షితులు-సంగీత విమర్శ

శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు

కర్ణాటక సంగీతము అతి ప్రాచీనమయినది. వేదముల నాటినుండి అభివృద్ధి పొందుచూ వచ్చిన విద్య. రెండువందల సంవత్సరములకు మునుపు తంజావూరిలో ఘనవిద్వాంసులు జనిసిరి. 'నాద సముద్ధరణార్థం సంభవామి' అని భగవంతుడే త్రిమూర్తుల రూపముగా అవతరించె ననవచ్చును. సంగీతమునకు శ్రీ శ్యామశాస్త్రి, త్యాగయ్య, దీక్షితులు త్రిమూర్తులుగా పరిగణింపబడినారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులన్నమాట. త్రిమూర్తు లనగానే మనకు ఎన్నో భావములు స్ఫురించును. సృష్టి, స్థితి, లయ వారి కర్తవ్యము. దేవతలలో కెల్ల వారు గొప్పవారు. వారికంటెను గొప్ప వస్తువు లేనేలేదు. తంజావూరిలో జనిసిన గొప్ప విద్వాంసులు, రసికులు పెట్టినపేరు ఎన్నటికీ వృథా పోదు. లయబ్రహ్మ, పెద్ద విద్వాంసులు శ్రీ శ్యామశాస్త్రిగారు. విష్ణు సర్వాంతర్యామి, అద్వితీయుడు, ముజ్జగములు ఏరియందే ఆశ్రయించియున్నవి— మార్గకొలదిగా రాగములను సృష్టించిన మనత్యాగయ్యగారు. శివుడు విష్ణువు వలె అలంకారప్రియుడును భోగియూ కాడు. అతడు స్మశానవాసి. యోగము తపస్సు - వీరి కన్నులలో ప్రజ్వరిల్లుచుండును. అర్ధనారీశ్వరుడు, మిన్నుపుర్రె చెలిమిటి నానిచేత చిప్ప-భిక్షాటన. లోకము కొరకు యున్నదతన్ను! భయభక్తులు తప్పక కల్గును. విష్ణువు వద్దనుండు స్వతంత్రము మిచ్చుట ఉండదు. హద్దు మీరిన మరి ఏమివచ్చునో అన్నభయ ముండును. దీక్షితులయి నియమము తప్పక నడుచుకోవలసిన వేల్పు-అట్టివారే ముత్తుస్వామి దీక్షితులు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ధ్యానించునపుడు, మన మనస్సులో కలుగు భావములు, త్రిమూర్తుల కీర్తనలు వినునప్పుడు కల్గును. కర్ణాటక సంగీతములో మిక్కిలి ప్రసిద్ధి గాంచిన ఇద్దరు వాగ్గేయకారకు లెవరన్న, త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితులు - హిందువులు ఎక్కువగా పూజించు వేల్పులుకూడ విష్ణు మహేశ్వరులే కదా.

ముత్తుస్వామి దీక్షితులు, త్యాగయ్యగారు నాదమూర్తికి రెండు కన్నులయి జనిసిరి. కాళిదాసు, భవభూతి సంస్కృత సాహిత్యమునందెట్లో, కర్ణాటక సంగీతమునకు త్యాగయ్య, దీక్షితులు అట్లు. అదివరకు పెద్దలు పోషించుచూ కాపాడుకొని వచ్చిన సాంప్రదాయములను భయభక్తులతో ఉంచుకొని, దానిని తమ బుద్ధికుశలతతో అభివృద్ధి పరచిరి. మన సంగీతములోని రాగస్వరూపమును, రాగములలోని గేయములను మార్గకొలదిగా సృష్టించిరి. పెద్ద, చిన్న అన్నివిధములయిన కీర్తనలు కొన్ని వందలకు పైబడి చేసిరి. ఘన రాగములందును, వెంకటమఖి ఏర్పరచిన కర్తా రాగములందును—వీరిద్దరే అనాడు కీర్తనలను రచించినది. అపూర్వరాగములందుకూడ వీరి కీర్తనలే కలవు. తోడి, భైరవి, కాంభోజి మొదలగు రాగములందు అనేక తాళములందును, వేరువేరు ఎత్తుకడలందును—కీర్తనలను చేసిరి. ఇద్దరూ గొప్ప నాదోపాసకులు. భక్తితో నాద విద్యను ముక్తికి సాధనోపాయముగా చేసుకొన్న గాయకులు. వారికి ఇహము తృణప్రాయము. ప్రసిద్ధరాగములు మనకు నాటనేబడి కలవు. అవి త్యాగరాజస్వాములకు పూర్వమే వెలసియుండెను. వాటిని ఆరోహణ అవరోహణ స్వరములతో గాక—ఆరాగముయొక్క—యతో తెలుసుకొనుటకు వీలుండును. జేగడ, ఆనందభైరవి, యదుకులకాంభోజి, ఆరభి మొదలగు రాగములు త్యాగయ్యగారు సాంప్రదాయసిద్ధము లయిన ఆ రాగములందు విరివిగా కీర్తనలు చేసిరి. కాని వారు కొన్ని రాగములను సృష్టించిరి. సుపోషిణి, కుంతలవరాళి మొదలగునవి. దీక్షితుల వారు ప్రసిద్ధరాగములందుమాత్రమే కీర్తనలు చేసిరి. లలిత, ద్విజావంతి, ఘంటా, పూర్వి, నాగ, కేదారగౌళ మొదలగు రాగములందు దీక్షితులవారి కీర్తనలు నేటికినీ మార్గదర్శకములు. సావేరి రాగములో, గాంధారిలో కూడ వీరి కీర్తనలు సుప్రసిద్ధములు.

వీరికి మునుపు వెలసిన ప్రసిద్ధవాగ్గేయకారకుల పోకడలు, వీరి కీర్తనలందు ప్రతిబింబించినవి. క్షేత్రజ్ఞులు, పురందరదాసులు, వెంకటమఖి—అది త్రిమూర్తులనవచ్చును. వెంకటమఖి ఏర్పరచిన కర్తారాగములందు—వీరే మొట్టమొదట కీర్తనలు రచించినది. ఖరహరప్రియ, హరికాంభోజి, చారుకేశి మొదలగు రాగములు - రాగములే కావు, ఒక వ్యాకరణ పద్ధతిలో అన్నిరాగములను అర్థము చేసుకొనుటకు పనికివచ్చు పథకములు మాత్రమేననియూ, అవి నిర్జీములనియూ ఎంచి దీక్షితులవారటువంటి రాగములందు కీర్తనలు చేయలేదు. ఆ రాగములందుకూడ అయ్యగారి సృష్టి ఎంత చెప్పుకోదగినదో గమనించవలసిన సంగతి. భైరవిని, కాంభోజిని రాగాలాపన చేసి పల్లవి పాడవచ్చునుకాని, ఖరహరప్రియను, హరికాంభోజిని - పల్లవికై విస్తరించిన రసపోషణ ఎంత హీనముగా నుండును? అందుకే దీక్షితులవారు తమ ప్రబంధకీర్తనలకు ఇట్టి వ్యాకరణ సిద్ధములయిన కృత్రిమరాగములు పనికిరావని త్రోసిపుచ్చిరి. లోకో భిన్నరుచిః- కర్తారాగములందు వీరిద్దరు చూపిన ప్రజ్ఞను ఎంత వర్ణించినా చాలదు. వివాదిస్వరములను వక్రప్రయోగముల తోను, షట్శ్రుతి ధైవతముల ఉపయోగముతో, మధ్యమనిషాదములు ఉపయోగించిన జాణతనము - విని తెలుసుకోవలసిన సంగతులు. పురందర దాసులవారికిని త్యాగయ్యగారికినీ ఎక్కువ పోలిక లున్నట్లు, దీక్షితులవారికినీ క్షేత్రజ్ఞుల కునూ ఎక్కువ పోలిక లున్నవి. దీక్షితుల కీర్తనలు పది పాఠముచేసినవానికి పదములను పాడు శైలి స్వాధీనమగును. రాగమున కిచ్చిన ప్రాధాన్యము, విళంబకాలము, ధాతుమాతువుల పొందిక క్షేత్రజ్ఞులో వలెనే దీక్షితుల కీర్తనలందు చూడవచ్చును. త్యాగరాజస్వాములుకూడ ఈ క్షేత్రజ్ఞుల ముఖ్యాంశములను గ్రహించినట్లే దీక్షితులు కూడ కర్ణాటక సంగీత పితామహుడగు పురందర దాసులవారినుండి అనేక అంశములను సంగ్రహించిరి. దీక్షితులవారు శ్రీవిద్యా ఉపాసకులు. కనుక, పురందరదాసులవారి కీర్తనా రచనపద్ధతిని అనుకరించలేదు. పురందరదాసులనుండి వారి సంగీతమును ఎక్కువగా గ్రహించిరి. సంగీతాంశములను పురందరదాసులనుండి త్యాగయ్యగారికంటె ఎక్కువగ దీక్షితులవారే తీసుకొనిరి. దీక్షితులకీర్తనలందు అప్పుడప్పుడు వాడుక పడిపోయిన అపూర్వప్రయోగములను గమనించియేయుందురు. ఆప్రయోగములు దాసుల పదములందు చూడవచ్చును. మాయామాళవగౌళను సృష్టించినది పురందరదాసులవారే. ఆరాగమునందు దీక్షితులవారు తమ మొదటి కీర్తనను చేసిరి. మలహరి రాగములో లంబోదరలకుమికర, మొదలుగాగల పిళ్లారిగీతము లున్నవి కదా, ఆరాగమందొక కీర్తన కావలయునన్న - దీక్షితులవారు చేసిన 'పంచమాతంగముఖగణపతినా' అనుకీర్తనమాత్రమే కలదు. మాయా మాళవగౌళలో జన్యమయిన పూర్వి, గౌళిపంతు, గౌరీ, పాడిరాగములందు దీక్షితుల కీర్తనలున్నవి. భూపాళరాగమునందు (సాధారణగాంధారమున్న రాగము, నేడు శాళిని భూపాళమను వాడుక ప్రబలముగా నున్నది) పురందర దాసులవారి 'సుళాది'—'తందెయాగి తాయాగి' చాల శ్రేష్ఠమయినది. అది దీక్షితులవారి ఇంటనే కాపాడబడినది. ఆరాగములో దీక్షితులవారు —'సదాచలేశ్వరాయ' అనే కీర్తనచేసిరి. తాళములో మాటలను పొందించుట ప్రత్యేకమయిన నేర్పరితనము. మృదంగవాద్యములోని నడకలను, జతులను పరికించి దాసులవారు కీర్తనలోని మాటలను తాళాంగములు బోధపడునట్లు ఇమిడ్చియుంచుదురు. అట్టి లయ అమరికలు దీక్షితులవారి కీర్తనల మధ్యమకాలపు ఖండికలందు చూడవచ్చును. పాత్రికలను దస్తులను లెక్కించినట్లు తాళములో ఆమాటలు అట్లే కూర్చినియుండును. భక్తిపారవశ్యమున మైమరచి విను తన్మయత్వము దీక్షితులవారి కీర్తనలోని మాటలందు గాక - వారిరాగమునందు కలుగును. దీక్షితుల శిల్పవస్తువురాగము. నాదములో వీరి కవితారసము కానవచ్చును. మాటలు ఆరసమును ఉంచునట్టి పాత్రలు. దీక్షితులవారు సుళాదిసప్త తాళములందన్నిటియందునూ కీర్తనలను చేసిరి. ధ్రువ, మఠ్య, అటతాళములందు కూడ కీర్తనలు కలవు. నవగ్రహకీర్తనలను వరుసగా సప్తతాళములందుచేసి - ఒకసుళాదిని నిర్మించిరి. నేటికిని సంగీతసాంప్రదాయ ప్రదర్శినియందు అచ్చయిన రెండు సుళాదులు మరికొన్ని దాసులపదములు మాత్రమే స్వరములతో మిగిలియున్నవి. ఆసుళాదులు పంచరత్నములకన్న పెద్దవి. వాటిని పాడు ధీరులే లేరు. అట్టి సుళాదులను కొన్నివేలు రచించిరి. రాగము, తాళముల పేర్లు, మాటలుమాత్రము మిగిలియున్నవి. సాహిత్యమును కలకాలము కాపాడుట ఎంతపని? ఒక పుస్తకములో వ్రాసిన పడియుండును. కాని వాటి వరమెట్లను కాపాడుట చాలకష్టము. పరంపరగా కర్ణాకర్ణిగా పాఠము చెప్పి వేదములవలె కాపాడవలయును. సాహిత్యమును, సాహుతిత్యముని అనవసరముగా ఘోషించువారి చేతులలో ఆ సుళాదులు నిర్జీవకళేబరమువలె, నాదరహితములయిన మాటలయి మిగిలియున్నవి. ఈనష్టమును ఎవ్వరూ పోగొట్టజాలరు. త్యాగయ్య కీర్తనలకు కూడ అట్టి గతి పట్టకుండ ఆంధ్రవసికులు కొంతకన్ను విప్పెదరుగాక యని నాప్రార్థన.

త్యాగరాజస్వాములవారికి శారీరము బాగుండినది. వారి కీర్తనలందు గాత్రపాటలోని గొప్పదనము బాగుగా తెలియును. దీక్షితులవారి శారీరము సహజమయినది కాదు. వారు వీణావాదనతత్వజ్ఞులు. దీక్షితులవారి కీర్తనలందు వీణ కంటెదుట నిలబెట్టినట్లుండును. వీణను చక్కగా ఎరిగినవారు కాబట్టి, ఒక్కొక్క ప్రయోగమును తూచి, ప్రతిదానిని పూసగ్రుచ్చినట్లు - ఒక నాదప్రబంధముగా తయారుచేసిరి. వీరియందు ప్రతిది యోచనచేసి పెట్టినట్లు తెలియును. త్యాగయ్యగారికివలె సహజమయిన నాదప్రవాహమునకు మారుగా శ్రేష్ఠమయిన బుద్ధిచమత్కృతులతోగూడిన ప్రబంధములు దీక్షితుల కీర్తనలు. కర్ణాటకసంగీతమునకు సూర్యచంద్రులు వీరిరువురు. ఇద్దరిదీ ప్రత్యేకమయిన శైలీవిశేషములుగల నాదసృష్టి. సంగీతవిద్యార్థి త్రిమూర్తుల కీర్తనలను సమగ్రముగా పాఠముచేయనిదే అన్నివిధములయిన పోకడలు పట్టుబడవు. అట్లే రసికులుకూడ నానారుచుల భేదములను అనుభవించ గల్గియుండవలెను.

ముత్తుస్వామి దీక్షితులవారికిని త్యాగయ్యగారికినిగల పోలికలను ఇదివరకు సూచించితిని. వారు అనేకకీర్తనలను ఒకరిని చూచి మరొకరు చేసిరా అన్నట్లు రచించిరి. 'అనంతబాలకృష్ణం' అను ఈశమనోహరికీర్తన, దినమణివంశ ఎంత పోలియున్నవి? 'గతమోహా, శ్రితపాల' - 'గురుమూర్తే, బహుకీర్తే' - ఒకేలాగున్నవి. 'కాలహరణమేలరు,' 'శ్రీ గురుగుహ తారయ మాం'- తోడిలో, దాక్షాయణీ, దాశరథీనీబుణము - ఒకేలాగున్నవి. ఇద్దరికీ,పరస్పరగౌరవ ముండినది. అయ్యగారి కల్పనలు లక్ష్యప్రధానములుగ నున్నవి; దీక్షితుల కల్పనలు లక్షణప్రధానముగ నున్నవి.

ముత్తుస్వామి దీక్షితుల సంగీతములోని ప్రత్యేకాంశము లేవి? ఇది పెద్ద ప్రశ్న. దీనికి జవాబు కూడ పెద్దది. ఆప్రశ్నకు సరియయిన సమాధానము నిచ్చుటకు ఆరితేరిన విద్వాంసులు ప్రయత్నించవలసినదే కాని నావంటి సంగీతవిద్యార్థి పూనకోరాదు. సంగీతము నభ్యసించువారికి తమ వంటి ఒక విద్యార్థి ఏమనుకొనునో ఇందులో చూడవచ్చును.

ముత్తుస్వామిదీక్షితులు వైదికశిఖామణి. వెంకటమఖి సాంప్రదాయమును తు, చలు తప్పక అనుసరించిన లక్షణకంఠుడు. ఆ సరస్వతీ వాద్యములో సమస్త రహస్యములను ఎరిగినవారాయన. దీక్షితుల శైలిఅంటే—వీణాశైలి అన్నమాట. ఇదే వీరి ప్రత్యేకతకు మూలహేతువు. వీరి ప్రత్యేకమయిన ఘనత కూడ ఇందులోనే కలదు. వీణను చక్కగా అభ్యసించి దశవిధగమకముల ప్రమాణములను, ఇతర నాదసూక్ష్మాంశములను— అందాజుగా కాక—ఇదమిత్థమని నిర్ణయించగల నిశ్చయజ్ఞానము వీరిది. వీరి కీర్తనలు పది, పదునైదు బాగ వాయించునంతలో వీణలోని మీటు వ్రేలిపనులు అన్నీ తెలిసిపోవును. మాఘమును తొమ్మిది సర్గలు చదివేసరికి కొత్తమాట ఉండదన్నట్లు దీక్షితులవారి కీర్తనలు బాగా పాడగల్గి, వాద్యములందు వాయించగలవారికి కర్ణాటక సంగీతములోని పట్లన్నియూ తెలిసిపోవును. వీణావానలో వీర అత లీనమయిపోయెడిది. వీరి పదజాలము, మధ్యమకాలపు మాటల పొందిక— వీణలోని తానప్రయోగములకు పూర్తిగా మారగొన్నవి. వీరి మాటలను పాడిననే—వినువారికి వీణానాదము చెవులకు విశదముగా తట్టును. అది వీరి గొప్పదనము.

వీణనుండి తప్పక వచ్చు ఒక గుణ మేమన్న, రాగములోని ప్రతిముక్కను దిద్దితీర్చినట్లుండును- *Perfection of the details.* భైరవిలో త్యాగయ్యగారి కొలువైయున్నాడే అన్న కీర్తనలో గాత్రము ఎంత ప్రభావముతో నున్నదో గమనింపుడు - మనకు మనసులో ఒక పెద్దకొండవలె ఆ భైరవి నిలచిపోవును. అదే దీక్షితుల 'బాలగోపాలలో' - తిన్నగా, క్రమంగా రాగంలోని ఒక్కొక్క ప్రయోగము ఏరి - తూచి, వేసినట్లుండును - ఆ రాగములోని ప్రత్యేకత అన్ని తావులందును ఎత్తి పట్టినట్లు అగపడును. కొలువైయున్నాడే ఒక *Pyramid*, బాలగోపాల - నవమణులనుంచిన ఒక పతకము.

శారీరమును చక్కగా స్వాధీనపరచుకొనని విద్యార్థికి దీక్షితులవారి కీర్తనలు చాల కష్టసాధ్యము లనిపించుట న్యాయమే. అయ్యగారి కీర్తనలందు మరొక విశేషమున్నది. ఒక కీర్తనలో రెండు మూడు ముఖ్యాంశములు ఏదో ఒకస్థాయియందు చూపెట్టియుందురు - శారీరధర్మము నెరిగినవారి కందులోని సొగసు బోధపడును. అన్నిరోజులలోనూ అన్ని స్థాయిలలో పాడుటకు వీలుండదు. పాడ నారంభించినప్పుడు నేర్పరయిన గాయకుడు తన శారీరముతో ఆనాడు ఏస్థాయిలో రాగ పాడగలడో గుర్తెరిగి పాడవలయును. అందుకే తారస్థాయి ఎక్కువలేక కొన్ని కీర్తనలు, మంద్రస్థాయి ఎక్కువలేక మరికొన్ని కీర్తనలు త్యాగయ్యగారు రచించిరి. పాడువారి కిది కామధేనువు. వీణవాయించువారి కట్టి ఇబ్బందులు లేవు. ఏరోజయినా - గొంతుచుట్టు రాకూడదుకాని - మంద్రమధ్యతారస్థాయిలందు పూర్తిగాసంచారములను వాయించుటకు ఏలాటి అభ్యంతరము నుండదు. ఆపాదమస్తకము తీసుకొన్న రాగమును గాలించి వదలవచ్చును. కాబట్టి దీక్షితుల కీర్తనలు మంద్రస్థాయినుండి తారస్థాయివరకు - చక్కని సంచారములతోగూడిన - పెద్ద ప్రబంధములు. ఒకే కీర్తనలో రాగములోని అనేక ప్రయోగములను క్రోడీకరించి - కొన్ని ఆర్షప్రయోగములను కూడ అచ్చటచ్చట ఉపయోగించిన కీర్తనలు. కొన్ని వాడుక వీడిన ప్రయోగములు, అపూర్వప్రయోగములూ కనబడును. ఇది నారికేళపాకము. గజగమనము. రాగమును విళంబకాలము కీర్తనలలో యథే

(14 వ-పేజీ చూడుడు)

కథ :

'తుది చూపు'

శ్రీ నేరెళ్ల లక్ష్మణరావు

1

"శ్యామం - శ్యామం"
సమాధానం లేదు.

"అబ్బాయి - శ్యామం."
"వస్తున్నా - నాన్నా."

ఆ వృద్ధుడు ఒక అడుగు వేసి కుమారుణ్ణి తన దగ్గరకు తీసుకున్నాడు. ఆ బాలుడు, తన యెదుట అశ్రుపూరితనయనాలతో నిలబడివున్న తండ్రిని చూచాడు. తండ్రి కుమారుని వ్యక్కులకు సమాధానం యిచ్చాడు. ఇద్దరికీ ఆ దుఃఖకారణం తెలిసినా కూడా వారి హృదయావేదానాన్ని అణచుకో వలసివచ్చింది. హృదయాంతర్గతపు హృదయాలలో చెలరేగిన భావోద్రేకాన్ని ఆపుకోలేక పోవడమే దీనికి కారణము.

పాప మా వృద్ధుడు భార్యపోయిన దగ్గరనుంచి తన యేకపుత్రుని తల్లికంటె కడు గారాబంగా పెంచుతు వచ్చేడు. బాలు డొకడే పనికందు పద హారేండ్ల బాలు డయ్యేడు. వృద్ధుని సర్వాశయాలు ఆ బాలునిమీద పెట్టుకున్నాడు. అతనికి సర్వస్వం ఆ బాలుడే. తండ్రి అంధకార హృదయానికి కాంతినిచ్చేకూర్చేడు.

తన యేకైకపుత్రుని ప్రయోజకునిగా చూడాలన్న ఆశయం తప్ప, అతని హృదయాన్ని కలత పరచేది వేరొకటి లేదు.

"ఆశయాలకడ్డు తగిలేది ఒక్క దారిద్ర్యమే"

వారి జీవనాధారం భిక్షుకవృత్తి. ఆ బాలుడు ఉదయాన్నే గ్రామంలోకి పోయి "హార్మోనియం" వాయిస్తూ కబీరు, సూరదాసు పాటలను చక్కగా పాడుతూ వుండేవాడు. సూర్యుడు పశ్చిమాన్న కృంగే సరికి వచ్చిన సంపాదనతో యిల్లు చేరుకునేవాడు.

ఈ విశాల విశ్వంలో వారి కున్నది. వారి ప్రాణి కొకటే. ఆ దారిద్ర్య జీవనం వృద్ధుని హృదయాన్ని చీల్చివేస్తూ వుండేది. ఎలాగైన సరే తన కుమారుని దారిద్ర్యజీవనం నుంచి విముక్తి చెయ్యాలని సదా బాధపడుతూ వుండేవాడు.

తన ఆశయాలను సాధించుకోలేకపోయేడు కాని దానికి తగిన సుంకం చెల్లించుకోవలసి వచ్చింది.

శ్యామానికి సంగీతమంటే యెక్కువ అభిరుచి, గాత్రంకూడా కమ్రశ్రావ్యంగా వుంటుంది. అందులో సహజంగా అందమైనవాడు. ఈ అద్భుత సమ్మేళనం అక్కడికి వచ్చిన "కలకత్తా నాటక సంఘం" వారిని బాగా ఆకర్షించింది. కొంత సంభాషణ పిమ్మట వాళ్ళకి పదిహేను రూపాయాలు యివ్వడానికి అంగీకరించారు. వృద్ధునకు దానికొక విషాద సంఘటన అడ్డు తగిలింది. శ్యామానికి ప్రపంచంలో సర్వం తన తండ్రే. అటువంటి తండ్రికి యిలా నాడు దూరం కావలసి వచ్చింది. ఆశ యింటనే వుంది. జీవితసమస్య తెన్ను ఓ దార్శనానికి. తండ్రిని దారిద్ర్యంలోంచి తప్పించవలెమే పుత్రుని విధి. అని తల చేడు. కాని దాకు యీ విషయంలో [illegible] ఓ దారి లేదు. చిన్ననాటినుంచి కన్నగారాబంతో ప్రాణం కన్న ప్రీతిగా పెంచిన తన యేకపుత్రునికి దూరం కావలసి వచ్చింది.

[illegible] శ్యామం లేని ప్రపంచం శూన్యం. విషాదంతో కృంగిన ఆ పేద హృదయానికి కొక ఆశాకిరణం సోకింది. అదేమిటి. తన కుమారుడు సంగీతంలో ప్రావీణ్యత సంపాదించి, భావిజీవితాన్ని ఆనంద దాయకంగా చేసుకుంటే తండ్రి కంతేచాలు. తండ్రి కుమారులు విరహంగా పరస్పర వియోగానికి పరితపిస్తూ ఒకరి నొకరు [illegible] వులలో నొకరు యిమిడి వున్నారు.

"కాలానికి హృదయం లేదు. పరుగెత్తుతూ వుంటుంది."

వారి పరస్పర భావాల్ని [illegible]వించింది బండి తన వంకతో...

ఆకరి పర్యాయం తండ్రి కొడుకు లేక మయ్యారు. గోరాహృదయంలో శ్యామం, శ్యామం హృదయంలో రాము ప్రతిరూపం అయ్యారు.

ఒకరు లేని ప్రపంచం మరియొకరికి శూన్యం.

"నాన్నా......"
"శ్యామం......"

ఇంక ఆలస్యానికి సమయం లేదు.

శ్యామం తండ్రి బాహువుల్లోంచి విడిపించుకొని బండిలో కూర్చున్నాడు. కూర్చున్నాడే కాని హృదయం తండ్రి మీదే వుంది.

పొగలు కక్కుకుంటూ బయల్దేరింది బండి. గోరా - శ్యామం కేసి చూస్తూ అలా నిలబడిపోయాడు. శ్యామంతో నష్టి మార్గం తప్పింది బండి.

అప్రయత్నంగా యింటి వంక మరలేడు గోరా. అప్పటి జన్మంలో తన్ని ఓ దారి చూపేవాళ్ళు లేక పోయారు. కుమారుడు లేనిది శూన్యమయ్యాడు. ఏదో తనలో తాను గొణుగుకుంటు యింటి దారి పట్టేడు గోరా. అందరు అతనిని చూసి హేళనగా నవ్వేరు. వారి పరిహాసాన్ని ఆమోదించటానికి అతనికి ఏముంది? తనలో తాను "నాయనా - శ్యామం......" అని గొణుగుకుంటూ గృహాన్ని చేరుకున్నాడు.

(2)

శ్యామం నాటక సంఘంలో చేరి యిప్పటికి నాలుగు సంవత్సరాలయింది. పూర్వంలా యిప్పుడు జీవనాధారంకోసం చేసిన శ్యామం కాడు, ఒక నటుడుగా కొంగలిపేడు. తన జీవితానికి అత్యంత వెలుగు చేకూరింది. ఐశ్వర్యం తన పూర్వస్థితిని తండ్రి త్యాగాన్ని కూడా మరపించింది. తాకట్టి స్థితికి రావటానికి పడ్డ కష్టాలను మరచేడు.

ఈ నాడు అతనికి తానే నియంత. నాలుగు సంవత్సరాలు కృషిచేసి తానొక "పాటకుడు" కొంగలిపేడు. ప్రజామోదాన్ని బడయ గలిగాడు. తన మృదుమధుర కంఠంతో ప్రేక్షకులకొకాన్ని మరపించాడు. కంఠానికి తోడు అతని అందం అతని కీర్తిని యింపు చేసింది. తానుగూడా అగ్రగణ్య నటకులలో ఒక సినిమం కున్నాడు.

అతడు మరపటికాడె ఓమ్మకదా! నాటక సంఘం సర్వం తన చెప్పుచేతల్లో వుంది. నాటక ప్రపంచం లోకిరీటంలేని రాజులాగా [illegible]గాలి అనుభవిస్తున్నాడు. ప్రతి స్థల విషయానికి కూడా అతని సహాయంలో పనిలు. నాటక విషయంలో సర్వం తన అభిప్రాయంమీదనే జరుగుతూంది.

ఆ నాటకరంగంలో శ్యామం ప్రఖ్యాత నటుడు, లీల ప్రఖ్యాతనటి. లీల, శ్యామం యొక్క ప్రతిభను చూసి అతనితో నటించాలని వేరొక కంపెనీలో నించి వచ్చేసింది. ఆమె యీ కంపెనీలోకి వచ్చినప్పుడు ఆమెను కంపెనీలో చేర్చుకోవటానికి యెవ్వరూ సమ్మతించలేదు. కొందరు, ఆమె విపరీతంగా ధనంపిండేస్తుం దన్నారు. కొందరు, ఆమె అనేక నాటక సంఘాలని నిర్మూలం చేసిందన్నారు. ఏమైతేం తనుకున్నా శ్యామం అభిప్రాయాని కెదురేది! ఆమె కంఠం అతి శ్రావ్యము గ్రహించాడు. తరువాత ఆ విషయమై వివాదమే లేదు.

ఆమెను చేర్చుకోవటంలో శ్యామం అభిప్రాయం యేమిటో తెలియదు. లీల అందకత్తె ఆమె వంకీలజుట్టు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేసింది. ఆమె కంఠం పెద్దది. వాటిలో ఒక వింతమైన క్రౌర్యం కనిపించేది. ఆమె దుస్తులు కూడా విడనుకున్యాంగానే వున్నాయి. ఆమె కున్న ఆస్తి అంతా ఒక చిన్నతోలు పెట్టె, దానిలో పది పాదరు సరంజామామాత్రం వుంది. శ్యామం ఆమె అందాన్ని చూసో, లేక కంఠమాధుర్యం చేతనో గాని ఆమెను యెక్కువగా ప్రేమించేవాడు.

శ్యామం లీలలనటనం చూచి ఆనందించటానికి అనేకమంది సంపన్నులు గుంపులుగా వచ్చేవారు. ఎక్కడ చూచినా వీరిద్దరి పేర్లు మారుమ్రోగుతూవుం డేది.

కొంతకాలానికి వారికీర్తిచంద్రికలతో పాటు వారి జీవితగాథలు నూపద ప్రాకడం ప్రారంభించేయి. లీల పూర్వపు విరోధులు, వీటిని ఆధారంగా చేసుకొని యింకా యెక్కువ దుష్ప్రచారం చెయ్యడం మొదలు పెట్టారు.

నెమ్మదిగా నెమ్మదిగా నాటకంలోని భార్య జీవితంలోని భార్యగా మారింది. వారు నటించిన దమయంతి, శకుంతలలు శ్యామ్ జీవితంలో మహేంద్రజాల మహత్తును తెచ్చేయి. అతని ప్రేమ దినదినం దృఢపడుతూంది. ఆ ప్రేమ పిచ్చిలోకి మారే స్థితికూడా వచ్చింది. ఆట్టి నిస్సహాయస్థితిలో కనుపించేది - ఒక్కటే ; అది లీల. లీల సౌందర్యానికి తన జీవితాన్ని బలిచేయడానికికూడా స్థిరపడ్డాడు. ఆమె 'అభిసారిక' పాత్ర ధరించినప్పుడుగాని, తన పూర్వమిత్రులను కలుసుకోనటకు పోయినప్పుడుగాని శ్యామం ఆమెను మూసేస్తూవుండేవాడు. ఆమె ఆనుదిరిగి కోపంతో విసుగు ఒదినప్పుడు ప్రేమభాష్పాలతో ఆమె పాదాలని తడుపుతూ వుండేవాడు. లీలని తన అనుకూలంగా మరల్చమని సదా భగవంతుని ప్రార్థిస్తూవుండేవాడు. సుఖాన్ని మరచుటనికి సారాను సేవించేవాడు. ఈ విద్యను ప్రేమతో నేర్పినది లీలయే. ప్రేమోన్మాదం నకుమ సారా యి వ్యామోహం నకుమ ద్యమం మతిభ్రమణం చెందుతూ వుండేవాడు. ఇట్టి మతిభ్రమణం నాటక సినంత రంగాల్లో వచ్చి నాటకాన్ని రసాభాస చేస్తూవుండేది.

3

పట్టణానికి పశ్చిమ దిక్కున కొన్ని పూరి గుడిసెలుండేవి. అందు నివసించేవారు భిక్షుకులు. ప్రపంచంవారిని విసర్జించింది కాని భగవంతుడికి వారే ఆప్తులు. వారి దుస్థితి చూస్తూ వుంటే '[illegible]' మహాకవి వ్రాసిన '[illegible]' జ్ఞప్తికి వస్తూంది. వారిస్థితిని చూస్తూవుంటే వేదాంతాను భవం కలగక తప్పదు. ఉదయాన్నే గ్రామంలోకి పోయి సూర్యాస్తమయ వేళకి యిల్లు చేరుకుంటారు. వారి జీవితాలు అల్లాగే నడుస్తూ వుంటాయి. అన్యాయం, లోభం, అసూయ మొదలైన గుణములు వారిని సమీపించటానికి వెరుస్తాయి.

వారి సుఖదుఃఖాలే వారి జీవిత ప్రతిబింబాలు. సూర్యచంద్రులు నివసించే వారి గృహాలు భగవంతుడు నేర్పి వేస్తాడు. అదే వారి జీవిత పరమార్థం. అటువంటి గృహాలలో ఒకటి. తానే స్వయంగా దాన్ని తన [illegible]ంచిన [illegible] కట్టించి దానికి "[illegible]" అని పేరు పెట్టాడు. శ్యామానికి వినాశనంచేసి, ప్రతి భక్తులు ప్రత్యేకంగా [illegible] గదులు ఏర్పాటు అనుకుంటూవుండేవాడు. అతని కంఠానికి కట్టినట్లు శ్యామం అనుపిస్తూవుండేవాడు. కొన్ని సమయాలలో 'అసావేరి' రాగం ఆలాపిస్తున్నట్లు, [illegible] "హిందోళ" రాగం పాడుతూవున్నట్లు శ్యామం, అతని స్వప్నాలకి వస్తూవుండేవాడు. కొన్ని సమయాలలో 'భైరవి' రాగం తన శ్యామం దక్కడే పాడలేడని తనలో తాను మురిసి పోతూవుండేవాడు. అటువంటి సమయాలలో అప్రయత్నంగా "నాయనా - శ్యామం, అంటూ పలవరిస్తూ వుంటాడు [illegible] "శ్యామ్ - యిక్కడ లేదు నా శ్యామం - కలకత్తా!" అంటూ ఒక నిట్టూర్పు విడిచేవాడు.

శ్యామం నాటకంలో చేరిన రెండు మాసాలు నెలలుమాత్రం 30 రూపాయలు పంపేవాడు. తరువాత మరిలేదు. ఒక పర్యాయం రాజు వేషంలో వున్న తన ఫోటోను పంపేడు. ఆ ఫోటోను. చూచుకుంటూ గోరా తన హృదయపరితాపాన్ని అణచుకుంటూ వుండేవాడు.

అనేక సార్లు శ్యామాన్ని చూడటానికి కలకత్తా వెళ్లాలనుకున్నాడు. ఏనుగు రాజువేషంలో వున్న కుమారుని చూచి నరల సిరాక చంద - "వెళ్లరాదు - అతడు రాజు - నేను భిక్షుకుణ్ణి" అనుకుంటూ వుండేవాడు. శ్యామంతండ్రికి చింకిబట్టల బికారి యని తెలుస్తే అతని స్నేహితులేమనుకుంటారు? వెంటనే - "తాను కలకత్తాకు వెళ్లితే కుమారుడు తన పేదరికము గౌరవం మాపుతాడో" అని బిగులు మనసాగు డేవాడు. వెంటనే తన తెలివితక్కువకు తనలో నవ్వుకుంటూ "శ్యామం - నా కొడుకా!" అని ఆశ్చర్యపడుతూవుండేవాడు.

శ్యామం తండ్రిని విడిచి యిప్పటికి అయిదు సంవత్సరా లవుతుంది. అప్పుడప్పుడు తన ఫోటోలను కొంత డబ్బును పంపేవాడు. ప్రస్తుతం సంవత్సరంనుంచి వినానం పరిహించాడు. కొడుకు దగ్గరనుండి ప్రత్యుత్తరాలు లేకపోవడం చేత తండ్రి నిరాశ చెందాడు. కొడుకు గురించి పరిపరివిధాల భ్రమపడుతూ వుండేవాడు. ఇంక నిరీక్షించడం యుక్తం కాదని నాటకసంఘంలో ఒక అధికారికి ప్రత్యుత్తరం వ్రాసేడు. సమాధానం లేదు. గోరాకి యేమీ తోచలేదు. నిద్రాహారాలు అసలే లేవు. చివరికి కలకత్తా ప్రయాణం నిశ్చయించాడు.

చిన్నతనంలో శ్యామంతోపాటు [illegible] - చిన డబ్బు దాపతు కొంచెం వుంది. [illegible] వృత్తికి యిష్టంలేకపోయినా ఖర్చుచేయవలసిన సమయం వచ్చింది - తప్పదు. కొంచెం తినుబండారాలను సమకూర్చుకున్నాడు. అంతే ప్రయాణం.

కలకత్తానగురించి గోరా కేమీ తెలియదు. ఆకాశాన్ని అంటుతూవున్న ఆ మేడలు, విధి విరామం లేక విహరిస్తున్న కార్లు, నేలకొలది జట్కీళ్ల "గుర్రా," మోటర్లు, ట్రాంకార్లు సందడిలో గోరాకి కాళ్లు వణుకుతున్నాయి: హృదయంలో హృదయం లేదు. నాగరికత చెందిన పట్టపు మోతిలో కొడుకుని కలుసుకునే ఆశ అంతరించింది. దానికి తోడు [illegible] అతన్ని మరింత కలతపరచింది. అనేకమందిని విచారించేడు, ఆ మహాపట్టణంలో [illegible] జాడ చెప్పేవారే లేకపోయేరు. అలా నాలుగు రోజులు నిద్రాహారాలు లేక పట్టణాన్ని గాలించాడు.

నాల్గవరోజున ఒక గుడియోద్దరున అక్కడ నిలబడివున్న పెద్దమనిషిని అడిగాడు...

"ఆ కనిపించేదే..." అన్నాడు [illegible] భవనంవంక చూపుతూ. గోరా [illegible] కొంత శాంతి కలిగింది. అతడు ఆ భవనాన్ని చేరే లోపల ఒక కారు వేగంతో అతనిని దాటిపోయింది. దానిని అంతగా గమనించలేదు గోరా. గేటుదగ్గర పారాకాస్తూవున్న [illegible] తుని తన కొడుకువిషయం అడిగాడు.

"ఆ...యిదే.. శ్యామ్‌జీ ప్రఖ్యాత [illegible] భవనం" అని సమాధానం యిచ్చేడు.

"ఉన్నారా లోపల?"
"ఎవరు కావాలి - నువ్వు?"
"నేనా - శ్యామ్ తండ్రిని"
"అట్టే - లేరు."
"ఎక్కడికి [illegible]...!"
"ఇప్పుడే మోటారులో బయిటకు వెళ్లారు. అక్కడ రేపు నాటకం వుంది."


"ఆ! ఆ!..."అంటూ గోరా [illegible] నీరయిపోయాడు. నడుమనే నేలమీద పడు గత్తాడు. తానిలా గుమ్మంబయిటా కాలుపెట్టే సరికి [illegible] శ్యామంతో కదలిపోతూంది.

ఎలుగెత్తి పిలిచాడు - ఏం లాభం? నిరాశ చెందిన హృదయంతో నిలువునా నీరైపోయాడు, గోరా. భగవంతుడు నిర్దయుడు.

4

నాటకసంఘం మళ్లా కలకత్తా చేరుకుంది. కాని వారిలో నారికి వైమనస్యాలు పెరుగు

(17 వ పేజీ చూడుము)



విశాఖపట్టణం కలెక్టరు జె. పి. యల్ షినాయ్‌గారితో గవర్నరు హెచ్. యం. ఐ. యస్. ఢిల్లీ, నౌకను సందర్శించిన దృశ్యం.



అరకు - లోయ
భావనగర్

మద్రాసు గవ

★


భావ
రాజా
విశాఖ
పర్యట



మిసెస్ షినాయ్‌గారి ఆధ్వర్యమున జరిగిన "గిల్డు ఆఫ్ సర్వీసెస్"వారి విందులో భావనగర్ మహారాణి-గవర్నరు సతీమణి.




"గిల్డు ఆఫ్ సర్వీసెస్"వారి "స్టాల్సు"ను అవలోకిస్తున్న మహారాణివెంట గిల్డు అధ్యక్షురాలైన డిస్ట్రిక్టు జడ్జి షెరీఫుద్దీన్‌గారున్నారు.




జలపాతానికి కొద్ది ఎగువను, మాచ్‌ఖండ్ నది.



మహారాజు, మహారాణి పట్టపాడుఅడవిలో వేటకు బయ



లో, ఉ నా,
మహారాణీ



నౌకాధికారులవద్దనుంచి గవర్నరు వీడ్కోలు.

ర్నర

నగర్
గారి,
జిల్లా
నము




మహారాణితో శ్రీమతి షెనాయ్‌గారు.



మహారాణి, శ్రీ షెరీఫుద్దీన్, శ్రీమతి షెనాయిగారులు స్టాలును చూస్తున్న దృశ్యం.



బుదేరినప్పుడు, రాణీగారు మంచెపై కెక్కుతున్న దృశ్యం.



మహారాజా, మహారాణీగారలు, మాచ్‌ఖండ్‌వద్ద జలపాతాన్ని చూడటానికి తెప్పపై వెళ్తున్న దృశ్యం.



'బంగారు పిట్ట'

ఆధారం: శ్రీమతి శోభనాదేవి వ్రాసిన "The Golden Parrot"

అనుకరణ: శ్రీ ఓగేటి శివరామకృష్ణ

అనగనగా అనేక రోజుల క్రితం ఒక దేశంలో ఒక రాజు ఏడుగురు కుమారులతో రాజ్యం పరిపాలిస్తూ ఉండేవాడు. ఆ రాజునకు పక్షులంటే అతి ప్రేమ. అందువల్ల వాటి నెంతో ఓపికతో పెంచేవాడు. అతడివద్ద ప్రపంచంలో యుండే అన్ని రకాల పక్షులూ యుండేవి.

ఒక దినం, పక్షుల సంగీతం వింటూ, అతడొక చిన్న కునుకు తీశాడు. అందులో చిన్న కల వచ్చింది. ఒక ఆకారము అతనిముందునకు వచ్చి యీ విధంగా చెప్పింది: "ఓ రాజా! నువ్వు పాడగల, నాట్యం చేయగల మంచి పక్షులను చాల మట్టుకు సంపాదించావు. కాని వాటిలో యేదీ ఫైరీ దేవతవద్దనున్న బంగారు పిట్టకు సరి పోల్చతగదు. నువ్వు ఆ పక్షిని సంపాదించుకొన్నట్లయితే నీ కింకో పక్షి కోసం తాపత్రయపడ నవసరం ఉండదు."

మరునాటి ప్రొద్దుట రాజు తన ప్రక్క మీదనుంచి తొందరగా లేచాడు. తన ఏడుగురు కుమారులనూ పిలిచి వారితో 'అబ్బాయిలూ! నేను పక్షుల యందు చూపించుతున్న శ్రద్ధ, ప్రేమా మీకందరికూ తెలిసినదే. నే నన్ని రకాల పక్షులనూ సంపాదించా. కాని అవి యేవీ బంగారు పిట్టకు సరిపోలవట. దానిని ఫైరీస్ కాపలా కాస్తున్నాయట ఫైరీస్ దీవుల్లో. మీలో ఎవరయినా, నాకు దాన్ని తెచ్చి యివ్వగలరా? ఆ తెచ్చి యిచ్చినవారికి, నా తదనంతరం గూడా ఏలుకొనేటట్లుగా అర్ధ రాజ్యం యివ్వడానికిగూడా సందేహ పడను. పెద్ద, చిన్న తారతమ్యత లేమీ దీని విషయంలో ఆలోచించను.'

ఇది విని ఆరుగురు కుమారులు, తమ కత్తులు సరిచేసుకొని, వెంటనే బంగారు పిట్టను తీసుకొని రావడానికి సిద్ధపడినట్లుగా కనపడ్డారు. బయలుదేరేటందు... అందరికన్న చిన్నవానితో యీలాగ చెప్పారు: "బంగారు పిట్టను తీసుకొని రావడానికి మేము వెడుతున్న సంగతి నీకు తెల్సునుగా! మా ప్రయత్నంలో కృతార్థుల మవుతామో, పరాజయము నొందుతామో యెవరికి తెలుసు. అది సంపాదించటంలో అనేక కష్టా లున్నాయి. ఎదుర్కొనవలసిన సంగతు లనేక మున్నాయి. అందువల్ల, మేం అపాయంలో ఉన్న సంగతి నువ్వు గ్రహించటం కోసం, ఒక పాత్రలో పాలు పోసి పోతున్నాం. మేం ఏదయినా ఆపదలో ఉన్నట్లయితే పాలు ఎఱ్ఱబడతాయ్... లేకపోతే పాలు యథా ప్రకారంగా ఉంటాయ్. పాల ఆకారాన్ని చూచి నువ్వు వచ్చి మమ్మల్ని రక్షించటానికి సంసిద్ధుడవై యుండు."

ఆ మాటలతో, ఆ అన్నదమ్ములంతా బంగారు పిట్ట తెచ్చుకొని రావడానికని బయలుదేరారు. చీకటి పడేదాకా వారు ప్రయాణం చేశారు. కాని చీకటి పడి... మార్గం తెలియక పోవటం వల్ల, ఒక సత్రములో రాత్రి గడప నిశ్చయించారు.

రాజులు నిద్రపోయిన తరువాత, వారి గదిలోనికి దొంగలు ప్రవేశించి దొరికిన వస్తువు లన్నీ పుచ్చుకొని, రాజుల గుఱ్ఱములమీదనే పలాయన మయారు.

మరునాడు ప్రొద్దుట రాజులా రాత్రి తాము దొంగలబారి పడినట్లు తెలుసుకొన్నారు.

అందువల్ల వెళ్ళి సత్రపు అధికారితో యీ సంగతి చెప్పారు. కాని సత్రపు అధికారి వారిని... నీచపు మాటలనసాగాడు.

' రాజులతో సత్రపు అధికారి యీ విధంగా అన్నాడు: "బాగుంది. మీ స్నేహితు లేరీ? ముందుగా మీ జవ్వాళీ అంతా వారిచేత పంపించివేసి, యిప్పుడు నాతో ఫిర్యాదు చేస్తా రేమండీ? ముందు నా అద్దె యిచ్చి ముందుకు కదలండి. అద్దె యివ్వలేనట్లయితే... దానికి సరిపోయే పని చేసి... వెళ్ళండి."

మొదటి దానికంటె గత్యంతరము లేకపోవటంవల్ల సత్రపు అధికారికి నౌకరీచేయ నారంభించారు.

ఆ సమయంలోనే చిన్న యువరాజు పాలు పరీక్షించి, ఎఱ్ఱబడ్డ విషయం గమనించాడు. వెంటనే... వారిని వెతుకుదామనే యుద్దేశంతోనూ, రాజునకు బంగారుపిట్ట సంపాదించి తెచ్చి గౌరవం పొందుదామనే యుద్దేశంతోనూ బయలుదేరాడు.

ఒక ప్రదేశమును వదలి మరియొక ప్రదేశమునకు వెడుతూ... ఒక ముని శ్వరునిఆశ్రమంవద్దకు ఆ యువకుడు వచ్చాడు. ఆ పరిసరము లన్నీ నిశ్శబ్దముగా ఉన్నాయి. ఆ మునీశ్వరుడు పోతపోసిన విగ్రహము మాదిరిగా కూర్చుని తపస్సు చేసుకొంటున్నాడు.

యువరాజు ఆ పరిసరాలు శుభ్రపరచి, మునీశ్వరుని చూపులకోసం యెదురు చూస్తున్నాడు. కాని మునీశ్వరుడు కండ్లు మూసుకొని గాఢతపస్సులో ఉన్నాడు. ఈలా కాలం దొర్లిపోతోంది.

ఒక దినం మునీశ్వరుడు కండ్లు తెరచి పరిసరములు, యువరాజుల వయిపు చూచాడు. యువరాజు చేసిన పనికి కృతజ్ఞతగా, ఏమయినా కోరిక కోరుకో వలసిందని మునీశ్వరుడు చెప్పాడు.

యువరాజు 'నాకు బంగారుపిట్ట కావాలి; అది మా తండ్రి కోరాడు' అని చెప్పాడు.

'ఇంకో దాన్ని దేనినయినా అడుగు; ఆ బంగారుపిట్ట మాత్రం లభ్యంగాదు' అన్నాడు మునీశ్వరుడు.

కాని యువరాజు తిరిగి 'నాకు యింకో కోరిక మీరు నెరవేర్చ నవసరం లేదు. ఈ బంగారుపిట్ట యివ్వటంగాని—నే నేమీ కోరకండా యుండటంగాని జరగాలి' అన్నాడు.

తర్వాత ఆ మునీశ్వరుడు వానితో యీ విధంగా చెప్పాడు! "నన్ను, నా హృదయాన్ని ఒక పిచ్చి పనిమీదకు పంపించావు. దానివల్ల యెట్టి నష్టము లొచ్చుతాయో నీకు తెలియదు. ఆ బాధ వల్ల జీవితం నోళ్ళోవ పలసిన అవసరంకూడా వస్తుంది.

ఇంకా రాజు తన మనస్సును మార్చుకొనలేదు. అతడీలా గన్నాడు: "ఏమొచ్చినా సరే. అవన్నీ భరించడానికి నే సిద్ధంగానే ఉన్నా.

'ఓ పిచ్చి పిల్లాడా' ముదుసలి మహర్షి అనసాగాడు: 'బంగారు పిట్ట... బంగారు పిట్ట అని పలవరించుతున్నావుగాని వచ్చే కష్టముల సంగతి నీ వేమీ ఆలోచించటం లేదు. సరే అసలు సంగతి విను! ఇక్కడ కొద్ది దూరంలో ఒక సరస్సు ఉంది. ఆ సరస్సులో స్నానం చేయుటకు ప్రొద్దుట ఫైరీస్ (దేవతా సంబంధమైన వివి) వస్తాయ్. వారు స్నానం చేయబోయే ముందు, తమ రెక్కలు తీసి, గట్టుమీద పెట్టి మరీ నీటిలోకి దిగుతారు. ఆ రెక్కల జత నొకటి సంపాదించి, రహస్యంగా ఉంచి, వారు గాలిలో ప్రయాణం సాగించే సమయం, వారికికనపడకుండా దూరంగా రెక్కల సహాయంతో వాళ్లను అనుసరించు. మధ్యాహ్న సమయంలో వారు నిలరపోతారు. అప్పుడు నీ అదృష్టం కలసి వస్తుంది. ఫైరీసురాణి ఉన్న గది లోని ఆ పక్షిని సంపాదించుకొని ఎంత త్వరితంగా రాగలవో, అంత త్వరితగతిని గాలిలో యెగిరి రానే యిదివరకు చెప్పినట్లు నీ జీవితం నీ చేతుల్లో ఉన్నదన్న సంగతిమాత్రం మరచిపోకు."

యువరాజు తనకు సహాయం చేసినందుకు మునీశ్వరునికి ధన్యవందనా లర్పించాడు. మునీశ్వరుడు చెప్పినట్లుగా చివచెట్టు చాటునకు (ఫైరీస్ వచ్చి స్నానం చేసేచోట ఒక వృక్షముంది) పోయి, దాగి కూర్చున్నాడు. ఏమని చెప్పను?... కొలది కాలంలో వందలకొలది ఫైరీస్... వచ్చి, తమ రెక్కలు నక్కడ విప్పి... నదిలో స్నానం చేయసాగారు. రాజకుమారుడిది గమనించుతున్నాడు... రహస్యంగా ఎవరూ చూడకుండా ఒక జత రెక్కలను తీసుకొని చెట్టుచాటునకు వెళ్లి ముందుజరుగు కార్యాన్ని ఆలోచింపసాగాడు.

అన్ని ఫైరీస్ స్నానము చేయుట అయిపోయిన తరువాత, తిరిగి తమ రెక్కలను తగుల్చుకొని... గగనానికి ఎగరసాగాయి. వీరికి కనపడని దూరంలో రాజకుమారుడూ రెక్కలతో ఎగురుతూ వీరి ననుసరిస్తున్నాడు.

ఈ సమయంలో, రాజకుమారుడు తొడుక్కొన్న రెక్కల ఫైరీ, నీటిలోనుంచి బయటకు వచ్చి తన రెక్కలకోసం అంతటా వెతికింది.

కొంతకాలం వెతకి వెతకి మునీశ్వరుడి ఆశ్రమం దగ్గరకు వచ్చింది. తపస్సు చేసుకొంటున్న మునీశ్వరుడు దానికి నాగరికం... ఆ మునీశ్వరుడు సంగతి గ్రహించి యీలా గన్నాడు:

"ప్రియమైనదానా! నన్ను దర్శించ నుచేస్తావా? నేను పవిత్రమైన మునీశ్వరుడ నన్న సంగతి నీకు తెలియదూ? నాకండ్లల్లో నిప్పు లున్నాయి. తీక్ష్ణ దృష్టులతో చూస్తే యేమవుతుందో తెలుసా?"

వెంటనే ఫైరీ మునీశ్వరుని కాళ్లమీద పడి, తన తప్పునకు క్షమాపణ కోరసాగింది... తన రెక్కల వృత్తాంతము చెప్పవలసినదని ప్రార్థించింది.

ఆమె రెక్కలు తీసుకొని వెళ్ళిన దెవరో మునీశ్వరునకు తెలిసియుండి, బంగారు పిట్ట తను చేతుల కొచ్చిన తరువాత ఆ రెక్కలు ఉపయోగించటానికి లేకనే యుద్దేశంతో ఆమెను తనతో గూడా సరస్సువద్దకు తీసుకొని వెళ్ళి, అన్ని ప్రాంతాలూ వెతుకుతున్నట్లు నటించసాగాడు... మునీశ్వరుడు వెతుకుతున్న సమయంలో ఫైరీకూడా ఆ సరస్సు ప్రాంతములందు వెతకసాగింది.

రోజులు గడిచిపోయి... మునీశ్వరుడు యెవరికోసమో యెదురు చూస్తున్నాడు ప్రతినిముషమూను. ఫైరీ వంక చూపు తిరిగి అతడీలాగన్నాడు: "నువ్విక్కడ కొద్దికాలం విశ్రాంతి తీసుకొంటూ కూర్చోగలవా? నా కొరకు యెవరో అతిథి వస్తారన్న సంగతి నాకు జ్ఞాపకం యిప్పుడు వచ్చింది. అతనితో...అతి త్వరితంలో యిక్కడకు వస్తాం. అతడొచ్చిన తరువాత యిరువురం కలసి నీ రెక్కలను వెతకడానికి పనిచేయవచ్చు".

యువరాజే ఆ అతిథి. యువరాజు, మునీశ్వరుడు చెప్పిన విధంగా అన్ని పనులూ చేశాడు. బంగారు పిట్ట సం

సాధించటంలో కృతార్థుడయ్యాడు. వెంటనే మునీశ్వరుని చేరాడు. మునీశ్వరుడు అతనితో, యీలా చెప్పాడు: 'మంచి పని చేశావ్ పిల్లాడా! నాతో యిప్పుడు సగస్సునగ్గరకు రా. కాని... నీతో ఉన్న యీ రెక్కలను యేదయినా కన్నంలో దాచి రా.'

మునీశ్వరుడు చెప్పినట్లుగా యువరాజు చేయడానికి బయలుదేరి, ఒక చెట్టు తొర్రలో పెట్టి... రెక్కల కొరకు వెతుకుతున్న ఫైరీని అక్కడ చూచాడు...

చిట్ట చివరకు యువరాజు సహాయంతో ఒక చెట్టు తొర్రలో... ఏదో...తళుక్కు మని మెరిసింది. ఫైరీ వాటిని చూసి సంతోషంతో నవ్వుతూ—"ఇవిగో నా రెక్కలు! ఇవిగో నా రెక్కలు' అంది.

యువరాజు, వాటిని తీసి ఫైరీ చేతుల కిచ్చాడు.

ఇదివరకు ఫైరీలో దాగున్న అనుమానములన్నీ ఎక్కడివక్కడికి పటాపంచలయ్యాయి. ఏదో మృగం వల్ల యీ రెక్కలు ఆ తొర్రలోనికి తీసుకొని వెళ్లబడియుంటా యనుకొంది.

రా... చేసి. పెట్టిన పనికి కృతజ్ఞతతో ఒక బంగారు పిల్లన గ్రోవి బహుమతిగా యిచ్చుతూ "మీ కేమయినా కష్ట మొచ్చినప్పుడు—ఒక్కర్ధరాత్రి మాత్ర మే—యీ పిల్లనగ్రోవిని ఊదండి...నే వస్తా...అర్ధ రాత్రి గంట మాత్ర మే, మరచి పోకండి!" అని చెప్పుతూ రెక్కలు తొడుగుకొని అంతర్ధానమయింది.

తరువాత మునీశ్వరునివద్దనుంచి సెలవు పుచ్చుకొని, బంగారు పిట్టతో, తన అన్నలను వెతుకుటకు బయలుదేరాడు.

కొంత దూరము ప్రయాణము చేసిన తరువాత...తన అన్నలు చాకిరీ చేయుచున్న సత్రముముందు ఆగాడు. సత్రపు అధికారివద్దకు వెళ్లి సంగతి తెల్సుకొని యివ్వవలసిన ధన మిచ్చి, తన అన్నలను విడిపించాడు. ఆ అన్నలు నిజసంగతి తెలుసుకొనలేక, తమ చాకిరి బాకీడబ్బునకు సరిపోయిన దవుటచేత తమను విడుదలచేసా రనుకొన్నారు.

ఆరుగురు సోదరులు తమ దేశమునకు ప్రయాణ మవబోతూంటే—తమ చిన్నదమ్ముని కలుసుకొన్నారు. అతని చేతులో నున్న బంగారు పిట్టను చూచారు. తాము పరాజయము పొందడము, తమ తమ్ముడు బంగారపు పిట్ట సంపాదించటమూ వారికి అనుమానము కల్గించిన ట్లయింది. ఒక వేళ...బంగారపు పిట్టతో అతడు యింటికి వెళ్లినట్లయితే, 'సగము రాజ్యమున కత డధికారి అగు'నన్న సంగతి వారికి తెలుసును.

అందువల్ల అతని చంపివేసి పిట్టను తమ హస్తగతం చేసుకొందామనీ, అర్ధరాజ్యం సంపాదించుకొని పంచుకొందామనీ వారు అనుకొన్నారు.

వారు ఈ విధంగా ఆలోచన జరిపిన తరువాత ఒక నూతివొడ్డున వారు విశ్రాంతి తీసుకొనుటకు ఆగవలసి వచ్చింది. అందులో ఒకరు 'దాహము దాహ' మని దాహము కావలసి వచ్చినట్లుగా నటించుతూంటే అంతా చిన్న రాజును ఆ పనికై నియోగించారు. నీరు ముంచుదామని అతడు తలను లోనికి పెట్టిన సమయంలో, నీటిలోనికి అతడిని త్రోసి, బంగారుపిట్టతో రాజ్యముకు వయిపునకు బయలుదేరారు సంతోషంతో—మిగిలిన ఆరుగురు.

ఆ విధంగా చిన్న యువరాజు నీటిలో పడ్డం సంభవించింది. అతడు బయటికు రావలెనంటే, ఫైరీ సహాయం కావలెనంటే యింకా చీకటి పడాలి... కొన్ని గంటల వ్యవధి కావాలి. కావలసిన అర్ధరాత్రి గంట వచ్చింది... తన వద్దనే ఉన్న బంగారపు పిల్లన గ్రోవి నతడు ఊదాడు... ఏమని చెప్పను?

అతని స్నేహితురాలు ఫైరీ ప్రత్యక్షం, రెక్కలతో ఆకాశాన యెగురుతూ! రాజును ఆమె చూచి బయటకు తీసి, తన రెక్కల మీద కూర్చున బెట్టుకొని—త్వరితగతిని యువ రాజును తండ్రి రాజ్యమునకు తీసుకొని పోయి... రాజూ, రాణీ తమ ఉద్యానవనమునందు విహరించుచున్నచోట వదిలింది.

రాజు కుమారుని ఆదరముతో చూచి ఎంతో గౌరవించాడు. బంగారు పిట్ట తీసుకొని వచ్చుటలో తన కుమారుడు కృతార్థుడయినాడని విని ఎంతో సంతోషించాడు. యువరాజు 'బంగారు పిట్ట' అన్నలు తెచ్చుతున్నారని ఊరడించాడు.

తరువాత, ఆరుగురు సోదరులూ, బంగారు పిట్టతో రాజు ముందు ప్రత్యక్షమయి రాజ్యమును తమకు పంచమన్నారు.

తండ్రి, వాగ్దాన ప్రకారం తమకు వాటా పంచుతాడనీ, తన అన్నదమ్ములలో-ఏడవవాడు బంగారు పిట్ట సంపాదించినా, అతడు చని పోవుట వల్ల రాజ్యము తమకు వచ్చునన్న సంగతి వారికి తెలియును. కాని కథ అడ్డం తిరిగి యువరాజు, ఇక్కడ వారి కాశ్చర్యం కల్గిస్తూ యుంటే యెల్లాగ?

యువరాజు, వృత్తాంతమంతా సవిస్తరంగా తండ్రితో చెప్పాడు. రాజు నిజం తెలుసుకొని ఆరుగురు కుమారులనూ రాజ్యమునుంచి తరిమి, అనుకొన్న ప్రకారం తన చివర కుమారుకు రాజ్యభాగం యిచ్చి, మరింత ప్రేమతో చూడసాగాడు.

పిల్లల కథ:

చిట్టి వరదం

శ్రీ కృష్ణమూర్తి పాత్రనాయక్

చిట్టివరదం చాల జాలిగుండె కల వాడు. ఎనిమిదేళ్ల వయస్సే అయినా ఎవరి కష్టమైనా చూస్తే, కరిగి పోతాడు. వాళ్లను ఆ కష్టంలో నుంచి గట్టెక్కించడానికి తహతహ పడతాడు. తనకు తోచిన, చేతనైన సహాయం చేయ బూనుతాడుకూడా.

ఒకనాడు వర్షం పడుతూవుంది. చలి వేస్తూవుంది. మల్లన్న అనే ఒక అడుక్కునే పిల్లాడు వరదం ఇంటి ఎదట నిలుచుని— "బాబూ! ఆకలేస్తోంది, తినడానికి ఏదైనా ఇవ్వరా?" అని దీనంగా అన్నాడు.

వరదం హృదయం నీరైపోయింది. ఆ అబ్బాయిని పిలిచి అరుగు మీద కూర్చో మన్నాడు.

అంతలో—"ఒరేయ్, వరదం, రా వేగం!" కేక వేసింది వాళ్ల అమ్మ, వంటింటి నుంచి

"వస్తూన్నాను, ఉండవే!" సమాధాన మిచ్చాడు వరదం.

"ఏమిటి చేస్తూన్నావురా? పరుగెత్తుకొని రా, కాఫీ చల్లారి పోతూన్నది."

"ఆఁ, ఆఁ, ఇదిగో వచ్చేశాను!" బయట మల్లన్నతో మాట్లాడుతూ వున్న వరదం వెళ్లి, అన్నాడు.

"ఈ రెండు పెసరట్లు తిని, ఈ కాఫీ తాగేయ్!" అంది వాళ్ల అమ్మ.

గ్లాసులో వున్న కాఫీని, గిన్నెలో

(17 వ పేజీ చూడుడు)

బాలగేయాలు:

పాపాయి పుట్టింది

శ్రీ వేడపాటి రామారావు

పాపాయి పుట్టింది! ముద్దు పాపాయి!
చిరునవ్వు లొలికించు చిన్న పాపాయి!
మురిపమ్ము లొలికించు ముద్దు పాపాయి!

* * *

జననమ్మునమ్మయిన కనకంపు పాప.
సిరులతో మునిగించు చిరుశంపు పాప.
పంటలను పండించు పసిడంటి పాప.

* * *

పాప పుట్టిన యేట, ఎన్నెన్నొ పంటలు.
ఏటేట పండిన పంటలకు రెట్టైనొన్న!
పండి రైతుల కడుపులు నిండించినాయి.

* * *

ముత్యాలు పొలములో ముత్యాలపంట,
బంగారి పొలములో బంగారు పంట,
రామయ్య పొలములో రతనాల పంట,
వడ్డాది పొలములో వజ్రాల పంట,
ఐతన్న పొలములో వైడూర్యరాసి,
కన్నయ్య పొలములో కెంపుల్ల పంట,
పండించి మా కళ్లు నిండించినాడు.

* * *

ఏ యింట చూసినా తులతూగు లక్ష్మి,
ఏ ముఖము చూసినా ఐశ్వర్య లక్ష్మి,
వాకిళ్లు చూడగా రతనంపు రాసులు,
కనుపించె నాయేడు, మా కళ్లయెదుట.
ఐశ్వర్య లక్ష్మి! ఆనందలక్ష్మి!

* * *

అందుకే మే మంత,
ఏటేట, పాపాయి,
పుట్టిన్న రోజులు,
పట్టింపుగా చేసి,
సంతసిస్తాము.

* * *

అట్టి మా పాపాయి ఆటపాటలతోను
అందరి నోటను ఆహాహా! యనునట్లు
వెయ్యేళ్లు వర్ధిల్లి, మ మ్మేలుగాక!

ముత్తుస్వామిదీక్షితులు


(౪ వ పేజీ తరువాయి)

గా పెంచియుందురు, వినువారికి చాలగౌరవ మున (బరువయిన) పాటగా తోచును. అది విడుగభోజనము. చెవిలోని ఆకలిని బాపగా పెంచి పెద్దపాటను వినుటకు బుద్ధిని, మనస్సును ప్రేరేపించినతరువాతనే దీక్షితుల కీర్తనలను విన వలయును. తేలికపాటలు చాల అరుదు - లేవన వచ్చును. వివిధభక్ష్యములతో నోరు కట్టినట్లు - ఆ కీర్తనలతో ఒక తియ్యని విసుగు ఏర్పడును. ఇట్టిది హిందూస్థానీసంగీతమునందు తరచుగా కలుగుచుండును. రాగమును వినుటకు అంతులేని ఆశాసతో ఇచ్చటికివచ్చితిరా - ఇక ఇచ్చట నాదసముద్రము దొరకును. దీక్షితులవారిమీకు కీర్తనలను వరుసగా కొన్నింటిని వినగల రసికుడు ఉండు - అతని సౌందర్యోపాసన అంతులేనిది. అట్టివారు గంటలకొలదిగా పాడగలరు, విన గలరు - ఒకసారి కూర్చున్న రఘువంశములాంటి కావ్యమును కట్టకడలక చదువగలవారు, ఆ శ్రేణికి చెందిన రసికులు ఎందరో గలరు. సమృద్ధి, శాంతి ఆరోజులలోబాగుగా నెలకొనియుండెను. అట్టి రోజులలో పెరికిన విద్వద్వరేణ్యులకు అవసరము, గడబిడ ఎంతమాత్రము నచ్చవు.

దీక్షితుల కీర్తనలందుప్రధానాంశము రాగము. భవభూతి—'ఏకోరసః కరుణఏవ' అన్నట్లు,దీక్షితులు—'ఏకో వస్తు రాగఏవ' అనగల్గిన ప్రబుద్ధ గాయకులు. 'రాగప్రధానం సంగీతం' అన్న వాక్కు ఫలించినది. దీక్షితులవారి కీర్తన ఒక్కటి పాఠముచేసిన ఇక ఆ రాగము మన సొంతయిపోవును. రాగజ్ఞానము అలవడుటకు సంగీత విద్యార్థులు నానా అవస్థలు పడవలసి యున్నది. ఆలయమందు అంబను ఆపాదమస్తకము చూడగలిగినట్లు రాగస్వరూపమును మన మనసులో అవగాహనముచేసుకోవలయును. రాగజ్ఞానము బాగుగా అలవడుటకు కొన్ని విషయములు అర్థముకావలయును. రాగములోని ఆరోహణ, అవరోహణ స్వరాలు, వాటి క్రమము తెలియవలయును. మేళకర్తను తెలుసుకోవలయును. అటుతరువాత ఏస్వరములు ఆ రాగమందు ముఖ్యమో పరిశీలించవలయును. ఏ స్వరములు కంపితములు, ఏవి అకంపితములు? ఆ రాగఛాయను దాని విశిష్టతవంతయూ తగ్గకుండునట్లు ఏ స్వరములను ఏ విధమయిన గమకములతో పాడవలయును? ఇన్ని తెలిసిననూ ప్రయోజనము లేదు. గమకముల ప్రమాణము తెలియవలెను. లేకున్న—మరి ఎక్కువగా అసహ్యమగునట్లు గమకములను పాడరాదు. మంచికూరకు చేరడేసి ఉప్పు వేసిన ట్లవును. గమకములను లలితముగాను, సహజముగాను, కొంత శక్తిసామర్థ్యములతోను ఉపయోగించవలయును. ఇక స్వరముల సమూహములు ఆ రాగమునకు చెందిన ప్రయోగములుగా పాడవలయును. కల్యాణి, తోడిరాగములలో 'పనిదమగరిస' అని పాడిన రక్తిగా నుండును. శంకరాభరణములో—బాగుండదు. భైరవిలో అసలే వీలుపడదు. రాగసంచారములను వర్ణములను మాదిరిగా చేసుకొని పాడవలయును. ఇన్ని సంగతులను విద్యార్థి తెలుసుకోవలసియున్నది. ఘనవిద్వాంసుల పాటకచ్చేరీలను శ్రద్ధగా విన్నప్పుడు పై నుదహరించిన అంశములు సహజముగ నుండును—'ఋషీణాం పున రాద్యానాం వాచమర్థోఽనుధావతి' అన్నట్లు—పెద్దలు పాడిన రాగము తనంతటదే ప్రవహించునట్లుండును. ఘనవిద్వాంసు లందరూ రాగ పాడలేకపోవచ్చును. అందులో వ్యక్తిగతమయిన అంశము లుండును. కొందరు నాగస్వర పద్ధతిలో పాడవచ్చును. మరి కొందరు రవజాతిపలుకులతో హా యనిపించి మిగిలిన అంశములను మానుకోవచ్చును. కలకాలము—సూర్యుడు సమస్తప్రాణికోట్లకు శక్తి నిచ్చునట్లు—రాగరసమును పంచియిచ్చి— వాగ్గేయకారకుల కీర్తనలు గంగ్లకొలదిగ నుండగా— ఒతరత్ర ప్రాకులాడుట అనవసరము—అనన్యగాయకము. 'బాలగోపాల' అనే కీర్తనలోని మాటలను వదలి—ఆ రీతిగా రాగమును పాడుకొని ప్రయత్నించి చూచిన మేలయిన రాగము హస్తగతమగును. ఇట్లే ఉదాహరణములను పెంచవచ్చును. త్రిమూర్తుల కీర్తనలెన్ని పాఠముచేసిన అంత మంచిది. సాహిత్యములో పెద్దల రచనలను చదివినకొలది మన పాండిత్యము అభివృద్ధి పొందుట లేదా!

శ్రేష్ఠమయిన రాగాలాపన చేయుటకు ఒక ముఖ్యాంశమును తప్పక పాటించవలయును. ఆ రహస్యము తెలిసిన గాయకుడు ధన్యుడు. అతనికి నాదసిద్ధి చేకూరిన దనవచ్చును. అటుతర్వాత అతని కీర్తన, నెరవలు, స్వరప్రస్తారము ప్రతిభారసభరితములయి యుండును. అట్టి అంశము ఆరితేరిన ప్రజ్ఞావంతులకేగాని ఇతరులకు అబ్బదు. ఆ ప్రతిభలక్ష్యముగా ప్రతి విద్యార్థీ ఉండవలయును. అది ఏదన్న—స్వరస్థానముల నెరుగుట. తోడిరాగములో తోడి స్వరములనే వాడవలయును. ఏతావులో పాడిననూ తోడిరసము ఉట్టిపడుచుండవలయును. ప్రతి రాగములోనూ వచ్చు స్వరముల స్థానము నెరిగినవారు శృతిజాతి విశారదులు, మధ్యమమును తాకకయే శంకరాభరణమును పాడుచుండలేదా? అందులో కల్యాణి ఎందుకు రావలయును. భైరవిని - సరిగమప - లోపుగా ఖరహరప్రియ ఛాయ ఇసుమంత లేక పాడలేదా? స్వరముల స్థానము నెరుగుట ఎంత పెద్దసంగతన్న - సాహిత్యములో తప్పనిసరియయిన మాటను వేయగల్గినంత (*choice of the inevitable word*) పెద్ద సంగతి. ఇట్టి సూక్ష్మములు తెలియుటకు - మంచి సంగీతమును వినవలయును. వీణ ధనమ్మకిది పూర్తిగా సిద్ధించియుండెను. వాగ్గేయకారకుల కీర్తనలకు పుస్తకములనుండికాక గురుముఖత పాఠము చేయవలయును. 'శ్రీ సుబ్రహ్మణ్యాయ నమస్తే'? 'శ్రీ సుబ్రహ్మణ్యమాం రక్షతు' అన్న తోడికీర్తన పల్లవిలో మధ్యస్వరముల ప్రయోగము లున్నవి. అంటే గమకము ఎక్కువగ లేక పాడుట. అనుపల్లవిలో గమకభరితములుగా నున్నవి. గమకములను ఉంచినా, తీసివేసినా రాగఛాయ తగ్గరాదు. గమకములు కావలసినంత ఉపయోగపరచు సామర్థ్యము ఎప్పుడేర్పడునో అప్పుడు రాగముయొక్క జీవము నెరిగినట్లగును. ఇది దీక్షితులవారివ్వగల అమూల్య ధనము.

—



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

అన్నమాచార్యుల రచన: (సంపు. ౨; పదం. ౯౮)

౯

(సామంత రాగం - అట్టచాపు)

[౧౪ మాత్రలు ౫, ౫, ౨, ౨ గా పంచి రెండు ఖండజాతి లఘువులుగాను మరి రెండు ద్రుతములుగాను ఎంచి వేయవలసిన తాళ మిది. కాని ఈ తాళము సామాన్యంగా ద్రుతకాలంలో నడవడంచేత ఎంచి చూపే తొందర వదలుకొని ఊరకే నాల్గు తట్లు తట్టవచ్చును. అదే అట్టచాపు. ఇప్పు డది యింకా సౌలభ్యంకొరకు ౩-౪ లఘు దెబ్బలుగల రెండు స్వతంత్రఖండాలుగా మారింది. దానికి ఫలంగా త్రిపుటచాపు, ధ్రువచాపు, మిశ్రచాపు - అన్నీ ఒకటే ఐపోయినవి.]

[పల్లవి]

(౧) , గ మ ప ధా , ప మ ధ ప ప మ గా గ రి ప మ మ గ గ రి । స మా మ గ గా మా పా , , , , , ।
ఎం త చే సి న త న కే ది తు ద

(౨) , గ మ ప నీ , స ని ధా ప మ గా గ మ ప ధ ప మ గ రి । స పా , మ మ గ గా మ ప మ ధ పా , , , , ,
ఎం త చే సి న త న కే ద తు ద

[అనుపల్లవి]

(౧) , గ మ ప ధ నీ సా స సా స ని రి స స ని నీ । , పా , ని సా , ని ధా ప మ గ రి మ గ స । రి
చిం త శ్రీ హ రి పై చి క్క తే చా లు

(౨) , గ మ మ గ మ ప ధ ని సా స సా ని స రి గ మ గ గ రి । స సా స ని ధ ని సా , ని
చిం త శ్రీ హ రి పై చి క్క తే
ధ ప మ గ మ ప ధ ధ ధ ప మ । గ రి (ఎంత)
చా లు

[చరణం]

, గ మ పా పా పా , పా , మ పా , మ । పా ధ దా ప మ గ గ ప ప మ మ గ గా ,
ఎ డ ప క పు ణ్యా లె న్ని చే సి న

, గ మ పా మ గ రీ , గ మా మ గ గ రి సా । , స మ మ గ గా మా పా , , , , ,
క డ మే కా కిం క క డ యే దీ

, ప ధ ప మ గా మా ప ధ ప పా సా స ని నీ । , స ని స రి గా గా మ గ గ రి స ని గ రి సా
త డ బ డ హ రి యే దై వ మ ను చు మ ది

, స స సా సా సా , స ని రి స స ని ధా । , ప ని సా , రి స ని పా ప మ గ గ మ ప ధ ధ ధ ప మ । గ రి
వి డు వ క వుం డి న నె ర వే చా లు (ఎంత)

ఇట్లే క్రింది చరణాలు:

(౨) ఎన్నితపము లివి - యెట్లు జేసినా
అన్నువ కధికము - కల వేది?
వన్నెల గలగక - వనజాక్షుని పై
ఉన్న చిత్తమది - ఒకటే చాలు॥ (ఎంత)

(౩) ఎందరి వావము - లెట్లు గెలిచినా
కందే కాకింక - గరి మేది?
ఇందరి నేలిన - యీ వేంకటపతి
పొందగు మహిమల - పొడవే చాలు॥ (ఎంత)

లఘుటీక :

కడ లేది=ముగిం పేది?; తడబడ=త్వరగా; అన్నువ=తక్కువ; అధికము=ఎక్కువ; ఈ రెంటికీ అలవి=కొలత; వన్నెల గలగక=రాగములకు జిక్కి క్షోభపడక: కందు=మచ్చ, దోషము; గరిమ=గొప్పతనము; వేంకటపతి పొందగు మహిమల పొడవు=వేంకటేశ్వరునిః పొందు కలుగు గొప్పతనపు స్వరూపము.

ముద్రితపాఠం : నెరవే చాలు.

పెద్దన దానశాసనాలు

శ్రీ తిమ్మావఝల కోదండరామయ్య

శ్రీకృష్ణరాయ నిర్యాణానంతరము ఆంధ్ర కవితా పితామహుండు తన యాశ్రయ పరిచ్యుతికై యంగలార్చుచు నొక సీసపద్యశతకమును రచించెనట! కాని యందీ క్రింది పద్యమొకటి మాత్రము ప్రసిద్ధోపలభ్యముగా నున్నది.

ఎదురైనచో దన మదకరీంద్రము నిల్పి
 కేలూత నొసగి యెక్కించుకొనియె
గోకట గ్రామాద్యనేకాగ్రహారంబు
 లడిగిన సీమల యందు నిచ్చె
మనుచరిత్రం బందుకొను వేళ బుర మేగ
 బల్లకి దనకేల బట్టియెత్తె
బిరుదైన కవిగండపెండేరమున కీవె
 తగుదని తానె పాదమున దొడిగె.
ఆంధ్రకవితా పితామహ యల్లసాని
పెద్దన కవీంద్ర యని నన్ను బిలుచునట్టి
కృష్ణరాయలతో దివి కేగలేక
బ్రదికి యున్నాడ జీవచ్ఛవంబనగుచు.

ఈ పద్యమున కృష్ణదేవరాయలు పెద్దన కవీంద్రునకు తాను కోరిన సీమలలో కోకటము మొదలైన యనేకాగ్రహారముల నొసగినటులు పేర్కొనబడినది. పెద్దనకుమాత్రమే కాదు. తన యాస్థానిలోని యష్టదిగ్గజకవీశ్వరుల కందఱకును నిట్టి దానములు గావించినటులు లోకలురికార్డుల లోని యీ క్రింది వాక్యములబట్టి తెలియుచున్నది.

"కామలాపురాన్కి మూడు పరవులు పడమర తిప్పలూరు అనె గ్రామం కృష్ణరాయలవద్ద వున్న అష్టదిగ్గజకవీశ్వరుల్కి సర్వమాన్యం అగ్రహారంగా యిచ్చిరి. యిందుకు దాఖలా_ పైన వ్రాశ్ని శాసనంలో వున్నది."

* * *

"పైన వ్రాశ్ని తిప్పలూరు గ్రామం అష్టదిగ్గజ కవీశ్వరుల్కి సర్వాగ్రహారంగా యిచ్చినందుకు రెండో దాఖలా తిప్పలూరి గ్రామాన్కి తూర్పు సొప్పవాములో వున్న శాసనం. శాలివాహన శక వరుషంబులు ౧౪౫౦ అగు నేటి సర్వజిత్తు స॥ శ్రావణ బ॥ ౩౦ సో శ్రీకృష్ణదేవరాయల వారు అష్టదిగ్గజ కవీశ్వరల్కి ధారవోశి యిచ్చిన తిప్పలూరి అగ్రహారమందు దొంమ్మలూరికు యిచ్చె పంన్ను యీ గ్రామాన వున్న శివ విష్ణు దేవాలయాల యొక్క అరగింపులకు సమర్పించిరి".

రాయలు తన కొసగిన కోకట గ్రామమునకు తనకు గురుడగు శఠకోప యతిపేర శఠకోపపురమని పేరిడి పెద్దన దానిని బ్రాహ్మణులకు సర్వాగ్రహారముగా నొసగెను. లోకలు రికార్డులలో నీ విషయము విపులముగా శాసనోదాహృతి పూర్వకముగా చెప్పబడినది. లోకలు రికార్డులలో నిట్లు కలదు:

"తరువాత మరికొన్ని దినముల్కి విజయనగర సింహాసనాధీశ్వరుండయిన శ్రీ వీరకృష్ణ మహారాయలవారివద్ద బ్రాహ్మడును, నందవరీకుడు అళసాని చొక్క రాజుంగారి కుమారుడు అళసాని పెద్దయ్యంగారు అనే కవీశ్వరుడు శ్రేష్ఠమైనవాడు కన్క రాయలవారి అంకితం మనుచరిత్ర, విష్ణుచిత్తీయం ఈ రెండు ప్రాకృతం తెనుగు చరిత్రలు చేసినందున రాయలవారు చాల బుజ్జగించి వుండేవారు......పెద్దయ శ్రీవైష్ణవమతం పుచ్చుకొని యీ గ్రామం వైష్ణవుల్కి సర్వమాన్య అగ్రహారం చేశి యిచ్చి యీ కోకట గ్రామాన్కి ప్రతినామం శఠకోపపురమనే నామము వుంచెనుగాని యీ కవీశ్వరులు యీ గ్రామం అగ్రహారం చేశిన శాసనం లేదు. యీ దేశం వారున్నూ, యీ గ్రామస్తులున్నూ యీ కవీశ్వరుడే బ్రాహ్మల్కి అగ్రహారం యిచ్చినట్టుగా వాడుతున్నారు.

కోకటము - శాసనము

శుభమస్తు. స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౪౪౦ అగు నేటి బహుధాన్య నామ సంవత్సర వైశాఖ శు ౧౫ లు శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణదేవ మహారాయలు పృథివి రాజ్యంచేయు చుండగాను అళసాని చొక్కరాజుంగారి కొమారుడు పెద్దయ్యంగారు కోకటం సకళాంధ లింగాన్కి యిచ్చిన భూదాన ధర్మశాసనము. శ్రీకృష్ణదేవమహారాయరు మాకున్ను, ఘండికోట సీమలోను వుంబళికిని పాలించి నవధరించిన కోకట గ్రామమందును సకలేశ్వర దేవుని నైవేద్యానకున్ను, దీపారాధనకున్ను గాను ముమ్మడ్రాజు కుంటకు దక్షిణం కొంచిమిట్ట స్థలాన్కి నైరుతిగూలను వాంగుకు వుత్తరాన ఖ ౧॥ న్ను. ఆ దక్షిణం చాకలవారి కుంటకు వుత్తరం ఖ॥ న్ను వుభయంచేను ఖ ౨ కిని నైవేద్యాన్కి సమర్పించిన చేను ఖ ౧ దేవుని సన్నిధిని నందాదీపాలు రెంటికిన్ని సమర్పించ్చిన చేను ఖ ౧ వుభయం చేను ఖ ౨ యీయురుపుట్టి చేనున్ను సర్వమాన్యంగాను కృష్ణాతీరమందును సహిరణ్యోదకదాన ధారాపూర్వకముగాను ధారవోసి యిస్తిమి. ఆ చంద్రార్కస్థాయిగాను అనుభవించేది. యీ ధర్మాన్కి యవ్వరు రెండు తలంచినాను, తమ తల్లితండ్రులను గోబ్రాహ్మణులను గంగకరతను వధియించిన పాపాన బోవువారు.

ఇదిగాక యీశకంలో రెండో శాసనం యీ కవీశ్వరుడే చెన్న కేశవ స్వామికి పైన వ్రాసిన ఖ ౪॥ యిచ్చినట్టుగా వ్రాసివున్నది.

* * *

తర్వాతను యీ కృష్ణరాయల ప్రభుత్వం లోనే యీ అల్లసాని పెద్దన అనే కవీశ్వరుడు శాలివాహన శకవరుషంబులు ౧౪౩౮ బహుధాన్యసంవత్సర వైశాఖ శు ౧౫ లు యీ గ్రామంలో వుండే సకలేశ్వరదేవుని నైవేద్యదీపారాధనలకుగాను చేను ఖ ౨ రెండుపుట్లు ధారవోసి యిచ్చి సదరి దేవాలయంలో శిలాశాసనం వేయించినాడు. యిదిగాక యీ దేవళప్రాకారం లోతట్టుగానే చంన్న కేశవస్వామి దేవుని్కి యీశకంలోనే కార్తిక శు ౧౨ లు చంన్న కేశవ స్వామి ఖ ౪॥ చేనుధారవోసి యిచ్చి శాసనం వేయించినాడు. యిందులో వకు శాసనం దిగువ వ్రాసినాను.

* * *

యీ కవీశ్వరుడు అగ్రహారం చేశియియ్యగాను కోకటాన్కి ప్రతినామం శఠగోపపురమనే నామాంకితం వుంచెను. యిందుకు దాఖలా యీ గ్రామం పొలిమేర హద్దులో నున్న యీ దేవాలయాన్కి దిక్షిణాగ్నా - - రాయి పాతి వుండే రాతిపైన గొడుగు పోలుని (పోలిన?) ప్రతిమ చెక్కి దిగువ శఠగోపపురం పొలిమేర అని వ్రాసియున్నది. యీ అల్లసాని పెద్దన కవీశ్వరుడు యీ గ్రామములో యిల్లున్న కట్టుకొని వుండెనని స్థళికులు చెప్పుతున్నారు."— లోకలు రికార్డులు—47 వ వాల్యూం.

లోకలు రికార్డులలోని పై వ్రాతలవలన అల్లసాని పెద్దన తనకు రాయలవా రొసగిన కోకట గ్రామమునకు తన యాచార్యుడగు శఠకోపయతి పేర శఠకోపపురమని ప్రతినామమొసగి శ్రీవైష్ణవులకు సర్వాగ్రహారము గావించుట మాత్రమే గాక యీ గ్రామములోని సకలేశ్వర దేవుని నైవేద్య దీపారాధనములకుగాను ౧౪౩౮ బహుధాన్యనామ సంవత్సర వైశాఖ పూర్ణిమనాడు కొంత భూమిని, ఆ సంవత్సరముననే కార్తిక శుద్ధ ద్వాదశినాడు శ్రీ చెన్నకేశవస్వామి వారికి కొంత భూమిని దానము చేసినట్లు తెలియుచున్నది. అల్లసాని పెద్దన్న కోకటమందే యొక యిల్లు కట్టుకొని యందు నివసించుచుండెననియు నిందువలన తెలియుచున్నది.

పెద్దన శ్రీవైష్ణవమతము పుచ్చుకొని శ్రీవైష్ణవుడై స్వీయమతాభిమానముచే కోకటమును శ్రీవైష్ణవులకు సర్వాగ్రహారముగా నొసగినను నందవరీక స్మార్త బ్రాహ్మణులను తనవారి యెడల నాదరాభిమానములు కలిగియేయుండెను. వైష్ణవులకు కోకటమును సర్వాగ్రహారముగా నొసగినట్లు, పెద్దన స్మార్తులకును తద్గ్రామ సమీపముననే యున్న 'గుల్లపాడు' అను గ్రామమును దానముచేసెను. లోకలు రికార్డులలో నిట్లు కలదు.

'యీ గ్రామంలో చెల్లే మజరాల వివరం—౧ గ్రామాన్కి సామీప్యమున పూర్వం అల్లసాని పెద్దన్న అనే కవీశ్వరుడు కోకటం గ్రామం శ్రీవైష్ణవుల్కి అగ్రహారంచేశి యిచ్చివుండగాను స్మార్తుల్కి చేనుమడి ఖ ౧॥౹౹౧॥ భూమి వేగ అగ్రహారం సర్వమాన్యంగాను యిచ్చెను. గనుక పూర్వం అక్కడ గుల్లరాళ్లు యక్కరచి యిండ్లు పినాకినీతీరమున కట్టుకొని వున్నందున ఆ గ్రామాన్కి గుల్లపాడు అనే పేరు అయ్యినది.'

పైని పేర్కొనిన శాసనములలో కోకటములోని సకలేశ్వరదేవుని నైవేద్య దీపారాధనములకుగాను కొంత భూమి నొసగినట్లు పేర్కొనబడిన తొలిశాసనము కృష్ణాతీరమున బెజవాడ మల్లికార్జునదేవుని సన్నిధిని సోమగ్రహణ పుణ్యకాలమందు సహిరణ్యోదకదానధారాపూర్వకముగా ధారవోయించి నట్లున్నది. పై విషయము వలన కొన్ని చారిత్రకవిశేషములు వెల్లడియగుచున్నవి.

గజపతివిజయానంతరము శ్రీకృష్ణదేవరాయలు శక 1439 వ సంవత్సరము కడపట కుంభకోణములో పండ్రెండు సంవత్సరముల కొకతూరి జరగు మహామఖమునకై పుణ్యక్షేత్ర యాత్ర కరిగి మార్గమధ్యమున ప్రసిద్ధపుణ్యక్షేత్రముల దర్శించి యాయా దేవాలయములకు భూదానాదు లనేకము లొనర్చి తిరిగి రాజధానీ నగరము చేరెను. ఈ యాత్రాసమయములో తనకు గజపతులతోడి యుద్ధమున నఖండవిజయము చేకూర్చినందులకును బీజపురసుల్తానులతో నికపై జరుపదలచిన ఘోరాహవమున తనకు విజయము చేకూర్చుటకును నత డనేక దేవాలయముల స్వయముగా దర్శించి తత్ప్రసాదము వడసెను. కాని యతడు చోళమండలములోని యన్ని దేవాలయముల దర్శింపజాలకపోయెను. అందుచే నతడు కృష్ణాతీరమున బెజవాడ శ్రీ మల్లికార్జునదేవుని దివ్యసన్నిధానమున వసించుచుండి శా. శ. 1439 ఈశ్వర సంవత్సరములో చోళమండలములో తాను దర్శింపని దేవాలయములలో నిత్యనైవేద్య దీపారాధనాది ప్రతిదిన కైంకర్యములకై పదివేల వరాహముల విలువగల ధనమును దానము చేసెను. అతడట్లు బెజవాడలో శ్రీ మల్లికార్జునదేవ సన్నిధినుండిన కాలముననే శా. శ 1440 వైశాఖశుద్ధ పూర్ణిమనాడు సోమగ్రహణ పుణ్యకాలమున అల్లసానిపెద్దన యీ శాసనము గావించినటుల తెలియుచున్నది. దీనిబట్టి కృష్ణరాయల చైత్రయాత్రా సందర్భముల నతనితో నతని యాస్థానిలోని యష్టదిగ్గజ కవీశ్వరులుకూడ నతనివెంట నుండిరని, వారీ చైత్రయాత్రలను శ్రద్ధతో దిలకించుచు యుద్ధపరిశ్రాన్తుడగు రాయలకు విశ్రాంతిసమయముల కవితావినోదము చేకూర్చుచుండిరని తలపదగుచున్నది. రాయల యాస్థానిలోని కవీశ్వరుల కవితకూడ యీవిషయమును బట్టియిచ్చుచున్నది. పారిజాతాపహరణములోని యీ క్రింది పద్యముల జూడుడు:

'రాజువీడెత్తి చనిన దారకభటాలి
యంబరాభోగ నిజశిబిరాంగణమున
గాలు కొల్పిన పావకజ్వాల లనగ
బ్రాచి గనుపట్టె నవసాంధ్యరాగరుచులు'.
'తామరల వ్రేటులాడుచో దరుణు లెత్తు
కరరుహాంకితబాహువల్లరులు వోలిచె
బిరుదకర్ణావళీపరిస్ఫురితమైన
పల్లవాస్త్రుజయ స్తంభపటలి యనగ'
(పారిజాతాపహరణము)

ఈ పద్యములు కవీశ్వరుని యుద్ధ విషయాభిజ్ఞతను తెలుపుచున్నవి. ఈవిషయములు కృష్ణరాయనితోడ చైత్రయాత్ర వెడలు నప్పుడు ప్రత్యక్షముగా చూచి వ్రాసిన వేయైయుండును.

అల్లసాని పెద్దనకు గురువై, యతనికి శ్రీవైష్ణవమత మిప్పించిన శఠకోపయతీంద్రుని గూర్చి తెలిసికొందము. అహోబిల మఠాధిపత్యము వహించిన వైష్ణవాచార్యుల జీవితచరిత్రములను పేర్కొనుచు 'సన్నిధిగురుపరంపర' యని తమిళములో నొక గ్రంథము కలదు. ఆగ్రంథములో తన్మఠాధిపత్యము వహించిన తొలి వైష్ణవాచార్యుడగు శఠకోపయతి జీవితాదివిశేషములు తెలుపబడియున్నవి.

శఠకోపయతి తిరునారాయణపురము (మైసూరులోని మేల్కోట) లో శక 1371 లో కిడాంబి శ్రీకేశవాచార్యులకు పుత్రుడై జన్మించెను. కాంచీనగరములోని వరదకవి యితనికి విద్యాగురువు. అతని కడనే యితడు తన కిరువది యేండ్లు వచ్చువరకు విద్యగఱచుచుండెను. పూర్వాశ్రమమున నితనికి శ్రీనివాసాచార్యు లని పేరు. విద్యాపరిపూర్తియయిన పిమ్మట అహోబల నృసింహస్వామి యితనికి ప్రత్యక్షమై యితని నహోబలమునకు విచ్చేయ నాజ్ఞాపించెను. ఇతడును స్వామి యాజ్ఞమేరకు అహోబలమున కేగి యచ్చట నృసింహస్వామి సమక్షమున సన్యాసాశ్రమము స్వీకరించెను. తత్సమయమున శ్రీ స్వామివారతనికి శఠకోపజియ్య రని నామకరణము చేయుచుండుటచే నాటనుండి యతడు శఠకోపయతి యనబరగెను. నాటనుండి యతడహోబలముననే శ్రీ స్వామివారిని సేవించుచుండెను. యాత్రాసమయములందు కూడ నితడు స్వామివారి, అమ్మవారి తిరుగూర్తులను తనవెంటగొనిపోవుచుండెను. ఆళ్వార్ తిరునగరికడ నితడు నమ్మాళ్వార్ విగ్రహప్రతిష్ఠాపనము గావించి, పాండ్యరాజునకు వైష్ణవమత మిప్పించి, యుత్కళదేశమునకు సాగిపోయి యచట రాజ్యభ్రష్టుడైన ముకుంద దేవునికి శ్రీ లక్ష్మీనృసింహస్వామి కరుణాకటాక్షముచే తిరిగి రాజ్యప్రాప్తి కలుగజేసెను. పురుషోత్తమపురములో నమ్మాళ్వారుల, రామానుజాచార్యుల విగ్రహముల నెలకొల్పెను. తిరుగ మేల్కోట కరుదెంచి యచ్చట నొకానొక రాజుసహాయమున సంపత్కుమార దేవాలయమునకు గోపురము వినిర్మించి యందు వేదాంతదేశికులను ప్రతిష్ఠాపించెను. పిదప నతడు తిరుపతి, కంచి, శ్రీరంగము మొదలగు క్షేత్రముల కేగి యచట ననేక కైంకర్యముల నరపెను. ఇతని కేడవతరమువాడగు శఠకోపయతిసనాముడు తాను రచించిన 'వాసంతికా పరిణయము' అను కావ్యములో నీ శఠకోప యతి కర్ణాటక సామ్రాజ్యరాజధానియగు విజయనగరమును గూడ దర్శించినటుల పేర్కొనబడినది. తద్విషయక శ్లోకమా తమిళగ్రంథమున నుదాహరింపబడినది. ధర్మశాస్త్రవిషయక మహాగ్రంథముల ననేకములను రచించి వైదికసార్వభౌము లని విఖ్యాతిగాంచిన మాణప్పాకం తోళప్పాచార్యుల వారు కూడ నీ శఠకోప యతికి శిష్యులైయే తదనుగ్రహమున వైదిక ధర్మములను ప్రచారముచేసెను. ఇతడు ఆరువది సంవత్సరములపాటు అహోబల మఠాధిపత్యమును మహావైభవముతో నిర్వహించి, పిదప తన జన్మస్థలమగు తిరునారాయణ పురముననే పరమపద మలంకరించెను.

శాసన దృష్టాంతముల బట్టి యితడు క్రీ. శ. 1437 లో పుట్టి, యిరువది సంవత్సరములకు పిదప క్రీ. శ. 1456 లో సన్యాసాశ్రమము స్వీకరించి తరువాత నరువది యేండ్లకు అనగా క్రీ.శ. 1515 వ సంవత్సరమున పరమపదించినట్లు మన మూహింపవచ్చును.

శఠకోపయతి దైవకైంకర్యములు తిరుపతిలో గూడ గానవచ్చుచున్నవి. ఇతడు శక 1427 లో తిరుమలపై నొక మఠమును నెలకొల్పెను. దానికి శఠకోపమఠ మని పేరు. తిరుపతిలో వసించియుండిన కాలమున నితడెందఱకో శ్రీ వైష్ణవమత ప్రవిష్టుల గావించెను. ఇతడు తిరుమలపై నొక సుందరోద్యానమును గూడ నిర్మించెను. దానికి 'జియ్యరునందవన' మని పేరు. ఇట్లు శఠకోప యతి తిరుమలపై యొక మఠమును స్థాపించి ఎందఱకో వైష్ణవమత మిప్పించి వైష్ణవమత ప్రచారమునకు దోహదముచేసెను.

అతడు విజయనగరమున కరిగియుండు కాలమున నచట ప్రఖ్యాత కవీశ్వరుడు అలసాని పెద్దన్నయు నతనికి శిష్యుడైయుండును. పెద్దన 'హరికథాసార' మని యొక గ్రంథము రచించి దానిని దన గురువగు శఠకోపయతి కంకితమొసగెను. హరికథాసారము మన కిపుడు దొరకుట లేదు. అందలి పద్యములు కొన్ని రంగరాట్ఛందమున నుదాహృతము లయినవి.


"అంబుర్హము పలల నార్చి ప్ర
లంబాసురు డాగ్రహము వలయు గదసిన వే
శం బలరాముడు చే ముస
లంబున వాని తల గ్రుంగ లావు మెఱయగన్.
ఆ దేవోత్తముడు సుధాం
భోధి నవైకాగ్రిమపరమున బాలుండై
చేవోయిచేత దక్షిణ
పాదము గొని నోట జెప్పె బకపక నగుచున్

(17 వ పేజీ చూడుడు)

శాస్త్రీయ విజ్ఞాన :

కణాదుని సిద్ధాంతములు

శ్రీ కోన వేంకటరాయశర్మ



ఎమ్. గన్నాగ ఉచిత పఠనాలయ ద్వితీయవార్షికోత్సవము డిసెంబరు 25 న శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగినప్పటి ఫోటో.

మన దేశమున నేర్పబడుచున్న విద్య ప్రాచీనార్య సంప్రదాయసిద్ధమైనది గాదనియు, పాశ్చాత్య నాగరకమున కనురూపమైనదనియు, నందఱకు దెలిసినదియే! ఆ విద్యావిధానమున భారతీయ విజ్ఞానము పాశ్చాత్య విజ్ఞానమునకు సమము కాదను సిద్ధాంతమే మూలబంధముగ నున్నది. భారతీయులు ప్రత్యక్షానుభవమున ఋజువుపఱపరాని యాముష్మిక సిద్ధాంతములయందగ్రగణ్యులని చెప్పికొనినను భౌతికశాస్త్ర విషయములలో పాశ్చాత్యులకు దీసిపోవువారే యని మనలో నాంగ్లమానసపుత్రులు వాకొనుచున్నారు. ఇందులకు గారణ మేమనగా; నుభయపక్షముల నగ్గడింపబడు శాస్త్రసిద్ధాంతముల నుపమించి విచారింపమియే యై యున్నది. నిదర్శనమునకు బదార్థశాస్త్రమును బరిశీలింతము.

పాశ్చాత్యులు పదార్థ మనగా స్థలము నాక్రమించునది యనియు, బరువుగలది యనియు, దనంత దాను కదలనిది యనియు, నర్థము చెప్పుచున్నారు. ఈ పదార్థములు కొన్నియెడల జలనము గాంచుచున్నవి. అనేకవిధముల వికారముల బొందుచున్నవి. యనగా శక్తికారణ మనుచున్నారు. శక్తియనగా బదార్థములందు మార్పులను గలిగించునది గాని, లేక మార్పులను గల్గింప యత్నించునదిగాని యను మహిమ. ఈ శక్తియొక్క ప్రయోగములేని సమయములలో నన్ని పదార్థములలో భేదము లగపింపకుండును. ఆ భేదములు పదార్థముల భిన్నధర్మములబట్టి గ్రహింపబడుచున్నవని చెప్పుదురు.

పదార్థములు ముఖ్యముగా మూడు దశాంతరములలో నగపడుచున్నవి. ఘన, ద్రవ, వాయు పదార్థము లని ముత్తెఱగులు. రాలువగాని, యిసుక రేణువులుగాని పోలియుండునవి ఘన పదార్థములు. నీటివలె బ్రవహించు లక్షణము గలవి ద్రవపదార్థములు. గాలివలె వీచగలవి వాయుపదార్థములు. వీనికి మించిన యవస్థలు పదార్థములకు లేవు. శీతోష్ణసంస్పర్శమువలన నీయవస్థ లొండొంటిలోనికి మాఱుచుండును. శక్తిసంయోగముచే నొకపదార్థము ధ్వనించవచ్చును. చలించవచ్చును. దహించవచ్చును. ప్రకాశింపవచ్చును. ఈ కార్యములు శక్తిప్రేరితములు. పదార్థములకుగల రంగు, కాఠిన్యము, సాంద్రత, విరుగెడి గుణము, రుచి, అంటువు—లోనగు గుణములు వాని స్వాభావికములు. ఇవి యును శక్తిప్రయోగమువలన మాఱవగును. శక్తికి వాహనములుగ వర్తించుట బదార్థగుణములకు ముఖ్యధర్మములు. ఇయ్యంశములు పాశ్చాత్య శాస్త్రజ్ఞుల వాదనము స్థూలముగ దెలుపును.

ఇవ్విధముగ బాహ్యులు భౌతిక ప్రపంచమును బరిశీలన మొనర్చి శాస్త్రసిద్ధాంతముల జేయలేదనియు, నిట్టి పరిశీలనాపద్ధతియే వారికి దెలియదనియు, - మన యాంగ్లమానస పుత్రులు వివరించుచున్నారు. పదార్థశాస్త్రమున వివరణలు దెలిపిన పూర్వాచార్యులలో కణాదసంయమీంద్రుడగ్రగణ్యుడు. పై యంశములగూర్చి యీ సంయమీంద్రుడు వచించినదానిం బరికింతము. ఇమ్మహర్షి సూత్రముల బాశ్చాత్యశాస్త్రసూత్రములతో బోల్ప యత్నించి సాంకేతికపదములలో గల భేదముల దెలియజాలక స్థూలముగా బ్రాయికములను నర్థముల నిప్పుడు మనకు దోచిన రీతి బ్రతీక్షించి యీ సంయమీంద్రుని జ్ఞానసంపత్తి [illegible]యున్నదని త్రోసివేయుచు వచ్చిరి. సంస్కృతాంగ్లముల రెండిటను సాహిత్యజ్ఞానము గలవారును, ఆంగ్లశాస్త్రగ్రంథపరిచయ మగలవారును, - పూర్వార్య శాస్త్ర గ్రంథముల విమర్శింపబూనిరి. ఇది [illegible] మునకు దెప్పగు.

[illegible] ద్రవ్యమనియు, శక్తి యనుదానికి గర్మ [illegible] మనుదానికి గుణ మనియు కణాదుడు సాంకేతిక పదప్రయోగము గావించియుండెను. దేనికి గుణకర్మములు గలవో, ఏది సంయోగమును బొందగలదో యది యెల్ల ద్రవ్యమనాబడును. గుణమనగా ద్రవ్యమునందు గ్రాహ్యమగుచు స్వతంత్రముగ దాను మఱియొక గుణమునకు గారణము గాక సంయోగవియోగములకు మూలముగాని లక్షణము.

కర్మ మన నేమి? ప్రత్యేకముగ నొక వస్తువునకు జెందియుండి యే గుణమునకును మూలము గాక, సంయోగవియోగముల గల్పింప ననువగు శక్తికి గర్మమని పేరు. ఈ శాస్త్రమున గర్మ మను పదమునంగల విశిష్టార్థము జాగరూకతతో జ్ఞప్తియం దుంచికొనవలసియున్నది.

ఇంక గొంచెము పరిశీలింతము. ద్రవ్యమునకు గుణకర్మము లుండి, సంయోగమునకు అగ్రస్థాయుండిన జాలును. ద్రవ్యమునకు బరువు ప్రత్యేక లక్షణ మని కణాదు డంగీకరింపడు. ఆకర్షణశక్తి యొక్క ఫలమే బరువు. ఇది వేడివలన నిర్మాన్నతదశ లనుభవించును. కావున దీనింగూడ స్పర్శమును బోలు కర్మముగ బరిగణింపవచ్చును. ద్రవ్యమునకును ఏ ద్రవ్యమునకును ఏ సంబంధము గలదో అట్టి సంబంధమే ద్రవ్యమునకును అంశువునకును గలదు.

పాశ్చాత్యులు ఘన, ద్రవ, వాయుపదార్థములని పదార్థములు ముత్తెఱంగుల విభజించిరి. కణాదుడు పృథ్వి, తేజస్సు, అపస్సు, వా, య్వాకాశములని యైదుదశల బేర్కొనుచున్నాడు. యీ శబ్దముల సామాన్యార్థముల పరిగణించి వీనిం ద్రోసిపుచ్చదగదు.

1. ఆకాశము

ఆత్మను బోలి సర్వాంతర్గతమై యుండగలదు. తక్కటి నాల్గుదశలును బరమాణువుల (Atoms) తో బ్రారంభమగుచున్నవి. ఆకాశము పరమమహత్తు. అణువునకు మించిన వ్యాప్తి గలది. ఆకాశ మన నవకాశ మనరాదు. అవకాశమును 'దిశ' యని కణాదుడు వాకొనుచున్నాడు. ఒక ద్రవ్యమునందు వేఱొండు ద్రవ్యసంబంధము లేకయ కలుగు వికారమునకు సధర్మ్య వికార మని పేరు. ఈ సధర్మ్యవికారమున నాకాశముయొక్క కర్మము స్పందన రూపమున గానిపించును. అన్యద్రవ్య సంబంధమున గల్గు వికారమునకు వైధర్మ్య వికార మని పేరు. ఆకాశముయొక్క కర్మము వైధర్మ్య వికారమున నితర కర్మములందు విలుప్తమయి, ప్రత్యేకముగ గానిపింపకపోవచ్చును. ఆకాశముయొక్క గుణము కంప మని చెప్పితిని. స్పందనమువలన శబ్దము గల్గును. కావున శబ్దము ఆకాశముయొక్క కర్మమని కణాదుని సిద్ధాంతము. పాశ్చాత్య శాస్త్రము ననుసరించి వాయువు శబ్దమును వహించు ననియెదరు. వాయువునకు దరంగచలనము (Waving Motion) మాత్రమే కలదు. కావున వాయువు శబ్దమునకు వాహనము గాదు. వాయువునం దంతర్వ్యాప్తమైయున్న యాకాశము శబ్దమునకు వాహనము వాయువునం దంతర్వ్యాప్తమై యుండుటచే నాకాశముయొక్క కర్మము మూఢీభవసుటలేదని కణాదుని వాదము. వాయువు లేకయ శబ్దప్రచారము సాధ్యమను క్రొత్త సిద్ధాంతము పాశ్చాత్యులలో బయల్వెడలినది.

2. వాయువు

వాయువునకు గుణము తరంగరూపచలనము. ఈ సూక్ష్మసంచలనమునే మనము స్పర్శ మని తెలిసికొనుచున్నారము. ఈ వాయువు స్థూలముగా వాతావరణమునందున్న వాయువుగాక శరీరమున [illegible] సిర్మలమైన వాయువు. ఈ వాయువు [illegible] పదార్థముతో మిళితమైనదిగాదు. దీనికి దరంగరూప సూక్ష్మచలనము గుణము. ఈ చలనమే ప్రత్యేక కర్మముల గల్గింపబడినదిగాదు. దీని కర్మ స్పర్శ [illegible] వలన వాయువును గ్రహింపవచ్చును.

3. తేజస్సు

తేజస్సునకు ప్రకాశమును [illegible] లని సామాన్యముగ జెప్పవచ్చును. ఉష్ణస్పర్శయు [illegible] కలుగుచున్నవి. తేజస్సు [illegible] వైనచో ప్రతిగూఢ పదార్థమునందును ప్రకాశ మగపడునన్నదా? యను ప్రశ్న మనవు చున్నది. ఒక కర్మము రిగాక [illegible] నిలీనమై పోయి యింద్రియ గోచరము గాకుండుట నంగీకరించవలయును. అట్లే యుష్ణమున్నచోటనెల్ల ప్రకాశము స్థూలముగ (ప్రత్యక్షముగ గాకపోవచ్చునుగాని) యుండి యున్నట్లు [illegible] తీరవలయును. కావున నేయున్న నధికమయినప్పుడైనను అని యగపడుచున్నది. ఈ [illegible] ప్రకాశము ద్రవ్యగుణములు గాని ద్రవ్యము గాదు. ఈ గుణములు గల గూఢ ద్రవ్యము తేజస్సనాబడు. తేజస్సు ద్రవ్యమని చెప్పు కణాదుని సిద్ధాంతము ఆధునిక పాశ్చాత్య శాస్త్రజ్ఞు లిప్పు డిప్పు డంగీకరించుచున్నారు. ప్రకాశ మనునది యతిసూక్ష్మకణావుల తాకుడుచేతనే మనము గ్రహించుచున్నారమను సిద్ధాంతము బయల్వెడలినది. రేడియమను నొక ద్రవ్యము నూతన భౌతిక శాస్త్రక్షేత్రమున బ్రవేశించినది. దీని లక్షణము ముఖ్యముగ బ్రకాశము. ఇయ్యది యాధునిక శాస్త్రజ్ఞులకును భారతదేశ మునిపుంగవులకును, - సమాధాన మొడగూర్చునట్లున్నది. తేజస్సు ద్రవ్యమని యంగీకరించుట కభ్యంతరము లేదు. దీని కర్మ ప్రకాశమును [illegible] గలిగించుట. ఇది వాయువుతో గలిసి యగ్నిని సృష్టించుచున్నది. మన కన్నులయందు గలుగు అక్షిపూతము చే ప్రకాశము [illegible] యమగుచున్నది. ఆకృతి (Sbape) సంభవించుచున్నది.

4. అపస్సు

అపస్సు నీ [illegible] గాని [illegible] ద్రవపదార్థము లన్నిటికిని సాంకేతికనామము అపస్సు. ఇది తేజో వాయు ఆకాశములకంటె స్థూలతరమైనది. దీని గుణము రసము. రసమనగా ననేకారము లున్నను నిచ్చట నన్ని దిశలకు వ్యాపింప బ్రయత్నించు గుణమని తెలియదగును. రాద్ధాంతము లేకున్నచో నద్దైనలకు ప్రవహించు ద్రవ్యము లన్నిటిని అపస్సనియెదరు. దీని కర్మ శీతము. అనేక ద్రవపదార్థములు వేడిగ నుండుటను మనము చూచుచున్నారము. దీని కేమి సమాధానము? జలము మొదలగు పదార్థము లుష్ణము యొక్క న్యూనాధిక్యముల చేత వాని యంవలి యణ్వాకర్షణము హెచ్చుచు దగ్గుచు రాగా, వాయురూపమును గాని ఘన రూపమును గాని చెందును. ఇది తేజస్సుయొక్క కర్మము. అట్టిచోట తేజస్సుయొక్క కర్మమునం దాపస్సుయొక్క శక్తి మఱుగి కానిపించుట లేదనవలయు. అంతియ కాని దాని స్వాభావిక కర్మము శీతము నశించుటలేదు. సామాన్య [illegible] లలో ద్రవపదార్థములు శీతస్పర్శను గల్గించు నవుట యనుభవైకవేద్యము!

5. పృథ్వి

పృథ్వియను ఘనపదార్థము దీనిని ద్రవ్యము యొక్క ప్రత్యేక దశాంతరముగా కణాదుడు పాటించపడు. ఈ స్థితియు [illegible] ననుసరించియుండును. ఇనుము, [illegible] సము, శిల, కర్పూరము - మున్నగునవన్నియు నుష్ణస్పర్శమున ద్రవములుగ గాని వాయువులుగ గాని మారిపోవును. కావున పృథ్వి, ద్రవ్యముల స్థితి నిత్యము గాదు. తేజస్సు కార్యకారియై యుష్ణమును బ్రయోగించినచో నిదిమారిపోవును. అణ్వాకర్షణము ననుసరించి దీనిస్థితి యున్నది. పృథ్వి ద్రవ్యముల గుణము గంధము. అతిసూక్ష్మకణములు రేగి మన నాసికకు [illegible]చే గంధము గ్రాహ్య మగుచున్నదిగదా! ఈ పని పృథ్వి ద్రవ్యముల నుండి యెల్లపుడు జరుగుచునే యున్నది. మన యింద్రియజ్ఞాన పటుత్వము ననుసరించి తెలిసికొన గల్గుచున్నాము. శాస్త్రజ్ఞులందఱు నణువుల సంచార మంగీకరించియున్నారు. బరువు పృథ్విపదార్థముల కర్మ. ఓదనము, అభిఘటనము సంయుక్త సంయోగము - మున్నగు కర్మభేదముల జేర్కొని, వాని వివరించి, యివి యన్నియు భారముయొక్క రూపాంతరము లని కణాదుడు చెప్పియున్నాడు. వివరమున సూక్ష్మాంశము లెట్లున్నను పృథ్వి ద్రవ్యము [illegible]రును ఘనపదార్థముల కన్వయించి మనము తెలిసికొనవచ్చును.

ఇవ్విధముగ ఘన, ద్రవ, వాయు, [illegible]లను మాత్రమే ద్రవ్యములంగా జూచు పాశ్చాత్య శాస్త్రజ్ఞులకంటె కణాదుని సిద్ధాంత మంగీకరించిన పూర్వాచార్యులు సూక్ష్మతరమైన విమర్శలనే చేసియుండి రనియును, మతమునకే యాధునిక భౌతిక శాస్త్రజ్ఞులు [illegible] వచ్చుచుండి రనియును, దెల్లమగుచున్నది. కొన్నివిషయములలో నిప్పటివారు ముందంజ వేసినమాట సత్యము. ప్రాచీనుల విజ్ఞానము [illegible] కొంత నశించి మనకు లభ్యము గాకున్నదనుటయు నిజమే! కాని ప్రాచీనమునీశ్వరులు భౌతికశాస్త్ర పరిశోధనల నెఱుంగనివారను వాదము ప్రమాదసంజనిత మని గ్రహించి వారిని ద్వేషీకరించుటకు బదులు వారి విజ్ఞానమును బరిశీలించి, యిప్పటి వారధికలాభముల నొందుదురు గావుత మని కోరుచున్నారము. [illegible]ల తేజస్సును బ్రకటించి పిత్రూణమును దీర్చుకొందురు గావుత మనియును గోరుచున్నాము.

చిట్టి వరదం

(13-వ పేజీ తరువాయి)

పు[illegible] అట్లునీ పట్టుకొని ఇవతలకు వ[illegible]శాడు వరదం.

'ఒరేయ్, మల్లన్నా! చాచు ఆ డ[illegible]. ఈ కాఫీ అందులో పోస్తాను. ఈ ఆకులోని పెసరట్లను తిని, అది తా[illegible]గు. పాపం, ఆకలితో కొట్టుకుంటూ నా[illegible]వు!" అన్నాడు, బయట వున్న మ[illegible]న్నతో.

మల్లన్న డబ్బా చాచి కాఫీ అందు కు[illegible]న్నాడు; అట్లను పుచ్చుకుని తిన సా[illegible]డు. ఇదంతా, వరదం అమ్మకంట బ[illegible]. వచ్చి— "ఏరా, నీకు పే[illegible] [illegible]యిందా, ఆ మాష్టివాడికి ఇ[illegible]?" అడిగింది కోపంతో వ[illegible].

"[illegible]న్నా, వాడికి చాలా ఆకలే స్తో[illegible]. రెండు రోజులైంది, తిండి లేదు. వా[illegible] చా[illegible] పేదవాళ్లట. పాపం, మా[illegible] చావా[illegible]లికి ఎలా వణుకు తు[illegible]! ఒంటి మీద బట్టే లేదు!" జా[illegible] అన్నాడు వరదం.

"[illegible] ఇచ్చేశావేమిటి? నీకు [illegible]లేదూ?"

"నాకు ఆకలేసినా ఫరవా లేదే! వా[illegible] సంగతి చూడు ఎలా గుందో!" అం[illegible], తుర్రున ఇంట్లోకి పరుగెత్తు కొ[illegible]. వాళ్ల అమ్మ అలానే అ[illegible] [illegible]స్తోంది. అం[illegible] [illegible] వచ్చేడు వరదం.

"[illegible]!" పిలిచాడు మల్లా మ[illegible]ను. 'ఏం?' అన్నాడు మల్లన్న భ[illegible].

"[illegible], [illegible]గేవా? అదేం, భయ పడ[illegible]! భయపడకు. ఇ[illegible], ఈ చొక్కా, చెడ్డీ, తొ[illegible] వర్షం [illegible]స్తోంది. [illegible] లే స్తే[illegible]." అం[illegible] [illegible]చ్చిన తన పా[illegible]కాను, చెడ్డీను ఇవ్వబోయా డు. [illegible], మల్లన్న అవి పుచ్చుకో లేదు. "ఏరా పుచ్చుకోవ్వా? చలేయ లేదా?" అడిగాడు [illegible] మాట్లాడ లేదు మల్లన్న. భయపడుతూన్నాడు వా[illegible], అమ్మవైపు తిరిగి, అ[illegible] వరదం— నీవు చెప్ప వే అ[illegible] [illegible] నని వా[illegible] [illegible]డి తీసుకోకుండా వు[illegible]. [illegible]పడతావా అమ్మా? కో[illegible] [illegible] వాడి స్థితి?"

"[illegible] అమ్మ మాట్లాడ[illegible] [illegible]రుకుంది చూ[illegible]. [illegible] మల్లన్నను పిలిచి బట్ట[illegible] వరదం.

[illegible] మల్లన్న వాటిని పుచ్చు కు[illegible]. [illegible] వాడు [illegible] కు[illegible] [illegible].

"[illegible]!" అన[illegible]. [illegible] చూ[illegible],— "[illegible] అమ్మా! కొ[illegible]నికి ఏంటే కొట్టు." అంటూ దగ్గి[illegible].

[illegible] అమ్మ వాణ్ణి [illegible] హృద యా[illegible]కి హత్తుకొని ముద్దు పెట్టుకుంది!

'తుది చూపు'

(9-వ పేజీ తరువాయి)

తున్నాయి. లీల విషయంలో కంపెనీవారికి పూర్తిగా అసంతృప్తి, సేహ్యభావము పెరిగింది. నటకులలో బయల్వెడలిన యీ అసంతృప్తిని అణచివేయటానికి అధికారులు ప్రయత్నిస్తు న్నారు. కలకత్తాలోని ప్రేక్షక ప్రజాహృద యంలో శ్యామ్, లీలలపై అనుమానం ప్రబలింది. శ్యామ్ గాత్రాన్ని ఆమోదించిన ప్రజ యీనా టకానికి వ్యతిరేకులయ్యారు. అమితంగా త్రాగడం మూలాన గాత్రం చెడిపోయింది. నాటక సమ యంలోకూడ స్పృహతప్పి పడిపోతూ వుండే వాడు. నానాటికి అతనిపై హేయభావం ఎక్కువ అవుతూంది. దానిమూలంగా కంపెనీ నాటకాలకు ప్రజాదరణ తగ్గిపోయింది. నాట కాలను దర్శించేవారే లేరు. కంపెనీకి అధికంగా నష్టం కలిగింది. [illegible]ని ఫలితం అందరూ యెరి గిందే.

శ్యామ్ - లీలలు కంపెనీని విడిచారు. శ్యామ్ తన విపరీత చేష్టలకు పశ్చాత్తాపం పొందక [illegible] యీతని [illegible] గమనించి లీల, విడిచి తన పూర్వపు కంపెనీకి వెళిపోయింది.

శ్యామ్ కండ్లు తెరచాడు. తన స్థితిని గ్రహిం చాడు. [illegible] కారణం తన విపరీత నడవడియే నని తెలుసుకున్నాడు. లీలకోసం యెంత డబ్బు వెచ్చించాడో ఒక్కపర్యాయం జ్ఞాపకం తెచ్చు కున్నాడు. ఆ [illegible]మైన దుఃఖం శ్యామ్ హృదయానికే [illegible]! గాత్రం చెడి పోయింది, శ్యామ్ [illegible] మయ్యాడు. అంత రంగికంగాను, బాహ్యంగాను కూడా పూర్వస్థితిని పొందేడు. దుఃఖాన్ని క్షణమాత్రం మరువడం కోసం త్రాగుడు వ్యామోహంలో మునిగిపోయాడు. తా[illegible] వేలు పెట్టని దుష్క్రియ అంటూ మరొకటి లేదు. తన ప్రతిష్ఠని ప్రఖ్యా తినిగూడ మరచేడు. [illegible] శ్యామం దేహ దార్ఢ్యము సన్నగిలిపోతూంది. దానిమూలంగా ఆసుపత్రిలో అనేకశస్త్రచికిత్సలకు లోబడ్డాడు. ఆయువు సంపూర్ణంగా వున్నప్పుడు యేవీ యేమీ చేయలేవు.

శ్యామ్ ఆరోగ్యం [illegible] కాగలిగేదు; తనలో పరిపూర్ణ పరిణామం పొందాడు. పూర్వపు స్థితిని గ్రహించాడు. తన తండ్రి దుస్థితినిగూర్చి విలపించాడు. పూర్వపుగోడలు స్మరణకు వచ్చాయి. హృదయ వేదన క్షణక్షణానికి పెరిగి పోతూవుంది. మరల తండ్రిని చూడడం యెలా? తన స్వగ్రామానికి బయల్దేరాడు.

*

కలకత్తానుంచి స్వగ్రామం చేరుకున్నాడు గోరా. కుమారుని కలుసుకోనలేకపోవడంచేత విచారంతో [illegible]చి [illegible] స్పృహతప్పి పడిపోయాడు. ఎవరో దయార్ద్ర హృదయుడు అతనిని ఆసుపత్రిలో చేర్చాడు. గోరా చాలా అపాయకరమైన స్థితిలో వున్నాడు. అతని స్థితిలో [illegible] కూడా ధైర్యం లేదు. సర్వకాల సర్వావస్థల యందు కూడ గోరా కు "నాయనా - శ్యామం" అన్న పలవరింత తప్ప మరొకటి లేదు. భగవంతుని మరువలేదు. కొన్ని సమయాలలో "భగవంతుడా, శ్యామ్‌మీద వున్న ప్రేమ నీమీద కలిగేట్టు [illegible] నాయినా" అంటూ ప్రార్థిస్తూవుండేవాడు.

వైద్యులకి గోరా వ్యాధి యేమిటో జాడ తెలియ లేదు. కొందరు, వ్యాధి పూపిరితిత్తుల సంబంధ మని, మరికొందరు హృదయమునకు సంబంధించిన దని అన్నారు. వాగ్వివాద రంపరానంతరం వైద్యులు గోరా [illegible] (Asthma) క్రింద తేల్చారు. వైద్యులు గోరా విషయంలో ఏమి చెయ్యడానికీ తోచలేదు.

న[illegible] చెప్పినప్పుడెల్లా, "నాకు [illegible] ఎందుకమ్మా? [illegible] శ్యామాన్ని చూపిస్తే చాలు" అంటూ [illegible]. గోరా [illegible]—పాలతో వై[illegible] [illegible].

[illegible] — [illegible] దవుతుంది. [illegible] తన లేతకిరణ [illegible]తో ప్రపంచాన్ని పలికించాడు.

గోరా భగవంతునికి తన [illegible] నర్పి స్తున్నాడు. నిర్మల హృదయంలో శాంతి అతని [illegible] [illegible]. [illegible]నానంతరం

గోరా తన పక్కమీదికి వొరిగాడు. ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చుని వున్నాడు డాక్టరు.

"డాక్టరుగారు! నా భగవంతుడు నాతో మాట్లాడేడు."

"ఏమని?"

"శ్యామం మళ్లా నాదగ్గరికి వస్తాడని."

"అవును, ఆ మాట నిజం ఆయన సర్వజ్ఞుడు."

"ఏవిధంగా సత్యం - డాక్టరుగారు? మళ్లా నా శ్యామాన్ని నేను చూడగలుగుతానా?"

"విచారించవద్దు, తప్పక చూస్తారు - ఆ బాధ్యత నాది.

"తప్పక చూపిస్తారు కదూ!"

"ఆ - తప్పక చూపిస్తాను - మీరు కొంత విశ్రాంతి తీసుకోండి."

ఆ మాటలతో గోరాహృదయంలో శాంతి ప్రసరించింది. అప్రయత్నంగా కండ్లు మూతిలు బడ్డాయి.

కొంతసేపటికి కండ్లు తెరిచాడు. యెదురుగా యిద్దరు వ్యక్తులు నిలబడివున్నారు. వారిలో ఒకరు డాక్టరని గుర్తించాడు; కాని రెండవ వ్యక్తి అపరిచితుడు. కొంతసేపు దీక్షగా ఆ వ్యక్తివంక చూచాడు. కొంత పరిచయం వున్నట్లుగా తోచింది.

"ఎవరు మీ"రని ప్రశ్నించాడు.

"నేను... ..."

కంఠస్వరం కొద్దిగా మారినా పూర్వపరి చయంవల్ల పోల్చుకని గ్రహించాడు.

ఇంతలో కుమారుడు "నాన్నా!" అనిపిలిచాడు.

"నాయనా!... శ్యామం!!" అంటూ గోరా అలా నిశ్చేష్టుడయిపోయేడు. కంటినిండా నీళ్లు నిండాయి. వారి ఆనందం చెప్పతరం కాదు. వారిరువురు ఒకరినొకరు గాఢంగా కౌగిలించు కొన్నారు. ఆనందపారవశ్యంలో యిరువురికీ నోట మాట లేదు. కొంతసేపటికి, ప్రక్కనేవుండి వారి ఆనందాన్ని పంచుకొన్న డాక్టరు వా రిరువురినీ వేరుపరచి—గోరాను పరుండపెట్టాడు.

శ్యామ్ తండ్రిముఖాన్ని తుడిచాడు.

"నాన్నా!" అఖరికి మిమ్మల్ని కలుసుకో గలిగాను.

"నాయినా - శ్యామం, సరియైన సమయంలో వచ్చావు. జీవితంమీద ఆశ పోయింది. ఇంక జీవించను. మనకి భగవంతుడే శరణం." ఆ సమ యంలో దివంగతయైన భార్య జ్ఞప్తికి వచ్చింది. మరి మాట్లాడలేకపోయాడు. శ్యామాన్ని మళ్లీ కౌగలించుకున్నాడు. మరుక్షణం జీవితజ్యోతి అంతర్థానమయింది. ముఖవికాసంలో యెట్టి మార్పు లేదు.

"నాన్నా!......నాన్నా!!" అంటూ తండ్రిమీదపడి శ్యామం బిగ్గరగా యేడ్చాడు. మరల అతనిహృదయంలో, "నాయినా— శ్యామం" అన్న తండ్రిమాటలు ప్రతి ధ్వనించాయి.

పెద్దన దానశాసనాలు

(15-వ పేజీ తరువాయి)

శఠకోపయతికి ఘనలకు
కుమార కోపయతికిని నుతకముహృత్ప్ర
ర్మత నిరతికి జతురాగము
పతనా[illegible]తనియతికి నరహరి సంప్రతిన్.
అఖిలహరికాంక్షి కాశ్రయపర్గశా
లోపకంఠమునకు లోకకర్త
చేరనేగి యమల బారవంబున డిగ్గి
యధివసించియుండు నచ్యుతోడ."

"బాలరసాలకిసాలము
గ్రోలును బలికెడి పికంబు కోయన జాలం
జాలింబడి యీయన మను
రాలాపము లనియె నావిడనుమ వినగన్."

పెద్దన తన మనుచరిత్రములో శఠకోపయతి నిట్లు స్తుతించినాడు:

"కాలంతుక్ మద్గుణ విద్యా
నిలయుక్ గగుణాకటాక్షునివిసిర్వైతన్న
దళితాశ్రితజనదురిత
చ్ఛలగాఢధ్వాంతసమితి శఠకోపయతిన్."

ఆంధ్రకవితా పితామహుని కాచార్యత వహించిన శఠకోపయతి సామాన్యుడై యుండ రాదు. అతడు విద్యానిలయుడు. తన కటాక్ష మాత్రముచేతనే శిష్యజనుల యజ్ఞానమును బోగొట్టు జాలిన ప్రతిభాశాలి, ప్రజ్ఞాప్రభాసంపన్నుడు.

తన యాచార్యునకు నీ శఠకోపయతిపేర కోకటమునకు శఠకోపపుర మని పేరిడి శ్రీవైష్ణ వులకు సర్వాగ్రహారముగా దానముచేయుట మాత్రమేగాక పెద్దన్న మఠకైంకర్యకార్య ములనుగూడ నొనర్చెను. దక్షిణదేశశాసనసంచయ మున పెద్దన కృతముగా నొక దానశాసనము కలదు—

'కృష్ణరాయ[illegible]. శుభమస్తు శ్రీమతే రామానుజాయనమః స్వస్తిశ్రీ మ[హా]రాజాధి రాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణ దేవ మహారాయలు పృథ్వీ సామ్రాజ్యం సేయు చుండగాను, స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహనశక [illegible] ప్రమాది సంవత్సర కార్తిక [illegible] పుణ్యకాలమందు [illegible] ఆశ్వలాయన [సూ]త్రం [illegible] అల్లసాని చొక్క[illegible] పుత్రులు [illegible] పెద్దనామాత్యులు శ్రీకృష్ణదేవ మహారాయలు తమకు నాయంకరముకు పాలించిన కతివాడి సీమలోని అంకన్నకి గ్రామ[illegible] [illegible] [o] [illegible] వరద రాజపెరుమాళ్ల నగరు కసమా [illegible] వరద రాజగాజపెరుమా[ళ్ల] [illegible] [illegible] ప్రతిష్ఠచేయించి ఆపెరుమాళ్లకు [illegible] [illegible] నిత్యనైవేద్యాలకున్ను [illegible] కున్ను [illegible] సమర్పించిన ధర్మశాసన [illegible] కతివాడి సీమలోని అనన్నకి గ్రామము [illegible] అనన్నకి [పెరి] యని తాంగలు కిందనున్ను [మి] వాంకెతాంగలు కిందనున్ను కలిగి యెల్ల [illegible] [illegible] యెల్లకు తూర్పు కొలంగి [illegible] యెల్లకు దక్షిణం [illegible] కుంటకు ఉత్తరం [రవేటి] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉత్తరపుపక్క [illegible] [illegible] ఉత్తరం వరదరాజపురము [illegible] భోగ [illegible] సర్వమాన్య [illegible]తంగాను హిరణ్యోదక దానధారాపూర్వకముగాను యీసోమురాగ[illegible] కాలమందు [illegible] సమర్పించి [మి]గాన యీ వరదరాజపెరుమాళ్లకు యీ వరద రాజపురమున్ను యీ క్షేత్రమున్ను [illegible] ద్రార్కముగాను నెల్లగలది యీ [illegible] [illegible] అహితం [illegible]లంచినవారు. [illegible] గోబ్రాహ్మణ వధసేసిన [illegible] స్వదత్తాం పరదత్తాం వాయోహరేత [illegible] రాంషష్టి [illegible] సహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః దానపాలనయోర్మధ్యే దానాచ్ఛ్రేయో నుపాలనం దానాత్ స్వర్గ మవాప్నోతి పాలనా దచ్యుతం పదం. శ్రీమతే [illegible] జాయ నమః.'

దక్షిణదేశశాసన [illegible] సంచయము - [illegible] యూంస్ 623 [illegible] 1915.

ఈ దానశాసనము వలన శ్రీకృష్ణదేవరాయలు పెద్దన కవీంద్రునకు కతివాడిసీమలో అనన్న గను గ్రామ[illegible] నాయంకరముగ [illegible] సంభరించి యొసగెనని తెలియుచున్నది. అత డును తనకు [illegible] మా గ్రామములో వరదరాజపురమను కొంత భూమిని వరదరాజ స్వామివారి నిత్యనైవేద్యాది కైంకర్యములకై సమర్పించెను.

ఇపుడు దొరికిన పెద్దన దానశాసనముల వలన కృష్ణరాయ [illegible]ను పెద్దన చెప్పిన పద్యములోని 'కోకటగ్రామాద్య నే కాగ్రహారంబు లడిగిన సీమయందు [illegible]' నన్న పాదము లోని [illegible] గలదు. ఘండికోట సీమలో కోకటము, గుల్ల పాడు అను గ్రామములను, కతివాడిసీమలో నన్నారు గ్రామము[illegible] పెద్దనకు కృష్ణరాయని దానములుగా తెలియుచున్నది. ఘండికోట సీమయు, కతివాడిసీమయు పెద్దన '[illegible]సీమలు' కోకటము (శఠకోపపురము), గుల్లపాడు (సార్వత్రబ్రాహ్మణాఘ్రహము), అన్నారు అనునవి రాయలవారొసగిన 'కోకటగ్రామాద్యనేకాగ్ర హారంబులు'—ఇంక... మనకందని గ్రామము లునుండబోలును!

కులాసా కబుర్లు

శ్రీ వావిలాల సోమయాజులు

ఉదాత్తమైన విషయాలమీద నిలిచి ఆలోచించటానికి మనసు 'మొరాయించే' నప్పుడు ఉబుసుపోకకు కొందరు ఉత్తములుకూడా కులాసా కబుర్లు చెప్పుకుంటారు. ఇది కేవలం కించిత్కాలక్షేపార్థం. కొందరు ఆ పనితప్ప మరోపని చెయ్యలేరు. 'అసిధారావ్రత దీక్షితుడి'వలె జీవితాన్ని అత్యంతశ్రద్ధగా ఈ 'మహోత్కృష్ట' కరణం చేసేవారు గడుపుతారు. అయితే వారికి కుశల మన్నమాట తెలియకపోవచ్చు. దీనికి మూలకారణం జీవితాన్ని 'సింహావలోకన' చేసే జ్ఞానానికి బుద్ధి నిరంతరమూ నిద్రావస్థను పొందటమే. వారి ప్రకృతికి మనస్సు ఎన్నడూ 'మరణబాధ' పొందనవసరం లేదు—ఆలోచనా, పర్యాలోచనల మధ్య 'డోలాయమానం' కావటం అది ఏ దశలోనైనా అనుభవించి ఉండదు. పసుపు లేకుండా, అణుమాత్రమైనా 'ఊహ' చేయకుండా 'చిన్మయ జ్యోతిని' దర్శించటప్పుడు పొందే 'చిదానందానుభూతిలో' శ్రోతలను ఆకట్టే ప్రజ్ఞ దానికి అవసరం. దానికి సహజప్రతిభ ఉండాలి. వ్యుత్పన్నతను అది లోకానుభవ పరిశీలనవల్ల అజ్ఞానంగానూ, ఇననభూతంగా పొందగలుగుతుంది. ఇంత మాత్రంచేత ఈ కబుర్ల రాయుళ్లు మనస్సుకు మాంద్యం లేదని కాదు. అది ఊర్ధ్వంగా ఎగరలేదని పక్షీవంటి; పనిచేయదని కాదు. 'మందమైన మనస్సు పిశాచాలకు ప్రియమైన కర్మాగారం' అనే ఇంగ్లీషు సామెత ఇందుకోసమే పుట్టింది. ఇటువంటి 'మందబుద్ధుల'లో నుంచీ సైతాను అతని శిష్యులను స్వీకరిస్తాడు. క్రీస్తు 'కర్మయోగు'లలో నుంచీ అతని అనుచరుల్ని గ్రహిస్తాడని ఓ తాత్వికుడన్నాడు. ఇందులో అనంతసత్యం గర్భితమై ఉంది; అందువల్లనే కులాసా కబుర్లు చెప్పేవారు నిరంతరమూ శ్మశాన జీవితం గడుపుతారని తాత్వికులంటారు.

స్వతస్సిద్ధంగా ఉత్తమ విషయాన్ని గురించి ఆలోచించక కులాసా కబుర్లు చెప్పుకునే వారిలో ఉండే మాంద్యం కొన్ని విధాలైన కార్యశూరుల్లోనూ ఉంటుంది. ఇటువంటివారు ఒకొక్కప్పుడు ఉత్తమక్రియాదక్షులనూ, జిజ్ఞాసువులనూ చూచి పరిహసిస్తుంటారు. రాత్రిళ్లు ఏకాంతంగా కార్యకర్మల మేల్కొని ఉదయానంతరం జ్ఞానను నిద్రపోతుంటాడు వాడు. ఆయన్ని చూచి ఒకప్పుడు ఇటువంటివారు కొందరు పరిహసించారు. ఆ మహాశయుడు ఈ కోటిలో చేర్చదగినవారిని గురించి జిజ్ఞాస చేసి 'ఒకడు స్టాంపులు పట్టుకొని సూక్ష్మదర్శినిలో, దానికెన్ని కన్నాలో పరిశీలించటానికి జీవితమంతా వ్యర్థంచేస్తున్నాడు; మరొకడు అందమైన పూలల వ్యాపారిని విడదీసి విచ్ఛేదనా యంత్రం ముందు కాలం గడుపుతున్నాడు. కొందరు గాలుల రాకపోకలు పరిశీలించి వాటిని 'ఉల్లాసీదా' చెయ్యవచ్చుననే తృప్తితో చనిపోతున్నారు. ఇంతకంటె ప్రముఖులు కొందరు రంగులేని రెండు పానీయాలను కలపటంవల్ల కొత్త రంగు వస్తున్నదని గమనించి, ఒక మహత్తర విషయాన్ని పరిష్కరించి లోకోపకారం చేశానన్న తృప్తితో దేహయాత్ర చాలిస్తున్నాడు. వీళ్లందరినీ మనోమాంద్యులని అనవలసిన స్థితికి నన్ను పురికొల్పుతున్నారు' అని అన్నాడు. ఆయన చెప్పినట్లు ఇటువంటివారిలో మానవత్వం లుప్తమైపోతుంది; పిశాచ జగర ఉంటే ఉండవచ్చు.

నిశితంగా ఏ విషయాన్నైనా ఆలోచించవలసిన అగత్యంలేని ఖాళీ మనస్సూ, అతివాచాలమైన జిహ్వా రెండూ ఏకోదరాలు. గోరంతలను కొండంతలు చేసి ఆలోచించటం శూన్యమైన మానసానికీ, [illegible]లకు రెక్కలు కట్టి లోకంలో ఎగరవెయ్యటం వాచాల జిహ్వకూ లక్షణం. కులాసాకబుర్లు మాత్రమే చెప్పగలవాడికి ఈ రెండూ తప్పకుండా ఉండితీరుతవి.

కబుర్లు చెప్పుకుంటే కాలక్షేపం చేసే ఏ 'బృందం' దగ్గరికైనా వెళ్లి ఓ చిరునవ్వు పారేసి 'ఏమండోయ్ ఏం మాట్లాడుకుంటున్నా'రని ప్రశ్నిస్తే, రింగులీడరును చూపించి 'మనవాడు ఏమేమో కోసేస్తున్నాడండీ' అని అతని ముఖాననే అనేస్తుంటారు. దానికి అతని అంగీకారం ఉండీ, ఉండనట్లు 'కబుర్ల రాయుడు' స్మేరాననుడౌతాడు. ఏ దేశంలోనైనా కబుర్లు చెప్పుకునే వాళ్లు బృందాలుగా ఏర్పడి, విషయాన్నిబట్టీ, కాలాన్నిబట్టీ వ్యక్తులు మారిపోతూ కాలక్షేపం చేస్తుంటారు. వారి మధ్య 'గ్రహరాట్టు' లా 'కబుర్ల రాయుడు' అతని 'వాచామగోచర వాచాల విన్యాసాలతో', శ్రోతల దృక్సరోజతోరణ మాలాలంకృతుడౌతూ, ఉన్నతాసనాన్నీ, ఉత్తమ గౌరవాన్నీ పొందుతుంటాడు. అతగాడు 'వాగ్రుచ్చే' అన్నీ సర్వాబద్ధాలనీ, చట్టసమ్మతాలు కానివనీ 'మనో వాక్కాయ కర్మలా' వ్యక్తీకరిస్తున్నా అతనిని మాన మనటంగానీ, శ్రోతలు వినకపోవటంగానీ జరగదు. ఇందుకు ప్రధానకారణం అతని మాటల్లో ఉన్న 'అయస్కాంతశక్తి'. అది అతడికి ఎలా లభించిందని ప్రశ్నించి చూస్తే వినేవాళ్లు ఇచ్చిందే, ఉబుసుపోకకు కబుర్లు చెప్పే వ్యక్తులకు ఆ సంఘాలుగానీ, మానవ సమాజంగానీ ఇచ్చే గౌరవ మర్యాదలను పరిశీలిస్తే మానవజాతికి కట్టుకథలన్నా, అసత్యవాక్యాలన్నా ఎంత ఆసక్తో అవగతమౌతుంది. అందుకనే ఎక్కువ మందికి కులాసాకబుర్లే 'ఖుషీ'గా ఉంటుంటున్నా, చెప్పేవాడు బట్టతలలకూ మోకాళ్లకూ ముడిపెట్టుతున్నా ముచ్చటపడి విని మురిసిపోవటమున్నూ, విశేషంగా మానవజాతిలో ఉన్న ఈ దౌర్బల్యం గమనించటంవల్లనే 'కబుర్ల రాయిళ్లు' జైత్రయాత్ర సాగిస్తున్నారు. లోకాలను జయిస్తున్నారు. వారు చెప్పేమాటలు, గగనకుసుమాలనీ, అజాగళస్తనాలనీ, నేతిబీర కాయలనీ గ్రహించినా ఏమీ వరవు లేదు. అతడు 'ప్రియవాది'. 'అప్రియస్యచ పథ్యస్యవక్తా శ్రోతాచ దుర్లభః!' అన్న సూక్తిని తెలుసుకోకపోయినా సారాంశాన్ని గ్రహించి వ్యవహరించటం అతని లక్షణం.

కబుర్ల రాయుడు లోకం సమస్తం అతనికి అవగతమైనట్లే మాట్లాడుతుంటాడు. అతడి 'అనర్గళ వాగ్ధోరణీ సారణాల్లో' అనేకులు మహాపురుషులూ, మహాత్ములూ 'కూనీ' అవుతుంటారు, 'అందుమూలంగా అతను 'ఆత్మహత్య' చేసుకుంటున్నాడన్నమాట' అని తాత్వికు లంటే ఏం? ప్రసిద్ధి పొందినవాళ్లమీద ఇతని 'వాగ్బాణాలు' ప్రతాపపరవాలేను. ఇటువంటి 'గరుడాస్త్రాలు' నాగాస్త్రప్రయోగం చెయ్యగలిగిన 'నరనారాయణులు' వాళ్లు. ఇంకా పేరు ప్రఖ్యాతులు ఎరగని వాళ్లమీద 'కబుర్ల రాయుళ్లు' విసిరే 'అంపగమి'కి ఉక్కిరి బిక్కిరై పోతుంటారు. అందుకనే ఓ ప్రఖ్యాత రచయిత వీరిని 'అగ్నితుల్యు' లన్నాడు. అగ్ని 'తనూనపాత్తు'—పుట్టిన దేహమంతా తానే ఐ ఉంటాడుట. వీరూ అంతే—నిలువునా 'ఖుషీ' ఉంటుంది. దాన్ని కబుర్ల రూపాన లోకంలో వెలిబుచ్చి '[illegible]' నాతుంటారు. అగ్నికి నల్లని జాడ అంటి ఉంటుంది—అందువల్ల ఆయన కృష్ణవర్త్ముడైనాడు; వీరూ కృష్ణవర్త్ములే—వీరిని అపకీర్తి వెన్నాడుతుంటుంది. ఆయనవలె వ్యక్తులను 'పరంధామ ప్రీతి' చేసే శక్తి వీరికిలేదుగానీ దాహకులు.

ప్రఖ్యాతులైన వ్యక్తులమీదుగానో, ఇరుగుపొరుగు ప్రాంతస్థులమీదుగానో కబుర్ల రాయుని కమనీయ జిహ్వారథం నడుస్తుంది. అవహేళన అతని రథానికి కట్టిన అశ్వం. దానికాంతీ, పటాచ్చటలూ, ప్రేషితాలూ శ్రోతలను ఆకర్షిస్తవి. ఈ ఆకృష్టులైన వ్యక్తులకు కబుర్ల రాయని జిహ్వాజగన్నాథరథ చక్రాల క్రింద నలిగిపోతున్న ప్రఖ్యాతుల ప్రజ్ఞా ప్రతిష్ఠలుగానీ, సామాన్యగృహస్థుల సమతా సౌజన్యాలుగానీ ఎన్నడూ అర్థంకావు; అయితే వారికి బాధలేదు, ఆ ప్రయత్నమే లేదు గనక. వీరు 'జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ, జిహ్వాగ్రే మిత్ర బాంధవాః' అన్న ప్రమాణానికి విపరీతార్థాన్ని కల్పించే శక్తిగల 'కబుర్ల రాయని' 'గారాబు శిష్యులు'. వీరి గురువర్యుడు 'సర్వజ్ఞుడు'. ఆయన లోకం సమస్తాన్ని ఆకళింపుకొన్న అఖిలజ్ఞుని వలె ప్రసంగిస్తాడు, ప్రవర్తిస్తాడు. అది సాహసమనిగానీ, సత్యేతరమనిగానీ అతడెరగడు. అతనిది దివాంధదృష్టి.

'విన్న విషయాలల్లో ఎక్కువ భాగం నమ్మకు. నమ్మినవాటిలో అతి స్వల్పాలుగాని సత్యాలు కావు' అని పూర్వం ఓ గురువర్యుడు శిష్యునికి బోధించాడట. ఇది నగ్నసత్యం. 'కబుర్ల రాయని' 'జిహ్వాతూలిక' చిత్రించిన ఓ 'సహస్రప్రియ' సత్యానికి 'ప్రియావిరహ' కావచ్చును. అతడు 'ప్రియారహితగా' చూపించిన కుమారిని వేయిమంది ప్రేమించనూ వచ్చు, లోకంలో. సత్యాలకూ కులా సాకబుర్లలోని సత్యాలకూ ఇంత అంతర ఉంటుంది.

కబుర్లకు అపప్రథలూ, అపకీర్తులూ, అసత్యాలూ తోబిదాళ్లు. వీటికి ప్రచారం కల్పించే వాళ్లు కులాసాకబుర్ల రాయుళ్లు. కులాసా కబుర్లలో వ్యక్తులమీదగానీ, వస్తువులమీదగానీ ఉండే ఈర్ష్య, క్రోధం, వైరం, వలపూ—ఇత్యాదులు వ్యక్తమౌతూ ఉంటవి. ఈ సహజావబోధాలకు కళ్లాలు వేసి లొంగదీసుకున్న వ్యక్తులు ఇటువంటి వాటిలో పాల్గొనరు. అథవా ఏ కారణంచేతనైనా ఆ దుస్థితి సంభవిస్తే మానసికంగానైనా హర్షించరు. సాధ్యమైనంత త్వరలో కులాసా కబుర్ల రాయని ఆస్థానమున్ 'లీపిరం' దగ్గరనుంచీ బయటపడే యత్నం చేస్తారు. అయినా ఎంత మోతుబరి పెద్ద మనుషులకైనా, జీవితాని కొకమాటే కావచ్చును ఇటువంటి కబుర్ల 'గోష్ఠి'లో చేరటం తప్పటం లేదు. దానికి అన్ని వైపులా అలముకొని ఉన్న వాతావరణ కారణం. అందులో కొందరు భాగస్వాములై క్రమంగా ఏదో లాభం ఒలికిపోతుందని అటుతరువాత బయటపడలేక పోవటమూ జరుగుతుంటుంది.

'అసత్యకథాకల్పనం చేసేవాళ్లు నీచులు; వాటిని ప్రచారం చేసేవాళ్లు నీజాతినీచులు' అన్నారు పెద్దలు. కులాసా కబుర్ల రాయుళ్లల్లో ఎక్కువ భాగం ఇటువంటివారే. ఎప్పుడైనా యిటువంటి కులాసాకబుర్లకు మనమే గురిఐనామని గ్రహించిన పెద్దమనుషులు పట్టించుకోనట్లు ఓ చిరునవ్వు విసిరేస్తుంటారు. అంతకంటే ఉదాత్తులు "నామీద అసత్యప్రకటన చేసినందుకు నాకు బాధలేదు; కానీ 'సంతసంబరుడు కల్గక భుక్తి అవ్వానికిక్క'" అంటారు. జిజ్ఞాసువులు 'అయ్యో! పాపమని' వాళ్ల దైన్యస్థితికి నిట్టూరుస్తారు. కులాసా కబుర్లు చెప్పే వాళ్లు ఆత్మశక్తినిగానీ, స్వభావాన్నిగానీ గ్రహించలేనివారేమో?—అని వారి చింత. వీరి మాటలవల్ల కలిగే ప్రయోజనము బహుస్వల్పంగా ఉంటుంది; దానికి లెక్క చేసివారితో మైత్రి నాశించవలసినంత అవసరం లేదు. వారి ప్రచారంవల్ల సంభవించే నష్టానికి భయపడవలసిన పని కూడా ఉండదు. పొరపాటున అటువంటి స్థితి సంభవించిన వ్యక్తికి దైహిక, మానసికారోగ్యాలు క్రమక్రమంగా లుప్తమై పోతూ ఉంటవి. 'సత్కర్మల భానూదయం'తో వీరి 'వాఙ్మహికా జలధి'లను ఆపోశనించగలనన్న అంతశ్శక్తి కలవాణ్ణి అవి అణుమాత్రమైనా కలత పెట్టలేవు.

కబుర్ల రాయుళ్లు ఒకొక్కప్పుడు వాళ్లను గురించే కోసేస్తుంటారు. ఆత్మస్తుతికంటే ఆనందప్రదమైన విషయం ఏముంది గనక. అందరి గొప్పదనాన్ని గురించి అవహేళనే నేం, వాళ్లు భంగ్యంతరంగా పలుకుతుంటారు. వాళ్ల నుంచి పలుమాట ఎవరు తలపెట్టబోవటం, వాళ్ల మనస్సు క్షుభితం చేయటంవల్ల ఈ పనికి పూనుకుంటారు. 'ఎవరూ చెప్పనప్పుడు ఎవనైనా చెప్పుకోకపోతే ఎలాగ'నే వారి భయం. అనేక సందర్భాలలో ఇటువంటివారికి 'ఆత్మవిశ్వాసాన్ని' అంటగట్టటమూ, ఆధిక్యతను గుర్తించటమూ లోకంలో గమనిస్తుంటాము. ప్రజాయుగంలో 'స్వోత్కర్ష' లేనిదే పయికి రాలేమేమో అన్నంత అనుమానం కలిగేటట్లు చేయగలిగారీ 'ఆత్మప్రశస్తిపరులు.'


కులాసా కబుర్లు చెప్పటమున్నా, వినటమున్నా 'మహిళాలోకం' మహా ఆదరాన్ని చూపిస్తుంది. స్థూలంగా ఇవి వారి వినోదాలేనని ఏకగ్రీవంగా అంగీకరించవచ్చు. 'కులాసా కబుర్లకు' ఒక అధిదేవతను సృజించమని ఏ శిల్పిని కోరినా అతడు 'స్త్రీమూర్తినే' సమాధినిశ్చలుడై దర్శించి తీరుతాడు. '[illegible]కాథంగం'లో అతనికి కొంత అనుమానం కలుగకతప్పదు. మూలప్రకృతి వర్గాన్నే భావిస్తాడు; నిను 'శిష్యబ్రువులను' చూచి నిశ్చలంగా వికటాట్టహాసం చేసే వికృత రూపినా, కాదు, విమలతేజోమూర్తిని సృజిస్తాడు.

స్త్రీలోకంలో కబుర్లు చెప్పటం ప్రారంభమైతే పెళ్లి చేసుకున్న తరువాత ఆమె అంత అమృతస్తురాలు ప్రపంచంలో లేదని ప్రతి అర్ధాంగీ ప్రారంభిస్తుంది. అంతటి నిస్పృహకు ఏదో నిగూఢమైన కారణం ఉండి ఉంటుందని ఏ మానసిక వేత్తా మనస్సును క్లేశపెట్టుకోనవసరం ఉండదు. అత్యసామాన్యంగా ప్రక్కయింటి ఆవిడ క్రొత్తగా చేయించుకున్న నెక్లేసో, 'పెట్టిప్రాజు' చేయను పెద్దయింటి ఆవిడ కొనుక్కున్న క్రొత్త పేటంచు చీరో ఐ ఉంటుంది.—సంతగా మనం పొరబాటు పడితే, తత్తుల్యమైనదే మరొకటి తప్పకుండా అయితీరుతుంది. ఏమైనా ఒకటి సత్యం ఇద్దరి మధ్య పచ్చిగడ్డి భగ్గుమనే అత్తా కోడళ్లనూ విడివిడిగా పిలిచి కబుర్లు చెప్పించి 'ఫుల్లింగాలు' పెట్టి వాళ్లు కొట్లకు కయ్యవ పోట్లాడుకుంటుంటే మనసార చూచి ఆనందించడం ఆంధ్రదేశంలో ప్రతి అత్తా కావలిసి అర్థంగాని ఓ సరదా. ఆధునికయువతీ మణులలో, కులాసా కబుర్ల పరిణామంగా 'ప్రేమ వసంతమూ, పెళ్లి గ్రీష్మమూ' అని అనేక గోష్ఠుల్లో తేలిపోతున్నట్లుమా ప్రత్యేక విలేఖుల్లు పదేపదే వ్రాస్తున్నారు.


లోకంలో ఇతరుల ప్రణయ, ప్రళయాలూ, ఆశా, నిరాశలూ, పాండిత్యా పాండిత్యాలూ, భయభక్తులూ కులాసాకబుర్లకు వస్తువిశేషాలు. చెప్పేవారి 'త్రిపయనానికి' 'త్రిపురాలూ' దహించుకో పోవలసినదే. అనేక మాట్లు అతగాడొక్కడే 'స్వయం వ్యక్తి'గా శ్రావణబెళగోళాలోని గోమటేశ్వరుడివలె కొండమీద నిలిచిపోతాడు. ఇతరు లెంతెంత వారైనా 'ఇంద్రాదు' లౌతారు. వారు ఉత్తమానుత్తమాన్నిగానీ, పవిత్రా పవిత్రతలనుగానీ పాటించని 'పరమాద్వైతులు.' వీరివల్ల బాధపడ్డ ఒక [illegible] అనాలోచితంగా అన్నాడు 'కులాసా కబుర్లను చెప్పేవాళ్లనూ, వినేవాళ్లనూ శిక్షించే అవకాశమే నాకుంటే, ఒకరి నాలుకను—వక్త గనక—చిల్లి పొడిపించి చెవులకు కట్టిస్తాను; ఒకళ్ల కర్ణరంధ్రానికి తాడు కట్టించి ఏటవాలు కొండకొమ్మునుంచీ క్రిందికి జారవిడిపిస్తా'నన్నాడు. అటువంటి స్థితి వచ్చినా గట్టి న్యాయవాదు లుంటే ఈ 'అన్నవ్యక్తి' ముందు తన్ను తానే శిక్షించుకొని తరువాత ప్రతివాదులను శిక్షించేటట్లు అంగీకారం ఇప్పించవలసిందని కోరుతారని కోరి అంతంలో అనంత దిగ్విజయం పొందగలరని నమ్మవచ్చు. ఈ వ్యసనానికి ఎప్పుడో ఒకప్పుడు పాలుగానివాడుండడు. అందువల్ల ఇటువంటి 'అవకాశాన్ని' ఏ 'అభ్యుదయుడూ' కోరడు. ఇది నిశ్చయం.

మంచి వెర్రిలమాట అలా ఉంచితే కబుర్లు చెప్పటంమటుకు అందరికీ చేతనౌతుందనుకోటం పొరబాటు. సహజప్రతిభతోపాటు వ్యుత్పన్నత ఉండితీరాలి. కులాసాగా కబుర్లు చెప్పటమూ ఒక కళ. కళలు 'కాంతాసమ్మితాలు.' అనంతాలూ అత్యద్భుతాలూ ఆనంద ప్రదాలు 'ఓమ్.. తత్.. సత్.'


వార్తా చిత్రాలు



గత మాసాంతంలో ఢిల్లీలో సమావేశమైన చరిత్రకారులకు గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి విందుచేసిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం. గవర్నర్ జనరల్, కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్యగార్లు.




భారతప్రభుత్వ సమాచారశాఖతోటి మంత్రి ఆర్. ఆర్. దివాకర్ గారు తేనాంపేట కాంగ్రెసు ఆవరణలో 'డాక్యుమెంటరీ ఫిలిమ్స్' ఉత్సవాన్ని ప్రారంభించారు.




ఖరగపురం ఆంధ్రకళామండలి ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామినాయుడుగారిని సన్మానించినపుడు తీసిన ఛాయాచిత్రం.



ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాదు) వారొసగిన గౌరవ డాక్టర్ బిరుదును స్వీకరిస్తూ ప్రత్యేక స్నాతకోత్సవసభయం దుపన్యసిస్తున్న నెహ్రూ.



కాంగ్రెసు సేవకుల సభకు హాజరై తిరిగివస్తున్న పండిట్ నెహ్రూ, స్వామీరామానందతీర్థ, మేజర్ జనరల్ చౌదరిగార్లు.



దక్షిణభారత, ఆంధ్రవాణిజ్యమండలి సభ్యులతో కేంద్రప్రభుత్వ రైల్వేశాఖమంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్.



క్రిందటి శనివారం రాష్ట్రగవర్నరు భావనగర్ మహారాజా మ్యూజిక్ అకెడమి గాన సభకు ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

Regd, No M. 4479

భారతి
రజతోత్సవసంచిక

ఉత్తమోత్తమమైన వ్యాసాలతో ★ మంచిమంచి కథలతో ★ రమణీయమైన చిత్రాలతో,
అందమైన కూర్పు తీర్పులతో ★ 300 పేజీల ఉజ్వల సంపుటము.

1949 జనవరి 7-తేదీన వెలువడుతుంది.

వెల రూ. **2-8-0** పోస్టేజి అదనం.

ఆశాభంగం చెందకుండా మీ ప్రతికిగాను మాకు గాని, మీ సమీపంలో ఉన్న మా ఏజెంటుకు గాని వెంటనే ఆర్డరు ఇవ్వండి.

ఆంధ్రపత్రిక
శ్రీ విరోధినామ సంవత్సర పంచాంగం

శుభానికిగాని, అశుభానికిగాని పంచాంగము చూడని హిందువు ఉండడు.

ప్రతి హిందూ గృహానికి తప్పనిసరి వస్తువు పంచాంగము.

దైవజ్ఞభూషణ
బ్రహ్మశ్రీ పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రులు
గారిచే గుణింపబడినది.

1000 కి రు. **175/-** **100** కి రు. **20/-** వెల **1**-కి రు. **0-4-0.**

ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము. ఆర్డరుతో పాటు, సగం పైకం అడ్వాన్సుగా పంపవలెను.
(1000 ప్రతులకు ఆర్డరిచ్చువారి చిరునామా ముఖపత్రముమీద ముద్రించబడును.)

వివరములకు: మేనేజరు,

ఆంధ్రపత్రికా కార్యాలయం, మద్రాసు.



వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

ఐదవ ముద్రణము

సంస్కృతమూలము, తెలుగున టీకాతాత్పర్య విశేషార్థ
వివరణములు గల 407 పుటల గ్రంథము. గీతాధ్యయన
పరులకు మిక్కిలి ఉపయుక్తమైనది.

ఖద్దరు బైండు.

వెల రు **4-0-0** లు.

తపాలా ఖర్చు అ. **0 9-0.**

ఆంధ్రగ్రంథమాల

పోస్టుబాక్సు **212**, మదరాసు **1.**

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra·Patrika Press. 7, Thambu Chetty St., G. T. Madras